www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 2 - 9 - 2024 | సంపుటి : 20 | సంచిక : 353 | పేజీలు : 12 + 08 వెల : రూ. 6/-

Hyderabad, Vijayawada, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



జల దిగ్బంధంలో

## అర్వపల్లి కేజీబీవీ..

- ఫంక్షన్ హాల్‌లో తలదాచుకున్న విద్యార్థులు



2

# రెడ్ అలెర్ట్..

ఇరిగేషన్ శాఖ అధికారులకు

## సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

భారీ వర్షాలకు

## 'భద్రాద్రి' అతలాకుతలం

వరద ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీ పర్యటన

03



భారీ వర్షాలు

- రిజర్వాయర్లు, చెరువులు కుంటల్లో నీటిని నిల్వ చేయాలని సూచన
- నిండిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు
- గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా రిజర్వాయర్లలోకి..
- రంగ నాయక సాగర్ నుంచి మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్ నింపాలని ఆదేశం
- మల్లన్నసాగర్‌లో గరిష్ఠంగా 18 నుంచి 20 టీఎంసీలు వరకు నిల్వ చేయాలి: సీఎం

హైదరాబాద్ (నినాదం):

తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. వరదలు ముంచెత్తున్నాయి. దాదాపు చెరువులన్నీ నిండిపోగా.. నదులు, వాగులు, వంకలు వరదలతో ఉప్పొంగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాలతో వచ్చిన వరద నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాలకు వినియోగించుకోవాలంటూ ఇరిగేషన్ అధికారులను సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు కుంటల్లో నీటిని నిల్వ చేయాలని సూచన చేశారు. ఎగువన కురిసిన వర్షాలతో పాటు కడెం నుంచి వస్తున్న వరదతో పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండింది. దీంతో ఎల్లంపల్లి గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. మరోవైపు ఎల్లంపల్లికి వచ్చిన వరద నీటిని వీల్కెనంత మేరకు లిఫ్ట్ చేయాలని, రోజుకు ఒక టీఎంసీ తగ్గకుండా డ్రా చేయాలని అధికారులు ఆదేశించారు.

- 2వ పేజిలో..

11 జిల్లాల్లో ప్రజలు

### అప్రమత్తంగా ఉండాలి: మంత్రి కోమటిరెడ్డి

02



- చెరువులు, కుంటలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశం
- జిల్లాల వారీగా టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు
- హైడ్రాతో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ
- నల్గొండ జిల్లాలో గత 24 గంటలుగా భారీ వర్షాలు.. మరో 3రోజులపాటు కురిసే అవకాశం

మణుగూరులో

### జలప్రళయం

పినపాక నియోజకవర్గంలో కుండపోత వర్షాలు

- జల దిగ్బంధంలో పలు కాలనీలు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- రంగంలోకి దిగిన ఎస్పీ కలెక్టర్

12

ఇండిగో విమానానికి

## బాంబు బెదిరింపు..!

2



Indigo Bomb Threat

మధ్యప్రదేశ్ : మధ్యప్రదేశ్ జబల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో ఆదివారం నాగ్‌పూర్‌కు దారి మళ్లించారు. విమానంలో బాంబు బెదిరింపు కారణంగా జబల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన 6ఈ-7308 విమానం ఆదివారం ఉదయం నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించామని ఎయిర్‌లైన్ పేర్కొంది. నాగ్‌పూర్‌లో విమానం ల్యాండ్ అయిన తర్వాత, ప్రయాణికులను దింపివేసి.. ఆ తర్వాత తనిఖీలు నిర్వహించినట్లు చెప్పింది. విమానంలోని వాష్‌రూమ్‌లో పేపర్‌పై బాంబు బెదిరింపు పేపర్ లభ్యమైందని పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్ ఏం చేసిందో

## చెప్పాలి: కొప్పుల ఈశ్వర్

- హామీల్లో ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా?
- మంత్రులు, ఏ ఘనకార్యం చేశారు: కొప్పుల



2

కరీంనగర్ (నినాదం):

ఎన్నో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఏం బాగు చేసిందో చెప్పాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆ పార్టీ నాయ కులను నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా? అని ప్రశ్నించారు. ఏ మొఖం పెట్టుకొని కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు? అని ప్రశ్నిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. అసలు అధికారంలో ఉండి ఏ ఘనకార్యం చేశారని మంత్రులు, కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తిరుగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.


ప్రభుత్వం పూర్తిగా

## విఫలం: కేటీఆర్

ఖమ్మంలోని త్రీ టౌన్ ప్రాంతంలో ప్రజలు నిరసన

**ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలి: బీఆర్ఎస్ నేత హరీష్ రావు**

KTR Tweet




2

ఖమ్మం జిల్లాలో నెలకొన్న పరిస్థితిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా వరదల పరిస్థితిని అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఖమ్మంలో పరిస్థితి మరింత దారుణంగా ఉందని కేటీఆర్ ట్వీట్ చేశారు

## కొట్టుకుపోయిన రైల్వేట్రాక్..

### రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

- రైళ్ల రూట్ మార్పులు.. పలు రైళ్లు రద్దు



2

మహబూబాబాద్ (నినాదం) : తెలుగు రాష్ట్రాల్లో గత 3రోజులు వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. ఈక్రమంలో ఆదివారం తెల్లవారు జామును కురిసిన భారీ వర్షానికి.. మహబూబాబాద్ జిల్లా ఇంటికన్నె దగ్గర రైల్వే ట్రాక్ కిద్ద కట్ట పూర్తిగా 20 మీటర్ల పొడవు కొట్టుకు పోయింది. దీంతో సికింద్రాబాద్, విజయవాడ మధ్య నడిచే అనేక రైళ్లపై తీవ్ర అంతరాయం ఏర్పడింది.

Bhatti Tweet

## మాకు మీకు తేడా ఇదే!

### గురుకులాలపై భట్టి ఆసక్తికర ట్వీట్

- గత ప్రభుత్వం 3 కోట్లు కేటాయిస్తే.. మా ప్రభుత్వం 5వేల కోట్లను కేటాయించాం
- రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం



2

## భారీ వర్షాలు..

### ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి దామోదర సమీక్ష

- గర్భిణులకు వెయిటింగ్ రూమ్స్ కేటాయించాలి
- వైద్య సిబ్బందికి సెలవులు మంజూరు చేయద్దని ఆదేశం



02

హైదరాబాద్(నినాదం): రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటం, సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నందున వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులతో సమావేశమయ్యారు. బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. వర్షాలు తగ్గే వరకు ఆసుపత్రుల్లో సిబ్బందికి సెలవులు మంజూరు చేయొద్దని డీఎంఈ వాణి, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవీందర్ నాయక్‌ను ఆదేశించారు.



02

మీకు సంపూర్ణ

## మద్దతు

- పర్యావరణాన్ని భక్షిస్తే.. అది శిక్షిస్తుంది
- కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడమే కారణం: హైడ్రాపై నాగబాబు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటి మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి

Deputy Mayor

హైదరాబాద్ (నినాదం):

నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం హుస్సేన్ సాగర్ గేట్ల వద్ద జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులతో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నగరంలో నాలాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే నగరంలో రానున్న కొన్నిరోజులు భారీ వర్షాలు కురువనున్నాయని సూచించారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, లెగ్స్ ఈఈ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లి లొల్లి

### కిలో రూ.60-70లు ఇంకా పెరిగే అవకాశం ఉందన్న వ్యాపారులు




హోల్ సేల్‌లో ఉల్లిని క్వింటాలుకు రూ. 4400 విక్రయిస్తున్నారని సమాచారం.

Onion prices Hike

పెద్దపల్లి ప్రతినిధి, (నినాదం)

రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్లో ఉల్లి ధరలు మళ్లీ పెరిగాయి. కిలో వెరుపువి రూ. 60 లు, తెలుపు రూ. 70 లు ధర పలుకుతున్నాయి. మే నెలలో రూ. 20-30 లు ఉన్న ధర జూన్లో రూ. 40-50 లకు చేరింది. మూడు నెలల వ్యవధిలో ధర రెట్టింపయింది. ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులంటున్నారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలోని పలు ప్రాంతాలకు ఉల్లి దిగుమతి అవుతోంది. హోల్సేల్ వ్యాపారుల నుంచి రిటైలర్లకు ఉల్లిగడ్డ సరఫరా అవుతుంది. హోల్ సేల్ వ్యాపారులు క్వింటాలుకు రూ. 4400 ల చొప్పున విక్రయిస్తున్నారని సమాచారం. కాగా వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లిగడ్డ పాడవుతుండగా రిటైల్ ధర పెంచాల్సి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు.

వివరాలు 02



## అయ్యో పాపం..


### ముగ్గురి పిల్లలకు విషమిచ్చి, ఆపై తల్లి ఆత్మహత్య

Crime News

పటాన్ చెరు మండలం రుద్రారంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. ఆర్థిక కష్టాలు ఓ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశాయి. ఆర్థిక కష్టాలకు తోడు అనారోగ్యం కూడా ఆ మహిళను కుంగదీసింది. తాను చనిపోవాలని నిర్ణయించుకుంది. అభం శుభం తెలియని ముగ్గురి పిల్లలకు విషం ఇచ్చి చంపేసింది. అనంతరం తాను ఉరి వేసుకుని మరణించింది.

-పటాన్ చెరు (నినాదం)

సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి బైక్ మెకానిక్. అతడు పొట్టకూటి కోసం పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామానికి కుటుంబంతో సహా వలస వచ్చాడు. కొన్ని రోజుల క్రితం ఆంజనేయులు అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో జాయిన్ చేశారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో ఉంటూనే చికిత్స అందుకుంటున్నాడు. సంపాదించే వ్యక్తి ఆస్పత్రి పాలు కావడం.. ముగ్గురు పిల్లలను పోషించడం ఆంజేయులు భార్య సావిత్రి (30)కి కష్టంగా మారింది. ఈ కష్టాలను తట్టుకోలేక సావిత్రి దారుణ నిర్ణయం తీసుకుంది. కూతురు చిత్ర (3)కు, కవల పిల్లలు అయిన జస్వంత్ (1), చిన్మయి (1)కి విషం ఇచ్చి చంపేసింది. అనంతరం తాను ఉరి వేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడంతో గ్రామంలో విషాదం అలముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# 11 జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్, (నినాదం)::** తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురు స్తాయని వాతావరణ శాఖ హెచ్చరిం చింది. ఈ నేపథ్యంలో భారీ వర్షాల వల్ల ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుం డా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ యంత్రాంగాన్ని మంత్రి కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డి అప్రమత్తం చేశారు. ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో11 జిల్లాలల్లో రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు అప్రమ త్తంగా ఉండాలని మంత్రి సూచించారు. తెగిపోయేం దుకు అవకాశం ఉన్న చెరువులు, కుంటలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. నిరంతరం అధికారులతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ చేపట్టాల్సిన సహాయకచర్య లపై సూచనలు చేస్తున్నారు. ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశిం చారు. ప్రజలకు అందుబా టులో జిల్లాల వారీగా టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశా మని, ప్రజలు ఏ అవ సరం ఉన్నా కాల్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, జనగామ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, మహబూబాబాద్ వంటి 11 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు ఉదయం 4 గంటల నుంచే వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ శాఖ క్షేత్రస్థాయి అధికారులతో మంత్రి నిరంతరం సమీక్షస్తున్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎలాంటి పరిస్థితు ల్లోనైన ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అంతే కాదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని చెప్పిన మంత్రి.. హైడ్రాతో గొలుసుకట్టు చెరువులను పునరుద్దరణ చేస్తున్నామని.. వచ్చే ఏడాది నుంచి హైదరాబాద్‌కు వరద ముంపు ఉండదని.. ఆయన చెప్పారు. ఇక నల్గొండ జిల్లాలో గత 24 గంటలుగా భారీ వర్షాలు కురుస్తుండటం తో పాటు.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలను కోరారు. జిల్లాల్లో గ్రామాల వారీగా కురుస్తున్న వర్షాపా తం.. జిల్లాలోని తాజా వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు కలెక్టర్ తో సమాచారం తెప్పించుకుంటున్న మంత్రి.. కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికా రులకు నిరంతరం సూచనలు చేస్తున్నా రు. వర్షం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులందరు అప్రమ త్తంగా ఉండాలని, ఏ ఒక్కరు విధులకు గైర్హజరు కాకుండా చూసుకోవాలని కలె క్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వర్షాల నేప థ్యంలో ఇళ్లలోకి నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించడంతో పాటు.. విద్యుత్ సరఫరా విషయంలో తగు జాగ్ర త్తలు తీసకో వాలని, స్తంభాలకు విద్యుత్ సరఫరా జరగకుండా ఎలక్ట్రిటీ శాఖ అధికారులు రక్షణ చర్యలు చేపట్టా లని సూచించారు. మున్సిపల్ సిబ్బంది వీధివీధిలో అలెర్ట్‌గా ఉండి మ్యాన్ హెూ ల్స్ అడ్డంకులను తొలగించి వర్షపునీరు వెళ్లేలా చూడాలని చెప్పారు. కూలిపో యేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలని.. ఎంతమం ది ప్రజలు వచ్చినా ఇబ్బందులు రాకుం డా ఉండే లా పునరావాసా కేంద్రాన్ని తక్షణం అం దుబాటులోకి తేవాలని మంత్రి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇవే కాకుండా.. గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టడంతో పాటు, అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టా లని తెలిపారు. అంతేకాదు, వైద్య బృం దాలను అప్రమత్తం చేయాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అత్యవసరం అయితే తప్పా ఇళ్లు విడిచి బయటకు రారాదని.. ఏదైనా ఇబ్బంది కర పరిస్థి తులు ఉంటే ప్రభుత్వ కంట్రోల్ రూం ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజే యాలని ఆయన కోరారు. ప్రజ లకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, ట్రాన్స్ కో, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపల్, పోలీసు, వ్యవసా య శాఖ అధికారులంతా అందు బాటు లో ఉంటూ ఎలాంటి పరిస్థితినైనా ఎదు ర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సూ చించారు. ముఖ్యంగా కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేసే విధంగా సిబ్బం ది 3 షిఫ్టులుగా ప్రజలకు అందు బాటు లో ఉండాలని చెప్పారు. నల్గొండ ప్రజ లకు ఏదైన తక్షణ సహాయం అవస రం ఉంటే.. 1800 4251 442 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలకు సూ చించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ప్రాణహాని, ఆస్తి నష్టం జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పనిచే యాలని అధికారులకు దిశానిర్దేశం చేశా రు. ప్రభుత్వ యంత్రాంగం నిరం తరం అప్రమత్తంగా ఉందని.. ప్రజలెవ రూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా కల్పించారు.

## మాకు మీకు తేడా ఇదే!

**హైదరాబాద్,(నినాదం):** మా ప్రభుత్వానికి మీకు ఉన్న తేడా ఇదేనంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ నాయకత్వం పదే పదే రెసిడెన్షియల్ స్కూళ్ల గురించి చెబుతున్నారు.. 5 లక్షల మంది చదువుకునే విద్యార్థులు ఉన్నా రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 3 కోట్లు కేటాయిస్తే, మా ప్రభుత్వం 5వేల కోట్లను రెసిడెన్షియల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం నిధులు కేటాయించిందని తెలిపారు.

దాదాపు 4 నుంచి 5 లక్షల మంది రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్నారని అరకొర ఏర్పాట్లు చేశారని, ఈ క్రమంలోనే కరీంగనర్‌లో ఓ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శించినప్పుడు వసతులు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ఈ రాష్ట్రంలో చదువుతున్న ప్రతి బిడ్డకు బెస్ట్ ఫెసిలిటీస్ ఉండాలనే ఆలోచనతో మీరు సంవత్సరానికి రూ. 3 కోట్లు నిధులు కేటాయిస్తే.. మేము ఏడాదికి రూ. 5 వేల కోట్లు రెసిడెన్షియల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం నిధులు కేటాయించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపడతామని, ఇది మా నిబద్ధతకు నిదర్శనం అని చెప్పారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..!

మధ్యప్రదేశ్ జబల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో ఆదివారం నాగ్‌పూర్‌కు దారి మళ్లించారు. విమానంలో బాంబు బెదిరింపు కారణంగా జబల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన 6ఈ-7308 విమానం ఆదివారం ఉదయం నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించామని ఎయిర్‌లైన్ పేర్కొంది. నాగ్‌పూర్‌లో విమానం ల్యాండ్ అయిన తర్వాత, ప్రయాణికులను దింపివేసి.. ఆ తర్వాత తనిఖీలు నిర్వహించినట్లు చెప్పింది. విమానంలోని వాష్‌రూమ్‌లో పేపర్‌పై బాంబు బెదిరింపు పేపర్ లభ్యమైందని పోలీసులు తెలిపారు. భద్రతా సంస్థలు విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదన్నారు. ఆ తర్వాత అదే విమానంలో ప్రయాణికులను గమ్యస్థానానికి తరలించనున్నట్లు ఆ అధికారి తెలిపారు. ఈ నెల 22న ముంబయి ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దాంతో విమానాన్ని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించి.. ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే ఎమర్జెన్సీని ఎత్తివేశారు. విమానంలోని టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై 'ఫ్లైట్‌లో బాంబు ఉంది' అనే సందేశం కనిపించింది. 22న ముంబయి నుంచి తిరువనంతపురం వెళ్తుండగా ఎయిర్ ఇండియా విమానం AI657లో హెచ్చరిక పేపర్ గుర్తించినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒకరు తెలిపారు.

# రెడ్ అలెర్ట్..

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌తో పాటు రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్ వరకు జలాశయాల్లోకి ఏకధాటిగా నీటిని లిఫ్ట్ చేయాలని ఆదేశించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం 20 టీఎంసీలు కాగా ప్రస్తుతం 18.45 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కడెం ప్రాజెక్టు నుంచి ప్రవాహం ఉధృతంగా వస్తుండటంతో నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా మిడ్ మానేరుకు నీటిని అధికారులు పంపిస్తున్నారు. ఇక మిడ్‌మానేరు ప్రాజెక్టు సామర్థ్యం 27 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15 టీఎంసీల నీటి నిల్వ ఉంది. అక్కడి నుంచి 14 వేల క్యూసెక్కులకు పైగా లోయర్ మానేరు డ్యామ్‌కు, మరో 6,400 క్యూసెక్కులు అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా రంగనాయక్ సాగర్‌కు తరలిస్తున్నారు. మరోవైపు రంగ నాయక సాగర్ నుంచి నీటిని పంపింగ్ చేసి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నింపాలని, అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్ట్, నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరకు నీటిని తరలించాలని ఆదేశించారు. కేంద్ర జల సంఘం మార్గదర్శకాల ప్రకారం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో సాధ్యమైనంత వరకు నీటిని నిల్వ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మల్లన్నసాగర్‌లో గరిష్ఠంగా 18 నుంచి 20 టీఎంసీలు, కొండపోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలు నిల్వ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అన్ని ముందు జాగ్రత్తలు పాటించాలని ఆయన అప్రమత్తం చేశారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలించాలని ఆయన సూచనలు చేశారు.

## ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది: కేటీఆర్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభా వంతో రెండు రాష్ట్రాల్లోనూ కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. జన జీవితాన్ని తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో వర్షాలకు వరదగా వరద పోటెత్తుతోంది. మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాగు పరివాహకం లోని 15 కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కాలనీలు నీటమునగ డంతో బాధితులు ఇళ్ల పైకి చేరుకు న్నారు. బయటకు వెళ్లేందుకు అవకాశం లేకుండాపోవ డంతో ఇళ్ల పైకి చేరుకుని రక్షించాలంటూ ఆర్తనాదాలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో నెలకొన్న పరిస్థితిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా వరదల పరిస్థితిని అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఖమ్మంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సరే ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విసిగిపోయిన ప్రజలు ఖమ్మంలోని త్రీ టౌన్ ప్రాంతంలో వీధుల్లో నిరస నకు దిగారు. కనీస సాయం కోసం వరదల సమయంలో ప్రజలు ఇలా ఆందోళన చేయడం అంటే ప్రభుత్వం ఎంత ఉదాసీన వైఖరితో ఉందో అర్థం చేసుకోవచ్చు అని కేటీఆర్ ట్వీట్ చేశారు. మరోవైపు ప్రభుత్వం సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

## నారాయణపేట జిల్లాలో ఇల్లుకూలి తల్లీకూతుళ్లు మృతి

**నారాయణపేట, (నినాదం):** భారీ వర్షానికి ఇల్లు కూలడంతో తల్లీకూతుళ్లు మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం ఎక్కమేడ్ గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. ఎక్కమేడ్‌కు చెందిన హన్మమ్మకు ముగ్గురు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నారు. భర్త ఇటీవల చనిపోవడంతో రెండో కూతురు అంజిలమ్మతో కలిసి గ్రామంలోనే ఉంటున్నది. కుమారుడు, కోడలు మరో ఇంట్లో ఉంటున్నారు.

అయితే, భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలడంతో హన్మమ్మ(60), ఆమె కూతురు అంజమ్మ(40) మృతి చెందారు. హన్మమ్మ,అంజమ్మ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా, భారీ వర్షాల నేపపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. వర్షాల కారణంగా రేపు అన్ని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవును ప్రకటించింది

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి సీతక్క



**వరంగల్, (నినాదం):** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండా లని, ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు ఎత్తైన ప్రదేశాలకు వెళ్లాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఆదివారం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరిష్ లతో కలిసి గోవిందరావుపేట మండలం లో గుండ్ల వాగు, జంపన్న వాగు వరద ప్రవాహా న్ని, తాడ్వాయి మండలంలోని మొం డ్యాల తోగు, జలగలను వాగు, మేడా రం జంపన్న వాగు వరద ప్రవా హాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో 26 సెంటీమీటర్ల కు పైగా వర్షపాతం నమోదయిందని ముఖ్యంగా మేడారం-తాడ్వాయి రహదారి పై గాలి వాన బీభ త్సానికి సుమారు 200 చెట్లు ధ్వంసం అయ్యాయని మరికొన్ని చెట్లు రహదారికి అడ్డంగా పడిపోవడంతో రవాణాకు అంతరాయం ఏర్పడిందని వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో చెట్లను తొల గించి రవాణాను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు.

2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలను 2023 సంవత్సరంలో వచ్చిన జంపన్న వాగు వరదలను వాటి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం వరదల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లకూడదనే ఉద్దేశంతోనే రెండు నెలల ముందే జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో ముందస్తుగా అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేసి అధికారు లను అప్రమత్తం చేశామని, ప్రతి మండలానికి ఫ్లడ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని దీనిలో స్థానిక తహసీల్దార్ ,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎంపీడీవో, ఇతర అధికారులతో ఐదుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఐదుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ స్థానిక గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వరద ప్రవాహాన్ని గుర్తించేందుకు స్థానికంగా ఒక అధికారిని వాగు, తొగు ల మధ్య ఉంచమని ఇలాంటి ప్రమాదం వచ్చిన వెంటనే స్థానిక ప్రజలను కాపాడడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ములుగు జిల్లాలో పరిస్థితి అదుపులోనే ఉందని ముందస్తు ప్రణాళిక ద్వారా జిల్లా యంత్రాంగం అలర్ట్‌గా ఉందని అందరూ బాగుండా లని కోరు కుంటున్నామని ప్రజలందరూ స్వీయ రక్షణ పాటించాలని కూలిపోయే ప్రమా దంలో ఉన్న గృహాల నుంచి ప్రజలు అధికారులకు సహకరిస్తూ ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, వాగు ప్రవాహాలను తక్కువ అంచనా వేసి ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని వాగుల వద్ద ఉండే అధికారులకు సహకరించాలని కోరారు. జిల్లాలో నార్లాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పిడుగు పడటం ద్వారా , కాల పల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పశు వుల కోసం వెళ్లి బురద గుంటలో చిక్కు కొని మృత్యువాత పడ్డారని వారి కుటుం బాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అన్ని జిల్లాలలోని పరిస్థితు లను మానిటరింగ్ చేయడం జరుగుతుందని రెండు రోజుల క్రితం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్పీలతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఈ రోజు కూడా వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారని , ప్రకృతి విపత్తు సమయం లో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తూ స్థానిక యువత రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజల ప్రాణాలు కాపాడడంలో అండగా నిలవాలని కోరారు. ములుగు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని కావున జిల్లాలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు వాగుల యొక్క వరద ఉధృతిని పరిశీలించి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలందరూ అత్యవసర పరిస్థితి ఉంటేనే మాత్రమే బయటికి రావాలి అని, అలాగే విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ తీగలకు దూరం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ అలెం అప్పయ్య , డి.ఎస్.పి రవీందర్, తాడ్వాయి తహసీల్దార్ రవిందర్, జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొట్టుకుపోయిన రైల్వేట్రాక్..

**మహబూబాబాద్ (నినాదం)::** తెలుగు రాష్ట్రాల్లో గత 3రోజులు వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో వాగులు వంకలు, చెరువులు, పొంగిపోర్లుతు న్నాయి. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామును కురిసిన భారీ వర్షానికి.. మహబూబాబాద్ జిల్లా ఇంటికన్నె దగ్గర రైల్వే ట్రాక్ కిద్ద కట్ట పూర్తిగా 20 మీటర్ల పొడవు కొట్టుకు పోయింది. దీంతో సికింద్రాబాద్, విజయవాడ మధ్య నడిచే అనేక రైళ్లపై తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం కూడా వరద ప్రవాహం కొనసాగుతుండటం, ఎడతెరిపి లేకుండా వర్షాలు కువరడంతో రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో వరద ధాటికి పూర్తిగా రైల్వే ట్రాక్ కింద కట్ట కొట్టుకుపోవడంతో ట్రాట్ గాలిలో వేలాడుతుంది. దీంతో ఢిల్లీ నుంచి సౌత్ మధ్య రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వరద తగ్గితే వెంటనే ట్రాక్ మరమ్మతుల చేపడతామని రైల్వే అధికారులు తెలిపారు. కాగా ట్రాక్ కొట్టుకుపోయిం దని తెలిసిన వెంటనే రైల్వే అధికారులు అప్రమత్తం కావడంతో ఎక్కడి రైళ్లు అక్కడ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే నిన్న రాత్రి నుంచి రైల్వే స్టేషన్లలో రైళ్లు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో స్థానిక యువకులు, రాజకీయ నేతలు భోజనాలు సిద్ధం చేసి.. ప్రయాణీకులకు అందిస్తున్నారు. కాగా ఈ మార్గంలో ట్రాక్ పునరుద్ధరించే వరకు పలు రైళ్లను రూట్ మార్చినట్లు రైల్వే అధికారులు ప్రకటించగా.. పదుల సంఖ్యలో రైళ్లు రద్దు చేశారు.

# భారీ వర్షాలు..

**హైదరాబాద్,(నినాదం)::** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటం, సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నందున వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులతో సమావేశమయ్యారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆరోగ్య శాఖ ఉన్నతాధికా రులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. వర్షాలు తగ్గే వరకు ఆసుపత్రుల్లో సిబ్బందికి సెలవులు మంజూరు చేయొద్దని డీఎంఈ వాణి, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవీందర్ నాయక్‌ను ఆదేశించారు. డాక్టర్లు, స్టాఫ్ అందరూ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, ప్రతి ఒక్కరూ డ్యూటీలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్(ఈడీడీ) దగ్గరగా ఉన్న గర్భిణులను ముందే హాస్పిటళ్లకు తరలించి, వెయిటింగ్ రూమ్స్ కేటాయించాలని ఆదేశించారు. గర్భిణికి, ఆమెతో వచ్చిన కుటుంబ సభ్యులకు భోజన వసతి కల్పించాలన్నారు. అంబులెన్స్ సర్వీసులు అన్ని చోట్ల అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. మెడిసిన్, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పేషెంట్లకు అందించే ఆహారం, తాగునీరు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వర్షాలు తగ్గిన తర్వాత దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, తగ్గుముఖం పట్టిన వెంటనే జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇందుకోసం పంచాయతీరాజ్, పురపాలక శాఖ సహకారం తీసుకోవాలని సూచించారు. మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల హాస్టళ్లలో స్టూడెంట్స్‌కు అందజేసే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గురుకులాల్లో పిల్లలకు అందించే భోజనం విషయంలోనూ తగిన జాగ్రత్తలు పాటించేలా సంబంధిత శాఖ అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు.

## ప్రజలకు కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలి : కొప్పుల

**కరీంనగర్, (నినాదం)::** ఎన్నో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఏం బాగు చేసిందో చెప్పాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆ పార్టీ నాయ కులను నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా? అని ప్రశ్నించారు. ఏ మొఖం పెట్టుకొని కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు? అని ప్రశ్నిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. అసలు అధికారంలో ఉండి ఏ ఘనకార్యం చేశారని మంత్రులు, కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తిరుగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆదివారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు హెూటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి ఒక్కటైనా అమలు చేసిందా? అని ప్రశ్నించారు. రుణమాఫీ అని గొప్పులు చెప్పుకుంటున్న కాంగ్రెస్‌కు సిగ్గుండాలన్నారు. ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో అమలు చేశారా? అని ప్రశ్నించారు. ఏ గ్రామానికైనా వచ్చి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసినట్లు నిరూపిస్తారా? అని నిలదీశారు.

రైతులను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు, 17 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ సర్కారును ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ మంత్రులు, నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలని హితవుపలికారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలు తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు.

# ఉల్లి లొల్లి..

మరోవైపు మహారాష్ట్రలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు తగ్గడంతో ఆ ప్రభావం ధరల పెరుగుదలకు కారణమైందని వ్యాపారులు చెబుతున్నారు. ధరలు మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. ప్రతి ఇంట్లో ఉల్లి నిత్యావసరం. ఏ కూరలోనైనా ఉల్లి వినియోగం తప్పనిసరి. హెూటళ్లు, రెస్టారెంట్లు, దాబాల్లోనూ ఉల్లి వినియోగం ఎక్కువగా ఉంటుంది. కాగా ఉల్లి ధర మళ్లీ పెరగడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి కుటుంబం నెలకు రెండు మూడు కిలోల ఉల్లిగడ్డ వినియోగిస్తారు. ఇక దాబాలు రెస్టారెంట్లలో ఉల్లి వినియోగం అధికంగా ఉంటుంది. రోజూ 50 కిలోల నుంచి క్వింటాల్ పైగా ఉల్లి వినియోగించే రెస్టారెంట్లు దాబాలున్నాయి. ధరలు పెరగడంతో కొన్ని రెస్టారెంట్లలో అదనంగా బిల్లులు వేస్తున్నారని తెలుస్తోంది.

### కొండెక్కిన కొత్తిమీర

మార్కెట్లో కొత్తిమీర ధర కొండెక్కింది. రూ. 200 లు ధర పలుకుతోంది. మాంసాహారం, శాఖాహారం అనే తేడా లేకుండా ప్రతి వంటకంలో రుచి, వాసన కోసం కొత్తమీరను ఉపయోగిస్తారు. పది రోజుల క్రితం వరకు కొత్తిమీర ధర కిలో రూ.100లోపే ఉంది. ఒక్కసారిగా భారీగా పెరిగింది. వాతావరణ పరిస్థితులతో దిగుబడి తగ్గినట్లు భావిస్తున్నారు. మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల నుంచి తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు కొత్తిమీర సరఫరా అవుతుంది. అలాగే హర్యానా నుంచి కూడ వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిసింది. వ్యాపారుల చేతులు మారుతూ వినియోగదారులను చేరుతున్న కొత్తిమీర ధర సామాన్యులకు భారంగా మారింది.

# మీకు సంపూర్ణ మద్దతు..

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు నేపథ్యంలో జనసేన కీలక నేత, ఏపీ డిప్యూటీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు అయిన నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన హైడ్రా కాన్సెప్ట్ ఇప్పటికైనా అర్థమైందా అంటూ ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గౌరవనీయులైన మన ముఖ్యమంత్రిని అభినందిద్దాం అంటూ ఆయన పేర్కొన్నారు. "రేవంత్ రెడ్డిగారూ మీరు ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. మీకు సంపూర్ణ మద్దతుగా మేము నిలబడతాం" అని నాగబాబు పేర్కొన్నారు. "పర్యావరణాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. అదే పర్యావరణాన్ని మనం భక్షిస్తే కచ్చితంగా అది శిక్షిస్తుంది" అంటూ ఆయన పేర్కొన్నారు. వర్షాలు పడి తూములు తెగిపోయి, చెరువులు నాళాలు ఉప్పొంగి పోయి అపార్ట్‌మెంట్లలోకి కూడా నీళ్లు వస్తున్నాయని, కొందరు సామాన్యులు బలికావడం చాలా బాధాకరమని నాగబాబు ప్రస్తావించారు. వీటికి ముఖ్య కారణం చెరువుల్ని, నాళాలను అక్రమ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడమేనని పేర్కొన్నారు.

# జల దిగ్బంధంలో అర్వపల్లి కేజీబీవీ..

**సూర్యాపేట,(నినాదం):** జిల్లావ్యాప్తంగా రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లు తున్నాయి. చెరువులు, కుంటలు అలుగు దుంకుతున్నాయి. పలు చోట్ల చెట్లు విరిగిపడి, కరెంట్ స్తంభాలు నేలకూడలంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాగా, భారీ వర్షాలకు సూర్యాపేట జిల్లా జాజిరెడ్డి గూడెం మండలం అర్వపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జల దిగ్బంధమైంది. పాఠశాల ఆవరణ మొత్తం నుడుం లోతు వరకు నీళ్లు నిలిచాయి. సుమారు 200 మంది విద్యార్థులు, ఉపాధ్యా యులు అడుగు బయటపెట్టలేని పరిస్థితి నెలకొనడంతో అధికారులతో ఆదేశాలతో తాత్కాలింగా విద్యార్థు లను అక్కడ నుంచి తరలించి శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో సర్దుబాటు చేశారు. తల్లిదండ్రులకు సమాచారం అందించి కొందరిని ఇంటికి పంపించారు. కాగా, భారీ వర్షాల నేపపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. వర్షాల కారణంగా రేపు అన్ని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవును ప్రకటించింది

## వరదల్లో ఇద్దరు గల్లంతు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 1(నినాదం):** పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొలుతున్నాయి. కాగా శ్రీరాంపూర్ మండలంలో వరదల్లో చిక్కుకొని ఇద్దరు గల్లంతయ్యారు. మీర్జంపేట కారోబార్ చెప్యాల పవన్ కొత్తపల్లి- మల్యాల మధ్య నక్కల వాగు వరద ఉదృతిలో చిక్కుకొని గల్లంతయ్యాడు. శ్రీరాంపూర్ వచ్చే క్రమంలో ద్విచక్ర వాహనంపై వాగు దాటుతుండగా ఈ సంఘటన జరిగింది. స్థానికులు రక్షించే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. మరోవైపు కూనారంలో మత్స్యకారుడు గోస్కుల కుమార్ వరదలో కొట్టుకుపోయాడు. మరో ముగ్గురితో కలిసి కూనారం చెరువు వద్ద వలకట్టేందుకు వెళ్లిన సమయంలో ఈ సంఘటన జరిగింది. కలవేన మొగిలి, సాగర్ల తిరుపతి, చేతి నర్సయ్యలు వరదలో కొంత దూరం కొట్టుకుపోయి సురక్షితంగా బయటపడ్డారు. కాగా గల్లంతయిన కుమార్ కరీంనగర్ మండలం బేతేగల్ కు చెందిన వాడని గుర్తించారు. గల్లంతైన ఇద్దరి కోసం రెస్క్యూ బృందాలు గాలించినా ఆచూకీ దొరకలేదు.



వరదలో కొట్టుకుపోయిన కారోబార్ పవన్

## డబుల్ బెడ్ రూమ్
# ఇండ్లపై నీలి నీడలు

- శిథిలావస్థకు చేరుకున్న రెండు పడకల ఇండ్లు
- కోట్లాది రూపాయల నిధులు నేలపాలు
- నిలువ నీడ లేక నిరుపేదల అగచాట్లు



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలా వస్థకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు. అయితే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉండడంతో ఆ ఇండ్లను నిరుపేదలకు కేటాయించకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకొని కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. నిలువ నీడ లేక ఎంతో మంది నిరుపేదలు అద్దె ఇండ్లకు కిరాయి చెల్లించలేక అవస్థలు పడుతూ జీవితాలను వెల్ల దీస్తున్నారు. ప్రతి ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని పేదల నుండి విడుతలవారీగా దరఖాస్తులు స్వీకరించి కనీసం ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లును కేటాయించక పోవడం శోచనీయం. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నిర్మించిన రెండు పడకల గదుల ఇండ్లు శిథిలావస్థకు చేరుకొని కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఒకవేళ ఈ ఇండ్లను అర్హులైన వారికి ఇప్పుడు కేటాయించి నప్పటికీ వారు ఎక్కువ కాలం ఈ ఇండ్లలో నివసించ లేని పరిస్థితి కనబడుతుంది. కోట్లాది రూపాయల ప్రజాధనం నేలపాలు కానుంది. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని ఈ ప్రభుత్వమైనా సరి దిద్దు తుందని డబుల్ బెడ్ రూమ్ ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న ఈ ఇండ్లలో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు వినియోగించడం కుశ మెరుపు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనైనా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పొంగిపొర్లుతున్న హుస్సేన్ మియా వాగు

### దస్తగిరిపల్లె, కొత్తపెల్లి లకు రాకపోకలు బంద్



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 01 (నినాదం):** భారీ వర్షాలకు హుస్సేన్ మియావాగు పొంగిపొర్లుతుంది. పెద్దపల్లి నుండి దస్తగిరి పల్లె మీదుగా కొత్త పెల్లి వెళ్లే దారిలో వంతెన పై హుస్సేన్ మియా వాగు నీరు అధికంగా రావడంతో ఆదివారం రోజున రెండు గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగింది. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప ఇంట్లో నుండి ఎవరు బయటికి రాకూడదని గ్రామీణ ప్రజలను జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కోరారు. మత్స్య కార్మికులు చేపల వేటకు వాగుల వద్దకు వెళ్లరాదన్నారు.
**భారీ వాహనాల రాకపోకలకు అంతరాయం...** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి వద్ద రాజీవ్ రహదారిపై వరద నీరు అధికంగా ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అంబులెన్స్ మధ్యలో నిలిచిపోవడంతో రెస్క్యూటీం రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించింది.

## ప్రజావాణి దరఖాస్తులకు పంగనామాలు



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):** మంచిర్యాల్ జిల్లాలో రైతులు వివిధ భూ సమస్యలతో సతమతమవుతూ అష్ట కష్టాలు పడుతున్నారు. ధరణి పోర్టల్ లో రైతులు వారి సమస్యల పరిష్కార నిమిత్తమై వివిధ మాడ్యులలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ అయిన మంచిర్యాల మండల తహసిల్దార్ కార్యాలయ పరిధిలో రైతులు వివిధ సమస్యలతో ధరణి మాడ్యులలో దరఖాస్తులు చేసుకుంటున్నారు . రైతులు వారి దరఖాస్తులు పరిష్కారం దిశగా ముందుకు వెళ్లకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పాలనాధికారికి రైతులు వారి సమస్యలు వివరించి వేడుకుంటున్న సందర్భంలో జిల్లా పాలనాధికారి కింది స్థాయి అధికారులకు రైతుల భూసమస్యలు పరిష్కరించమని ఆదేశాలు జారీ చేస్తున్న కింది స్థాయి అధికారులు పాలనాధికారి ఆదేశాలను బేకాతరు చేస్తున్నారు. మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో అమరవాది గ్రామానికి చెందిన రైతుకి మంచిర్యాల శివారులో వ్యవసాయ భూమి ఉంది. అతడు మరణించిన తదనంతరం వారి కుటుంబ సభ్యులు విరాసత్ ( సక్సేషన్ ) కోసం ధరణి పోర్టల్ లో దరఖాస్తు చేసుకున్నారు. ఆ రైతుల దరఖాస్తును తహసిల్దార్ తిరస్కరించారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు వారి దరఖాస్తును ఎందుకు తిరస్కరణకు గురయిందో తెలపమని కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించారు. జిల్లా పాలనాధికారి తిరస్కరణకు గురైన దరఖాస్తుపై విచారణ జరిపి రిపోర్టు ఇవ్వమని ఆదేశాలు జారీ చేశారు. దాదాపుగా రైతులు దరఖాస్తు అందించి 2 మాసాలు దాటుతున్న ఇప్పటికీ తహసిల్దార్ నుండి ఎలాంటి స్పందన లేదు. పాలనాధికారి ఆదేశాలు ధిక్కరించడం వెనుక తహసిల్దార్ ఉన్న ఆంతర్యం ఏమిటో తెలియదు. దాదాపుగా మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో 15 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్టు సమాచారం తెలిసింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలు తీర్చడానికి ఎన్నో చర్యలు తీసుకుంటుందని చెబుతుంది. కానీ ప్రజా ప్రభుత్వంలో ఇలాంటి అధికారులు విధులు నిర్వహించడంతో ప్రభుత్వానికి మచ్చ వచ్చే ఆస్కారం ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 01(నినాదం న్యూస్) :** శనివారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గల పరిస్థితులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సమీక్షించారు. అదేవిధంగా జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ ఇతర నష్టాలు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ జిల్లా హెడ్ క్వార్టర్‌లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు ఎలాంటి అవ సరం కలిగిన వెంటనే, అక్కడికి చేరుకునేలా ఉండాలని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను జిల్లా ఎస్పీ గారితో కలిసి కలెక్టర్ గారు సందర్శించారు. ఇప్పటివరకు వచ్చిన కాల్స్ యొక్క లిస్ట్ ని పరిశీలించారు. అదేవిధంగా ప్రతినిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల నుంచి వచ్చిన కాల్స్ ను సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని సిబ్బందికి కలెక్టర్ గారు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఈరోజు రేపు కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే ఉప్పొంగుతున్న వాగులు, బ్రిడ్జిల వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని, పోలీసులకు సూచించారు, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వ యంతో కలిసి పనిచేయాలని సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అలాంటి ఇళ్ళల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండా లని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు. నిర్విరా మంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరా లను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరాలో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అలాగే ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే డయల్ 100, సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించినచో తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

# కౌలురైతుకి...భరోసా కరువు...!

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కౌలు రైతుల కష్టాలు
- రైతు భరోసా కల్పిస్తామన్న హామీ అమలు కోసం ఎదురుచూపు
- వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో కౌలు రైతుల అగచాట్లు
- పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులపైనే ఆధారపడుతున్న కౌలు రైతులు



**మునగాల,సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** కౌలు రైతు లేని గ్రామం ఉండదు కౌలు రైతుల్లేని సాగు ఉండదు. వంట పండించే అన్నదాతల్లో 20 నుంచి 30 శాతం మంది కౌలు రైతులే.... సాధారణ రైతులతో పోలిస్తే ఆ కౌలు రైతులు ఎదుర్కొనే కష్టాలు అన్నీ ఇన్నీ కావు.... రైతుబంధు, పంట రుణాలు రైతు బీమా, పంట రాయితీలు, బోనస్, పంట నష్ట పరిహారం ఇలా రైతులకు ప్రభుత్వం అందించే ఏ పథకం వారికి వర్తించదు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కౌలు రైతులకు రైతు భరోసా కల్పిస్తామన్న కాంగ్రెస్ హామీ వారిలో కొత్త ఆశలు చిగురింపజేసింది. పార్టీ అధికారంలోకి వచ్చి కొన్ని నెలలవుతున్న వానాకాలం సీజన్ ప్రారంభమై నాట్లు పెడుతున్న సమయంలో కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన రాకపోవడంతో... ఎప్పుడెప్పుడా అని కౌలు రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వానాకాలం యాసంగి సీజన్లలో పంటలు పండించే రైతుల్లో 20 నుంచి 30 శాతం మంది కౌలు రైతులే... సాగుభూమి లేని వారు ఒకటి రెండు ఎకరాలు ఉన్న చిన్న సన్నకారు రైతులు ఇతరుల నుంచి భూమి కౌలుకు తీసుకొని పంటలు పండిస్తూ ఉంటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సగానికి సగం పైగా పంటలు పండించేది కౌలు రైతులే. పట్టాదారుడైన కర్షకులకు ప్రభుత్వం అందించే ఏ సాయము కౌలు రైతులకు అందడం లేదు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా ఎకరానికి 5000 కౌలు రైతులకు చేరడం లేదు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినందున ప్రభుత్వ నిర్ణయం కోసం కౌలు రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. పెట్టుబడుల కోసం కౌలు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తుండగా... కూలీలు, యంత్ర పరికరాలు, ఎరువులు పురుగు మందుల ఖర్చులు అమాంతం పెరిగిపోవడంతో పెట్టుబడి తడిసి మోపడుతుందని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల నుంచైనా రుణాలు తక్కువ వడ్డీకి అందుతాయా అంటే అదీ లేదు. పాసుపుస్తకం ఉంటేనే పంట రుణం లభిస్తుంది. సాగు భూమి ఉన్న రైతు చనిపోతే ఇచ్చే రైతుబంధు సైతం కౌలు రైతులకు వర్తించదు... ఈ తరుణంలో రైతు భరోసా, రైతు బీమా, వంట పంట రుణాలతో పాటు పంటను తమ పేరిటే నేరుగా విక్రయించే అవకాశం ఇవ్వాలని కౌలు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర పట్టాదారులకు చెందిన వివరాలు మాత్రమే ఉన్నాయి. కౌలు రైతుల వివరాలు లేవు. కౌలు రైతులను ఎలా గుర్తిస్తారనేది స్పష్టత లేదు.... ఇప్పటివరకు కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఎలాంటి మార్గదర్శకాలు రాలేదనీ... వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలు పెట్టాలని డిమాండ్లు సర్వత్ర వినిపిస్తున్నాయి.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

**- సిరికొండ చందు, కౌలు రైతు, మునగాల**

నాకున్న కొద్దిపాటి వ్యవసాయంతో పాటు... గత కొంతకాలంగా కౌలు భూమి సాగు చేసుకుంటూ.... ఎన్నో ఆర్థిక ఒడిదులుకుల మధ్య జీవనం సాగిస్తున్న... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు కౌలు రైతులకు భరోసాగా ఆర్థిక సాయం చేస్తామన్న ప్రకటణతో చాలా సంతోషపడ్డాను... కానీ నేటి వరకు కౌలు రైతు భరోసా పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, వానకాలం సీజన్ స్టార్ట్ అయి వరి నాట్ల ప్రక్రియ కూడా పూర్తయ్యే దశకి వచ్చాయి. కౌలు రైతులను గుర్తించి వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నాను.

### రైతుకి ఇచ్చే పథకాలన్నీ పట్టాదారులకే చెందుతున్నాయి

**: తురక గురవయ్య, కౌలు రైతు**

ప్రభుత్వం తరపున రైతులకు ఇచ్చే రుణాలు రైతుబంధు, రైతు భరోసా,రైతు బీమా ఇలాంటి అనేక పథకాలు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులకు చెందుతున్నాయని.... నాలాంటి కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందడం లేదని.... కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు ఉంటే.. వ్యవసాయ రంగంలో మరిన్ని మంచి ఫలితాలు చవిచూడొచ్చు.

# మునగాల మండలంలో... ఎడతెరిపి లేని వర్షాలతో అస్తవ్యస్థం

### గ్రామాల్లోకి వరద నీరు, కూలిన ఇళ్లులు - పలుచోట్ల రహదారులు ధ్వంసం



**మునగాల,సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షం మునగాల మండల పరిసర గ్రామాలలో భారీ భీభత్సం సృష్టించింది. కొన్ని గ్రామాల మధ్య రహదారులు చిన్నాభిన్నమయ్యాయి. కొన్ని గ్రామాలలో ఈదురు గాలుల బీభత్సం, వర్షం తాకిడికి ఇల్లులు నేలమట్టం అయ్యాయి. పలు గ్రామాల్లోకి వరద నీరు రావడంతో అవి ఇంట్లోకి కూడా ప్రవేశించడంతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. గణపవరం, తాడువాయి, నేలమర్రి లలో వరద తాగిడి తీవ్రంగా ఉన్నదని అక్కడ ప్రజలు వాపోయారు. గణపవరం వాగు, తాడువాయి గుర్రప్ప వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండటంతో వివిధ గ్రామాల ప్రజల రాకపోకలకు, రవాణా సౌకర్యానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. బాధిత గ్రామాల ప్రజలు.... ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని.... వర్ష బీభత్సానికి శిథిలమై నేలమట్టమైన ఇండ్లకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

# హైదరాబాద్‌లో క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్

## ఉద్యోగులను నాలుగు రెట్లు పెంచడమే లక్ష్యం



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** అమెరికాలో ఉద్యోగుల ప్రయోజనాలు అందించే క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ హైదరాబాద్‌లో తమ శాఖను ఏర్పాటు చేసింది. ఎన్సేబుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉన్న సాంకేతిక బృందంతో పూర్తి యాజమాన్యంలో భారతీయ అనుబంధ సంస్థను నెలకొల్పింది. ఈ సందర్భంగా క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ ఫౌండర్, సీఈవో బిల్ కాటుజీ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా వేలాది చిన్న, మధ్య తరహా వ్యాపారులకు వినూత్న పరిష్కారాలు అందించడంలో ముందంజలో ఉన్నామన్నారు. భారతదేశంలో ఈ విస్తరణ సంస్థ గ్లోబల్ సామర్థ్యాలను మరింత పెంపొందిస్తూ.. ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని తెలిపారు. భారతదేశంలో మా విస్తరణ అసాధారణ ప్రతిభను ఉపయోగించుకునే మా వ్యూహంలో కీలకమైన దశ అన్నారు. మా విజయానికి పునాది అయిన బలమైన సంస్కృతిని కొనసాగిస్తూనే, ఆవిష్కరణ, నైపుణ్యంతో ప్రపంచ స్థాయి బృందాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. మా గ్లోబల్ టీమ్‌ను ఏకీకృతం చేయడం, క్లయింట్‌లకు అసమానమైన విలువను అందించడం లక్ష్యమన్నారు. ఐటీ, ఫైనాన్స్ కార్యకలాపాలలో భారతదేశంలో వర్క్‌ఫోర్స్‌ను దూకుడుగా విస్తరించనున్నామని తెలిపారు. రాబోయే 12 నుంచి 18 నెలల్లో ఈ ప్రాంతంలో ఉద్యోగుల సంఖ్యను నాలుగు రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ విస్తరణ భవిష్యత్ వృద్ధికి, మానవ మూలధనంలో పెట్టుబడి పెట్టడానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. కంపెనీ ఆవిష్కరణలు, అభివృద్ధిని కొనసాగిస్తుందన్నారు.
**క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ గురించి...** క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ ప్రపంచ స్థాయి కస్టమర్ సర్వీస్, టెక్నాలజీని మిళితం చేస్తుంది. ఇది ఈ పరిశ్రమలో సాటిలేనిది. వినియోగదారుల ప్రయోజనాలు, అడ్మినిస్ట్రేషన్ టెక్నాలజీని అందిస్తుంది. నిర్వహణ సులభతరం చేయడానికి, ఖర్చులను తగ్గించడానికి, వినియోగదారులను శక్తివంతం చేయడానికి సాంకేతికతను ఉపయోగించడం దీని లక్ష్యం. క్లారిటీ సరళమైన విధానం.. ఉద్యోగులు, కస్టమర్ల ఫీడ్‌బ్యాకే. **మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259**

## ప్రమాదం పొంచి ఉన్నా...
# పట్టించుకోని అధికారులు

- పలుమార్లు.... గ్రామపంచాయతీకి విన్నవించిన ఫలితం శూన్యం
- శిథిలావస్థలో విద్యుత్ స్తంభం.... ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలో గృహవాసులు



**మునగాల,సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రం 9వ వార్డు చాకలి బజారులో ఎన్నో ఏళ్లుగా ఒక వీధి పడవబడి జనావాసాల మధ్య నిషాచార జీవులకు ఆవాసాలుగా మారింది. అదేవిధంగా జనావాసాల మధ్య విద్యుత్ లైనుకు సంబంధించిన స్తంభం పూర్తిగా శిథిలావస్థలోకి చేరి.... ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనలో అక్కడి ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త గంధం సైదులు, మాజీ వార్డ్ మెంబర్ దేవరం శ్రీనివాస రెడ్డిలు 9వ వార్డులో సమస్యలను పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 9వ వార్డులో విద్యుత్ స్తంభం, నిరుపయోగంగా పిచ్చి మొక్కలతో పడావుబడిన వీధి వల్ల ఇక్కడ పాములు, నిషాచార జీవులకు ఆవాసాలుగా మారిందని, అలాగే విద్యుత్ స్తంభం పూర్తిగా శిథిలావస్థకు చేరి ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుందని... అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ రెండు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వార్డు ప్రజలు మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య ను పలుమార్లు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని... ప్రస్తుతం తీవ్రమైన వర్షాలు, గాలి దుమ్ముల ప్రభావం ఉన్నందున ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని... భయపడుతూ ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని, పిచ్చి మొక్కలతో ఉన్న వీధి వల్ల ఇళ్లలోకి విష పురుగులు సైతం వస్తున్నాయని అన్నారు. అధికారులు మా సమస్యని వీలైనంత త్వరలో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల శ్రీనివాస్, తంగెళ్ల వెంకన్న, తంగెళ్ల నాగరాజు, తంగెళ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### నిరంతరం సాధన ద్వారానే హక్కులు సాధించుకోవచ్చు
### సీనియర్ జర్నలిస్టు అస శ్రీరాములు



**అల్వాల్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** నిరంతరం సాధన ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చునని అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసి యేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు చెప్పారు. ఆదివారం అల్వాల్ కంటోన్మెంట్ సరిహద్దులోని లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 78 వ వారం జ్ఞానమాల వేసిన అనంతరం మాట్లాడారు. ప్రజలు తమ తమ హక్కులను సాధించడం కోసం వేణు తిరగకుండా నిరంతరం పోరాడినప్పుడే వారి వారి హక్కులను పొందుతారని ఆయన చెప్పారు ఓల్డ్ ఆల్వాల్ అంబెద్కర్ నగర్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, గద్దర్ అభిమాన సంఘం, మరియు అనగారిన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దళితరత్న గంపల రాజయ్య 63 వారాలుగా జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా వారికి అంబేద్కర్ యువజన సంఘం తరఫున ప్రత్యేక జై భీమ్ లు తెలిపారు అదేవిధంగా 41 సెం.మీ ల, భారీ వర్షం లో కూడా ఆ మహనీయులపై ఎంతో అభిమానంతో భక్తితో జ్ఞాన మాల సమర్పించడానికి వచ్చినటువంటి సంఘం సభ్యులకు జై భీమ్ లు తెలుపుతూ 63వ జ్ఞానమాల కార్యక్రమంలో టి .యాదులయ్య, డప్పు ఆనంద్, ర్ .బాలరాజ్, ఎం .సురేష్, కె .రామచందర్ , టీవీ రవి, నరసింహ, దినేష్, శరత్, డప్పు ఆనంద్ దళిత రత్న పోతారాజు శ్రీనివాస్ . వి రవి .శ్రవణ్ . మహాత్మా మూలలకు పుల మాలలు వేయగా వైస్ ప్రసిడెంట్ గుమ్మడి బాలనర్సిమ్మ కోశాధికారి బొగ్గుల రవీందర్ నాథ్ .పీస్ దత్త స్వరూప్ పాల్గొన్నారు

## భారీ వర్షాల మూలంగా ప్రతి ఒక్కరు
# జాగ్రత్తగా ఉండాలి

### మానవ హక్కుల చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ



**అల్వాల్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** అల్వాల్‌లో బారి వర్షాల వల్ల చెరువులు కుంటలు నిండి విద్యుత్ స్తంభాలు చెట్లు విరిగి మల్లు కాలనీలలో ట్రాఫిక్ తీవ్ర అంతారాయం కలిగింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలి అని మానవ హక్కుల చీఫ్ డా. ప్రదీప్ అరుణోదయ్ తేలిపారు, రాబోయె రొండు రోజులు అతి బారి వర్షాలు కురుస్థాయి అని వాతావరణ శాఖ తెలిపిన హెచ్చరికని పాటించాలి అని ఆయన కొరారు. మీడియాతో డాక్టర్ ప్రదీప్ మాట్లాడు జిహెచ్ఎంసి విద్యుత్ అధికారులు ఎప్పుడికి అప్పుడు ప్రజల సమస్యలను గమనిస్తు అంతరాయము కలగకుండా చూడాలని తేలిపారు. తమ ప్రాణాలను పానం గా పెట్టి ప్రజల కోసం పని చేసే ప్రతి చిన్న కార్మికుడికి ధన్యవాదాలు తెలిపారు. చెట్లు పడిపోయిన మెయిన్ రోడ్లు మీధ ట్రాఫిక్ జామ్ అవకుండా చూసుకున్నా అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ కృతజ్ఞత తెలియజేసారు. ప్రజలు కొన్ని జాగ్రత్తలు, కరెంట్ పోల్స్ కి దూరంగ ఉండటం, మ్యాన్ హెూల్స్ ని చూసుకొని నడవటం, చెరువులు - వాగులు వద్దకు వెలకపోవటం, పాత ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉంటే ముందు జాగ్రత్త తీసుకోవటం వంటి పాటించాలని కోరరు. సమావేశం లో పోషకుడు- నరహరి రావు, సలహాదారు- నర్సింగ్ రాజ్, కార్యదర్శి- రితీష్ తదితరులు పాల్గొన్నారు.

### జలియన్ వాలా బాగ్‌ను తలపించిన

# పరకాల మారణ హెూమం

### పరకాలలో రజాకార్ల కాల్పులకు 77ఏళ్ళు

**దేశమంతా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుంటూ ఉంటే, తెలంగాణ రాష్ట్రం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతోన్న సమయమది. బానిస బతుకులతో తెలంగాణ ప్రజల రక్తం ఉడికిపోయిన కాలమది. తెలంగాణ సాయుధ పోరాటంగా మొదలైన పోరు బాట, చాకలి ఐలమ్మతో మొదలైన తిరుగుబాటు, పేద రైతులు భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పోరులో ఎందరో బలైన సందర్భమది.**



స్వాతంత్ర్యం వచ్చాక హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం చేసే క్రమంలో ఎన్నో ఘటనలు జరిగిన నేపథ్యమది. 76 ఏళ్ళ క్రితం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ, దేశ సాధికారికతను, సార్వభౌమాధికారికతను ప్రకటించే చర్యగా జాతీయ పతాకాన్ని ఎగుర వేసే క్రమంలో రజాకార్ల కాల్పులకు పోరాట యోధులు బలైన దుర్ఘటన అది. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చాక, నిజాం రాజ్యంలోనూ జాతీయ పతాకం ఎగురవేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. వాటిని అణగ దొక్కేందుకు రజాకార్లు ఎన్నో అకృత్యాలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వాళ్ల వీరోచిత పోరాటానికి నిలువెత్తు నిదర్శనం వరంగల్ జిల్లా పరకాలలో రజాకార్లు జరిపిన మారణ హెూమం. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించేలా, పరకాలలో జరిగిన మారణ హెూమం, పోరుగడ్డ మీద పరకాల వీరులు చిందించిన నెత్తుటి జ్ఞాపకం.

భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చింది.. కానీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం, రజాకార్ల పాలనలోనే ఉంది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో తిరుగుబాటు మొదలైంది. 1945-46 ... తెలంగాణ ప్రాంతంలో సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న కాలం అది. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, భూమి కోసం దొరలపైన కమ్యూనిస్టులు, కాంగ్రెస్ నేతల అధ్వర్యంలో పోరు తీవ్ర స్థాయిలో జరుగుతోంది.

నిజాం తన అధికారం చేజారుతోందని భావించి, ప్రైవేటు సైన్యమైన రజాకార్లను ఖాసిం రిజ్వీ నాయకత్వంలో నియమించారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ గ్రామాల్లోని ప్రజలు సాయుధ పోరు బాట పట్టారు.

1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న పరకాలలో జాతీయ పతాకం ఎగురవేయలని నిర్ణయించారు. పోలీసులు వరంగల్ జిల్లాలో అన్ని సమావేశాలను నిషేధించారు. సెప్టెంబర్ 2న జాతీయ పతాకం ఎగురవేసేందుకు సమీప గ్రామాల నుండి 1,500 మందికి పైగా ప్రజలు వచ్చారు. వందల సంఖ్యలో జనాలు పరకాల లోని చాపల బండ చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన రజాకార్లు కత్తులు, బరిసెలు, తల్వార్లతో ఉద్యమకారులను వెంబడించి విచక్షణా రహితంగా నరికివేశారు. రజాకార్ల కాల్పుల్లో అక్కడికక్కడే 15 మంది మృతి చెందారు. 22మంది అసువులు బాసారు. వేలాదిమంది క్షతగాత్రులయ్యారు. రాత్రికి రాత్రి రజాకార్లు ఇళ్లలోకి చొరబడ్డారు. ఆడవారిపై అత్యాచారాలు చేశారు. అంతే కాదు పరకాలకు దగ్గరలోనే ఉన్న రంగాపూరు గ్రామంలో జెండా ఎగురవేసే ప్రయత్నం చేసిన ముగ్గురిని చెట్టుకు కట్టేసి కాల్చేశారు. బెహరాన్ పల్లిలో కూడా రజకార్లు మారణకాండ సృష్టించారు. ఉద్యమకారులు ఆకుతోట మల్లయ్య, వడ్డెపల్లి వీరయ్య, రాజామహ్మద్‌లను రంగాపురంలో చెట్టుకు కట్టి ఊచకోత కోసి కాల్చి చంపేశారు. నాటి రజాకార్ల దురాఘాతానికి వందలాదిమంది చనిపోయారని ప్రచారంలో ఉన్నా.. 96 మంది చనిపోయినట్టు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. 1947, సెప్టెంబర్ 2న జరిగిన ఈ దురాగతం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. నిజాం నిరంకుశపాలన కూల్చి వేయడానికి నాంది పలికింది. 1948 సెప్టెంబరు 13న ప్రారంభమైన ఆపరేషన్ పోలో, సెప్టెంబర్ 17న నిజాం సైన్యం లొంగిపోవడంతో ముగిసింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పరకాల ఘటనను దక్షిణాది జలియన్ వాలాబాగ్‌గా వర్ణించారు. మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన తల్లి చెన్నమనేని చంద్రమ్మ జ్ఞాపకార్థంగా పరకాలలో 1998లో పరకాలలో అమరధామం పేరిట ఓ నిర్మాణం చేపట్టారు. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించే పరకాల నెత్తుటి జ్ఞాపకమే అమరధామం. దాన్ని బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ ఆవిష్కరించారు. ఏటా అమరధామం వద్ద స్థానిక ప్రజలు అమరవీరులకు నివాళులు అర్పిస్తారు

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

### ఉద్యోగులకు గుదిబండగా

# "సిపిఎస్ విధానం"



CPS

- యాదవరం చంద్రకాంత్ గౌడ్
సిద్దిపేట
9441762105

2004 తర్వాత ఉద్యోగం పొందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కాకుండా నూతన పెన్షన్ విధానం సిపిఎస్ విధానాన్ని ఆనాటి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఎన్పియస్ (%చీూ%) భారత ప్రభుత్వం చేత సృష్టించబడ్డ నూతన పెన్షన్ సిస్టం. ఈ పథకం ద్వారా ఉద్యోగుల బేసిక్ మరియు డిఏ నుండి 10% కాంట్రిబ్యూట్ వసూలు చేస్తారు .దానికి సమానంగా ప్రభుత్వం ప్రాన్ ఖాతాలో జమ చేస్తుంది. అంతేకాకుండా ఈ మొత్తం డబ్బులను ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లలో పెడతారు. ఈ నూతన పెన్షన్ విధానం ద్వారా ఉద్యోగులకు ఎలాంటి లాభం లేకపోగా నష్టాలు ఎక్కువగా ఉన్నాయి. పదవి విరమణ పొందిన తర్వాత ఎలాంటి సౌకర్యాలు లభించవు. ఫ్యామిలీ పెన్షన్ లేదు. జమ చేసిన డబ్బుకు కూడా పన్ను చెల్లించాల్సి ఉంటుంది . రిటైర్మెంట్ తరువాత వచ్చే డి ఏ లు లెక్కించబడవు. సిపిఎస్ ఉద్యోగి పదవి విరమణ కంటే ముందు మరణిస్తే అడపాదడపా పెన్షన్ మాత్రమే వస్తుంది.

ఉద్యోగి పదవీ విరమణ తర్వాత మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి పెన్షన్ లభించదు. అసలు ప్రభుత్వానికి ఉద్యోగికి ఎలాంటి సంబంధం ఉండదు .ఇలాంటి నూతన పెన్షన్ విధానాన్ని ఆనాటి కేంద్ర ప్రభుత్వం అమలుకి తీసుకొచ్చింది.

చాలా రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో రాజకీయ పార్టీలు అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి నూతన పెన్షన్ విధానం తీసుకొస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది .అందులో ప్రధానంగా నాలుగు రాష్ట్రాలు సిపిఎస్ స్థానంలో ఓ పి ఎస్ పాత పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చాయి. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కూడా తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని తీసుకురావడానికి

సిద్ధమని చెప్పడం జరిగింది. ప్రస్తుతం అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజాపాలన సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయడంలో ముందంజలో ఉన్నారు అదేవిధంగా ఉద్యోగులకు భరోసానిచ్చేటటువంటి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు.

### గో వృషభ పూజా పర్వదినం...

# 'పోలాల అమావాస్య'

భిన్న సంస్కృతులు, భాషలు, ధర్మాలు, ప్రజల కేంద్రస్థానమై, అఖండ,అవిభాజ్యమైన సంస్కృతికి మూలాధారమైన భారతావని ప్రాచీన కాలంనుండీ వ్యవసాయ ప్రధాన దేశం కావడం గ్రామీణులలో అధిక సంఖ్యాకులు రైతుల కావడం, ఎడ్లు, నాగళ్ళతో విడదీయరాని బంధం, అనుబంధాన్ని ఏర్పరచుకున్న రైతు వాటికి కృతజ్ఞతను ప్రకటించే వారసత్వ ఆచార క్రమంలో, ఏటా శ్రావణ మాస ముగింపు దినమైన అమావాస్యను 'పోలాల అమావాస్య'గా పండగ జరుపుకోవడం అనాదిగా వస్తున్న సత్సాంప్రదాయం. దీనిని గో, వృషభ ఉద్దిష్టమైన పర్వదినంగా భావిస్తారు. శ్రావణ కృష్ణ అమావాస్యను తెలుగు ప్రజలు "పోలామావాస్య లేక పోలాలామావాస్య"గా వ్యవహరిస్తారు. "పోల' అనగా కడుపునిండా మేతమేసి నీరు త్రాగి పనిపాట లేకుండిన ఎద్దు అని అర్థం. "అమా" అంటే అమావాస్య. పోలాలామావాస్య అంటే ఎద్దులను బాగా మేపే అమావాస్య అని అర్థం.

పౌరాణిక గాథ ప్రకారం అంధకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మను గూర్చి తపస్సుచేసి, అనేక వరాలు పొంది, వరగర్వం చేత ఒకసారి పార్వతిని కామించడం జరిగింది. శివుడు భూలోకానికి వెళ్ళిన వేళ కనిపెట్టి, అంధకాసురుడు పార్వతి వద్దకు వెళ్ళి తన దుష్టచింతను తెలిపాడు. అదిగాంచి వాకిట కావలిగల నంది అంధకునితో యుద్ధానికి తలపడ్డాడు. ఇంతలో శివుడు వచ్చి వియయం తెలుసు కుని అంధకాసురిని సంహరించాడు. ఈసదర్భంలో నందికేశ్వరుడు చేసిన సాయానికి మెచ్చి శివుడు, నందిని ఏదైనా వరం కోరుకో మన్నాడు. శిలాదుడు పొలము కెక్కిరిస్తూండగా ఆది వృషభ రూపమున నేను, ఆయనకు దొరికిన రోజు శ్రావణ బహుళ అమావాస్య కనుక, ఆనాడు వృషభ పూజ చేస్తే ఫల ప్రదమయ్యేట్లు అనుగ్రహించ మమని వేడుకోగా శివుడు అనుగ్రహించాడని తెలుస్తున్నది. మాళవదేశంలో 'పోల' పండువగా, మహారాష్ట్రలో 'పిథోరి అమావాస్యగా, ఆంధ్రదేశంలో 'పోలాంబ' వ్రతాచరణలు ఆచరణలో ఉన్నాయి. అలాగే పోలాల అమావాస్యతో ముడివడియున్న "పోలాంబ లేక పోలకమ్మ, పోలేరమ్మ" పేరుతో దేవీ పూజలు ఆచరించే నేపథ్యంలో, పెళ్లయి చాలా కాలమయినా సంతానం కలుగని స్త్రీలు, సంతానవతులైన స్త్రీలు ఈ వ్రతాన్ని ఆచరించడం సాంప్రదాయమై ఉంది. పిల్లలకు అకాల మృత్యు భయముండ కుండా పూజలు నిర్వహిస్తారు. సంతానం ఆయురారోగ్యాలతో ఉండటానికి కారణమైన గ్రామ దేవతల కరుణా కటాక్షాలు ఉండాలని, అందుకే మన పెద్దలు గ్రామ దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి పండుగల రూపాలలో ఎన్నో అవకాశాలు కల్పించారు. మరి అటువంటి గ్రామ దేవతలలో పోలేరమ్మ ఒక ముఖ్యమైన దేవత. పొలాల అమావాస్య భక్తి శ్రద్ధలతో జరుపుకుని, అమ్మవారుగా కొలవబడే గౌరీదేవిని పూజించి, పిల్లలకు పసుపు కొమ్ము కట్టిన తోరములను కట్టే కార్యక్రమాలు ఆచరిస్తారు. పోలాల అమావాస్య వేడుకల నిర్వహణ సనాతన ఆచారంగా వస్తున్నది. పూజచేసే చోట ఆవుపేడతో అలికి, వరిపిండితో అందమైన ముగ్గువేసి, ఒక కందమొక్కను వుంచి, పసుపుకొమ్ము కట్టిన నాలుగు తోరాలను అక్కడ వుంచి, ముందుగా వినాయకుని పూజించి, తర్వాత ఆ కంద మొక్కలోకి మంగళగౌరీ దేవిని, సంతానలక్ష్మీ దేవినిగాని ఆవాహనచేసి షోడశోపచారాలతో అర్చించి, తొమ్మిది పూర్ణం, బూరెలు, గారెలు, తొమ్మిది రకాల కూరగాయలతో చేసిన పులుసు ఆమెకు నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాత బహు సంతానవతి అయిన పెద్ద ముత్తయిదువును పూజించి, కొత్తచీర, రవికల గుడ్డ పెట్టి, నైవేద్యం పెట్టని తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని అమ్మవారికి వాయనంగా సమర్పించి దీవెనలు అందుకుంటారు. ఇలా చేస్తే పిల్లలు మృత్యువాత పడకుండా కలరా, మలేరియా , మశూచి మొదలైన వ్యాధులు

> ఏరువాక (జ్యేష్ట) పౌర్ణమి నుండి వ్యవసాయ పనులతో తీరిక ఉండని ఎద్దులకు ఆటవిడుపుగా, రైతులు ఎద్దుల నాలుకలకు ఉప్పురాచి, నాగలి కట్టక, వ్యవసాయ పనులకు తాత్కాలికంగా విశ్రాంతి నొసంగి, ఎడ్లను రంగు రంగులతో అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, అలంకరించి "వృషభోత్సవాన్ని" ఆనందోత్సాహాల మధ్య జరుపు కుంటారు.

రాకుండా పోచక్క తల్లి పిల్లలను కాపాడుతుందని విశ్వాసం.

పొలాల అమావాస్య నాడు వ్యవసాయం కలవారు ఎద్దులకు పూజ చేస్తారు. వ్యవసాయం లేనివారు ఎద్దు బొమ్మలు మట్టితో చేసి వాటికి పూజ చేస్తారు.

ఏరువాక (జ్యేష్ట) పౌర్ణమి నుండి వ్యవసాయ పనులతో తీరిక ఉండని ఎద్దులకు ఆటవిడుపుగా, రైతులు ఎద్దుల నాలుకలకు ఉప్పురాచి, నాగలి కట్టక, వ్యవసాయ పనులకు తాత్కాలికంగా విశ్రాంతి నొసంగి, ఎడ్లను రంగు రంగులతో అందంగా,



ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, అలంకరించి , "వృషభోత్సవాన్ని" ఆనందోత్సాహాల మధ్య జరుపు కుంటారు. గ్రామదేవతను ఆరాధిస్తూ ... వ్యవసాయానికి సహకరించే పశువులను పూజించే పర్వదినం కనుక ఇది ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తుంది. పోలాల అమావాస్య సందర్భంగా గృహిణులు మట్టితో ఎడ్లను, పశువుల కాపరి మృణ్మయ మూర్తులను తయారు చేసి, పూజలు నిర్వహిస్తారు. సర్వ బాధల, సకల రోగాల నివారణార్థం మరియు సర్వజనులు సుఖ శాంతులలో వర్ధిల్లాలని గ్రామ దేవతయైన పోచమ్మను ప్రార్థించి, ఆరాధించి, సువాసినులను తమ ఇళ్ళకు విందులకు ఆహ్వానించి, పోచమ్మతల్లి ప్రతిరూపా లాగా భావించి, కైమోడ్పులు, భోజన తాంబూల దక్షిణ, కట్నకానుకలతో సంతృప్తి పరచే ప్రత్యేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఈసందర్భంగా ముత్తయిదువలు పోటీలుపడి వంటకాలు తయారు చేయడం సనాతన ఆచారంలో భాగం.

**- రామకిష్టయ్య సంగనభట్ల...**
**9440595494**

### సమాజ హితానికి జీవితాన్ని

# అర్పించిన ధన్యజీవి 'కరీంనగర్ గాంధీ'

**నేడు బో. వే. రా. జన్మదినం సందర్భంగా..**

**దేశ ఆరు ఏడు దశాబ్దాల చారిత్రక నేపథ్యంలో వెంకట రామారావు 73 ఏళ్ల సుదీర్ఘ ప్రస్తానం విడ దీయరానిది. సమాజ హితానికి జీవితాన్ని ధారబోసిన ధన్యజీవి కరీంనగర్ గాంధీ. కరీంనగర్, తోటపెల్లి గాంధీగా పేరెన్నిక గన్న బోయినిపెల్లి వెంకట రామారావు కరీంనగర్ జిల్లా తోటపెల్లిలో పద్మ నాయక కుటుంబంలో 1920 సెప్టెంబర్ 2న జన్మించారు.**



బాల్యం నుంచే స్వతంత్ర ఆలోచనలు కలిగి, గాంధీ ప్రభావానికి లోనైనారు. అంటరాని తనాన్ని వ్యతిరేకించారు. ఆర్యసమాజం, సంఘ సంస్కరణ ఉద్యమాలు, క్విట్ ఇండియా ఆకర్షితులై నైజాం పాలనకు, ఉర్దూ మీడియం పట్ల నిరసన వ్యక్తం పరిచారు. నిజాం వ్యతిరేక సాయుధ రైతాంగ పోరాటంలో నాయకత్వం వహించి క్రియాశీలక పాత్ర పోషించారు. తర్వాతి కాలంలో మహాత్ముని వేషం సిద్ధాంతాల ప్రభావాలకు లోనై, వాటిని పాటించడంతో తోటపెల్లి గాంధీ అని పిలిచేవారు. 1935 డిసెంబర్ 29,30,31,1936 జనవరి 1 తేదీలలో సిరిసిల్లలో జరిగిన ఆంధ్ర మహా సభలలో స్వచ్ఛంద దళ నేతగా సేవలందించారు. 1940లో చిల్వాకోడూరు, 48లో జగిత్యాలలో, కోరుట్లలో వితంతు పునర్వివాహాలు జరిపించారు. 1945లో హరి జనులను దేవాలయ ప్రవేశం చేయించి సహ పంక్తి భోజనం ఏర్పాటు చేశారు. సురవరం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రికకు విలేఖరిగా పనిచేశారు. బోయినిపెల్లి కార్య కలాపాలను తెలుసుకున్న నిజాం, కుటుంబ సభ్యులను వేధించి తండ్రి కొండాల్ రావును మాలీ పటేల్ పదవి నుంచి తొలగించి, కుమారుని తలపై బహుమతి ప్రకటించారు. కొండల్ రావును అక్టోబర్ లో అరెస్టు చేసి జైలు పాలు చేయగా, వెంకట రామారావు తప్పించుకుని, మెట్ పెల్లి ఖాదీ వస్త్ర కర్మాగారంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసి అజ్ఞాత వాసం గడిపారు. జమ్మికుంట రైల్వే లైను తొలగింపు విషయంలో కుట్ర కేసులో జైలుకు పంపారు. 1948లో గాంధీ మరణ వార్త విని జైలులో సంతాప సభ నిర్వహించారు. 1981లో ఖాదీ ఉద్యమాన్ని విస్తరించి, భారీ ఉత్పత్తులను, చేతి వృత్తులను కాపాడేందుకు "ఖాదీ నవ నిర్మాణ సమితి"ని స్థాపించారు. గాంధీ నెలకొల్పిన " "అఖిల భారత సర్వసేవా సంఘం"లో సభ్యులైనారు. 1994లో ఎన్టీఆర్ ప్రభుత్వం మద్య నిషేధం విధించగా, జిల్లా కమిటీ అధ్యక్షులుగా పని చేశారు. చంద్రబాబు ప్రభుత్వం మద్య నిషేధ ఉపసంహరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ధర్మాలు, సత్యాగ్రహాలు చేశారు. హైదరాబాద్ లో "దక్షిణ భారత హిందీ ప్రచారసభ" వ్యవస్థాపక సభ్యులు. స్వాతంత్ర్యానంతరం కరీంనగర్ జిల్లాలో సాహిత్య వికాసానికి ఎనలేని



> కరీంనగర్ జిల్లా చరిత్ర, శాసనాల పరిశోధనలలో ధూపాటి వెంకట రమణాచార్యులు, బీఎన్ శాస్త్రి లాంటి వారితో స్వయంగా పర్యటనలో పాల్గొన్నారు. నాణేలు, ఇటుకలు, తాళపత్రాలు, బండ రాతలు, పురా వస్తువులు సేకరించి శాఖా పరం చేశారు.

కృషి సల్పారు. గ్రంథాలయ ఉద్యమంలో భాగస్వామియైన అనుభవంతో "జిల్లా గ్రంథాలయ సంస్థ"కు పలుమార్లు "అధ్యక్షులు"గా సేవలందించారు. ఆంధ్ర విధ్యాభి వర్ధినీ గ్రంథాలయం 1939లో తన 19వ ఏట స్థాపించారు. 93 వ ఏట మరణించే వరకూ కొన సాగించారు. 1962లో కరీంనగర్ జిల్లా రచయితల సంఘాన్ని స్థాపించారు. కవిసామ్రాట్, దివాకర్ల, వానమామలై, ధూపాటి, ఖండ వల్లి, పల్లా దుర్గయ్య, దాశరథి, సినారె, శేషేంద్రశర్మ, పోరంకి, దేవులపల్లి, గజ్జెల మల్లారెడ్డి, కాళోజీ, శతావధాని కృష్ణమాచార్య, పీవీ నరసింహారావు, చొక్కారావు ఆదిగా తమ సంస్థ ద్వారా సన్మానితుల గావించారు. సినారె రాజ్యసభ సభ్యులుగా ఉండగా, ఆయన సహకారంతో కరీంనగర్ జిల్లా రచయితల, సారస్వత జ్యోతి మండలికి వేరు వేరుగా భవనాల నిర్మాణాలు చేయించారు. కరీంనగర్ జిల్లా చరిత్ర, శాసనాల పరిశోధనలలో ధూపాటి వెంకట రమణాచార్యులు, బీఎన్ శాస్త్రి లాంటి వారితో స్వయంగా పర్యటనలో పాల్గొన్నారు. నాణేలు, ఇటుకలు, తాళపత్రాలు, బండ రాతలు, పురా వస్తువులు సేకరించి శాఖా పరం చేశారు. జిల్లాలో దేవాలయాలు, స్వాతంత్ర్య సంగ్రామం నాటి అనుభవాల వ్యాస సంకలనం, ఆంధ్ర మహా సభల నిర్వహణ పుస్తకం, వేంకట రామారావు గేయాలు స్వీయ రచనలు వెలువరించారు. 2001లో భారత మాత పురస్కారం, దివ్యజ్ఞాన సమాజం చెన్నై వారిచే లైఫ్ అచీవ్ మెంట్ అవార్డు, రాజీవ్ మెమోరియల్ ట్రస్టు ద్వారా బంగారు కంకణం, గాంధీ మనమరాలు చేతుల మీదుగా లక్ష నగదు పొందారు. స్వర్ణ కంకణాలు, స్వర్ణ అభిషేకాలు స్వీకరించి, గ్రంథాలయ విభూషణ్, ఉపన్యాస కేసరి, విశ్వ బంధు. హరిజన బంధు, అపరగాంధీ లాంటి బిరుదులకు పాత్రులైనారు. 2005లో కాకతీయ విశ్వ విద్యాలయం డాక్టరేట్ బిరుదుతో సన్మానించింది. భారత ప్రభుత్వం స్వతంత్ర్య సమర వేయోధుల ఎంపిక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా, కేంద్ర ప్రభుత్వ కమిటీ సభ్యులుగా ఉన్నారు. 93 ఏళ్ల ప్రాయంలో జారి పడి 2014 అక్టోబర్ 27న చికిత్స పొందుతూ డెక్కన్ హాస్పిటల్ లో మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం మానేరు తీరాన అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించగా, నాటి సీఎం కేసీఆర్, ప్రముఖులు పాల్గొని నివాళులు అర్పించారు. రాజేంద్ర ప్రసాద్, నెహ్రూ, శాస్త్రి, ఇందిర, వినోబా, జయప్రకాశ్ లాంటి ప్రముఖులతో కలిసి సమావేశంలో పాల్గొన్న, వారి స్ఫూర్తిని సహచరులకు అందించి భారత రాష్ట్రపతిచే క్విట్ ఇండియా ఉత్సవాల సందర్భంగా పురస్కార గ్రహీతయైనారు అపరగాంధీ బోయినిపెల్లి.

**-రామకిష్టయ్య సంగనభట్ల...**
**9440595494**

### ఏఇల నుండి సిఇల దాకా

# క్షేత్రస్థాయిలో ఉండాలి....

- **రెవిన్యూ యంత్రాంగంతో నీటిపారుదల సిబ్బంది సమన్వయం చేసుకోవాలి..**
- **చెరువు కట్టలు తెగిన చోట మరమ్మతులు తక్షణమే చేపట్టాలి**
- **విపత్తుల సమయంలో నిధుల గురుంచి ఆలోచన చేయకండి**
- **డిండిలో ఐదు ఫీట్ల మేర చేరిన నీరు**
- **రైల్వే ఎఫెక్టెడ్ ఏరియా చెరువుల డ్యామేజీలను గుర్తించండి**
- **నేడు హుజూర్‌నగర్ , కోదాడలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన**



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 01(నినాదం న్యూస్ ):** భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవిస్తున్న నేపధ్యంలో ఏ. ఇ ల నుండి సి.ఇ ల దాక క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చెయ్యాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పైగా భారత వాతావరణ శాఖా తెలంగాణా లో రెడ్ ఎలెర్ట్ ప్రకటించిన దరిమిలా నీటిపారుదల శాఖా సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో సంభవిస్తున్న భారీ వర్షాల నేపద్యంలో నీటిపారుదల శాఖాధికారులతో ఆదివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సిలు అనిల్ కుమార్,నాగేందర్ రావు, హరేరాం,శంకర్ డిప్యూటీ ఇ. యన్. సి శ్రీనివాస్ లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సి .ఇ లు,యస్.ఇలు ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చెరువుల డ్యామేజీ లను ఎప్పటికప్పుడు గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

విపత్తుల సమయంలో నిధుల గురుంచి ఆలోచన చేయవద్దన్నారు. ప్రజాభద్రత లో అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాల వారిగా ఆయన సి.ఇ లు., యస్. ఇ లతో మాట్లాడుతూ ఆయా జిల్లాల పరిస్థితులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. నల్లగొండ జిల్లాలో ఇప్పటికే డిండి ప్రాజెక్ట్ లో ఆరు ఫీట్ల మేర నీరు చేరిందని ఆ జిల్లా సి.ఇ అజయ్ కుమార్ మంత్రి దృష్టికి తీసుక రాగ ఉదయసముద్రం నిండెలా ఏర్పాటు చేయాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. నాగార్జున సాగర్ కు ఇన్ ఫ్లో ఐదు లక్షల క్యూసెక్కులు వస్తుండగా ఔట్ ఫ్లో 4.70 లక్షల క్యూసెక్కులు గా ఉందని ఆయాన మంత్రి దృష్టికి తెచ్చారు. సాగర్ నుండి పాలేరు రిజర్వాయర్ కు నీటిని నిలిపి వేశారు. అయితే అప్పటికే వర్షపు నీటితో పాలేరు రిజర్వాయర్ నిండి పోవడంతో చేరిన బ్యాక్ వాటర్ తో 132 కిలో మీటర్ల వద్ద,133.06 కిలో మీటర్ల వద్ద గండి పడినట్లు అధికారులు మంత్రి ఉత్తమ్ దృష్టి కి తీసుకోచ్చారు. అదేవిధంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పెద్దదేవులపల్లి రిజర్వాయర్ కు సాగర్ నుండి వస్తున్న నీటిని నిలిపి వేసినప్పుటికీ కేవలము వరద నీరే 3,000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అయితే ప్రస్తుతం వర్షం నిలిచి పోవడంతో పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు మంత్రికి వివరించారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోని మఠంపల్లి,చింతలపాలెం, హుజూర్ నగర్ మండలాల్లో తాజా వర్షాలకు దెబ్బతిన్న చెరువుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని సూర్యాపేట జిల్లా సి.ఇ రమేష్ బాబును ఆయన ఆదేశించారు.

వరంగల్ జిల్లా కే సముద్రం ప్రాంతంలో రైల్వే ట్రాక్ ను ఆనుకుని ఉన్న చెరువులు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రికి వివరించగా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు చెప్పారు. అంతే గాకుండా రెడ్ ఎలెర్ట్ ప్రకటించిన ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెరువులను ,కెనాల్ లను,స్పిల్ వే లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. డ్యామ్ లు,కెనాల్ లు కట్టల పై ఆసాంతం దృష్టి సారించి ప్రమాదకర సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సూచించారు. కాగా సూర్యాపేట జిల్లాలో వర్ష ఉధృతి కారణంగా దెబ్బతిన్న కోదాడ, హుజూర్నగర్ లలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం నాడు పర్యటించ నున్నారు.

## తల మెడ క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

**- మా ఇఎన్ టి ఆధ్వర్యంలో హెడ్ అండ్ నెక్ లైవ్ సర్జికల్ వర్క్ షాప్**



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 01(నినాదం న్యూస్)**
తల,మెడ క్యాన్సర్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మా ఇఎన్‌టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కెఆర్ మెఘనాథ్ తెలిపారు. ఆదివారం మా ఇఎన్‌టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో 68వ హెడ్ అండ్ నెక్ లైవ్ సర్జికల్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ నాగార్జున రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజలకు హెడ్ అండ్ నెక్ క్యాన్సర్‌పై అవగాహన అవగాహన కల్పించడంతోపాటు వైద్య విద్యార్దులకు భవిష్యత్‌లో ట్రైనింగ్ కోసం ఈ వర్క్ షాప్‌లో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలలో తల మెడ భాగంలో వచ్చే క్యాన్సర్ కనతుల పట్ల జాగ్రత్త పడాలని అన్నారు. ఈ వర్క్ షాప్‌లో హైదరాబాద్‌కు సంబంధించిన ప్రముఖ ఇ ఎన్ టీ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు , వైద్య విద్యార్థులు సుమారు 120 మంది పాల్గొన్నారు. మాఇఎన్‌టి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అన్ని రకాల క్యాన్సర్లకు వైద్యం, రీహబిలిటేషన్ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అలాగే ఇ వర్క్ షాప్ లో పేషెంట్లకు జరిగిన సర్జరీలు ఉచితంగా చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సర్జన్ హెచ్ ఏన్ సీఐ ఐ ప్రతమేశ్ పాయ్,డాక్టర్ అక్షయ్, డాక్టర్ శశి కృష్ణ, మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి దేశ ప్రతిష్టను పెంచాలి

**- ఎన్.ఎస్.యు.ఐ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**
యువత క్రీడల్లో రాణించి దేశ ప్రతిష్టను పెంపొందింప చేయాలని ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం హెచ్‌ఎంటి క్రీడా మైదానంలో 18వ సంవత్సర రాజీవ్ గాంధీ స్మారక ఎన్.ఎస్.యు.ఐ స్పోర్ట్స్ మీట్ - 2024 సందర్భంగా జాతీయ ఎన్.ఎస్.యు.ఐ.కార్యదర్శులు తెలంగాణ ఎన్.ఎస్.యు.ఐ. ఇంచార్జిలు ప్రతీక్‌మద్ సింగ్, ఫహాద్,రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ స్వామిలతో కలిసి ఆదివారం నాడు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.ఎస్. యు.ఐ నేత గొల్ల జాన్ గత 18 సంవత్సరాల నుండి క్రీడా సంస్థతో పాటు పార్టీని బలోపేతానికి కృషి చేస్తున్నారని, రాజీవ్ గాంధీ స్మారక క్రీడా పోటీలు నిర్వహించడం పట్ల ఆయనను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా గుర్తిస్తుందని వారి అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం, దేహదారుడ్యం పెంపొందుతుందని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే క్రీడా కోటాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు ఉద్యోగాలలో ప్రత్యేక హొదాలో ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. అనంతరం కబడ్డీ,వాలీబాల్ టోర్నమెంట్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రతినిధి యడమ పవన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రాహుల్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు అరుంద్వాజ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.సాయికిరణ్, కె.నవీన్,విశ్వనాథ్,అనూప్ ఉనియాల్,నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షుడు నవీన్,క్రీడాకారులు కిరణ్ కుమార్,ఉపాధ్యక్షులు సాయి,చిన్న,విజయ్,తరుణ్ ఉదయ్,దేవేందర్,హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు పోరాటం

**- ఎంప్లాయిస్ జేఏసీ**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 నినాదం న్యూస్:**
కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు అమలు చేస్తున్న కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నాడు వికారాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోవదినం సందర్భంగా టీఎన్జీవో భవన్ నుండి బీజేఆర్ చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెన్షన్ విధానాల యొక్క రూపంను మార్చుతూ సిఎస్ఎస్ నుండి సిపిఎస్‌గా సిపిఎస్ నుండి యుపిఎస్‌గా మార్చి మసి పూసి మారేడు కాయ చేసే విధంగా ఉద్యోగులను నమ్మించే ప్రయత్నం చేస్తుందని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలని అమలు చేసే వరకు దేశవ్యాప్త ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఫ్రెండ్లీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం ప్రకటించిన యుపిఎస్ విధానం కాకుండా పాత పెన్షన్ విధానం అమలుపరచాలని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ,కార్మికులకు అండగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా టీజీఇ జెఏసి అధ్యక్ష వర్గ సభ్యులు శివకుమార్, సిహెచ్ వెంకటరత్నం, కడియాల చంద్రశేఖర్, అజ్మత్, నర్సింలు రామకృష్ణ ,సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల పరిశీలన

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 నినాదం న్యూస్:**
జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్ వికారాబాద్ జిల్లా ధన్నారం కల్వర్టు, ధరూర్ మండలం నాగసముద్రం కల్వర్ధులను పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యం లో వర్షా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలేవ్వరు కుడా చెరువుల దగ్గరకు వెళ్ళారాదని, రానున్న రెండు రోజులు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అందరు అప్రమత్తం గా ఉండాలని, ఏదైనా అత్యవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారమీవ్వాలని మండల అధికారులకు ఆదేశించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఆర్డిఓ వాసు చంద్ర, ఏంఆర్ఓ, ఏంపిడిఓ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# ఎడతెరపి వర్షాలకు భీభత్సం

**- ఇల్లు కూలి తల్లి, కూతురు మృతి - పలుచోట్ల రాకపోకలకు ఇబ్బందులు**

**కొడంగల్ సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**
మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పలు గ్రామాల్లో విపత్కర పరిస్థితులు దాపురించాయి. గత మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా వర్షాలు కురవడంతో ప్రజ లకు ఇబ్బందులు ఎదురైనవి. మూగ జీవాలు సైతం వర్షంలో నాని వణికిపోతున్నాయి. తలదా చుకునే పేదల ఇండ్లు కొన్ని కూలిపోయాయి. కొందరి ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. వరదల కారణ ంగా రైతుల పంటపొలాలు జలమయ మయ్యా యి. పలుచోట్ల చిన్న చిన్న కాలువలు కోతకు గురయ్యాయి. మరికొన్ని చోట్ల భారీ వరదలతో రోడ్డుపై పారుతుండడంతో ప్రయాణి కుల రాక పోకలు ఆగిపోయినవి. నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి మద్దూరు మండలంలోని ఎక్కమేడు గ్రామంలో ఓ ఇల్లు కూలిపోయి తల్లి, కూతురు ప్రాణాలు కోల్పోయారు. గ్రామానికి చెందిన హన్మమ్మ (75),అంజిలమ్మ (38), రాత్రి తిని పడుకొని నిద్రిస్తున్న సమయంలో నిద్రలోకి జారుకున్న అనంతరం ఇంటి గోడలు కూలీ నిద్రిస్తున్న తల్లి కూతుళ్ళపై పడడంతో తల్లి కూతుళ్ళు దుర్మరణం చెందారు. మరో ఇంట్లో నిద్రిస్తున్న హన్మమ్మ కుమారుడు తెల్లారి ఇంటికి వెళ్ళి చూడగా ఇళ్ళు కూలిపోయి, దుర్మరణం పాలైన తల్లి హన్మమ్మ, సోదరి అంజిలమ్మల



మృతదేహాలపై కూలిన గోడలు కనపడే సరికి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు ఆశ్చర్యానికి గురయ్యారు. కొడంగల్ పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలోకి వరద నీరు ప్రవేశించి ఆవరణ మొత్తం నీటిమయమైంది. కొడంగల్ పట్టణ సమీపంలోని ఆశమ్మ కుంట తాండకు వెళ్ళే దారిలో వరద ఉధృతంగా పారడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడిందని తాండ వాసులు వాపోతున్నారు. గుండ్లకుంట రాకపో కలు ఇబ్బందిగా మారాయి. తాండూరు-మహ బూబ్ నగర్ దారిలో కొడంగల్ శివారులో భారీ ఎత్తున వరద నీరు రోడ్డుపై నుంచి పారుతుం డడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపో యాయి. రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని జెసిబీ, హిటాచి ల సహాయంతో కాలువలు తవ్వి నీటిని తొలగించే ప్రయత్నం చేశారు.



# దరువు అంజన్నకు గద్దర్ అవార్డు

**ఉస్మానియా ఉద్యమానికి వన్నెతెచ్చిన అంజన్న : ప్రొఫెసర్ ఖాసీం**
**అర్హులైన నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరిగేలా చూస్తా : దరువు అంజన్న**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఉద్యమంలో తన ఆట, పాట ఉద్యమ నాయకత్వంలో దరువు అంజన్న ఎనలేని కృషి చేశారని పలువురు వక్తలు కొనియాడారు.గిద్దె రాంనర్సు ఆధ్వర్యంలో గిద్దెగళం రాష్ట్రస్థాయి గద్దర్ అవార్డుల ప్రధాన ఉత్సవంలో ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రముఖ కవి రచయిత దరువు అంజన్నను గద్దర్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కళాకారులకు తమ నియోజక వర్గంలో తప్పకుండా ఇళ్ల స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అంజన్న పాటలు అంటే నాన్నకు ఎంతో



ఇష్టం అన్నారు. గద్దర్ అన్న కూతురు వెన్నెల క్రాంతి, రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆటపాటల ద్వారా తెలంగాణ సాధించిన 5000 మంది పేద కళాకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ గద్దర్ చరిత్ర ప్రపంచ చరిత్రలో లిఖించ దగ్గదని అన్నారు. ఉస్మానియా దళిత బహుజన ఉద్యమ నాయకుడు నలగంటి శరత్ మాట్లాడుతూ అంజన్న తెలంగాణ ఉద్యమంలో మరువలేని త్యాగం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా గద్దర్ అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం నిరుద్యోగ కళాకారులకు సంబంధించిన 722 మంది లిస్టును ఉద్యమ నాయకులు అనుమోజ్ వెంకటేష్, కిరణ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పేషి లో అందజేశామని దానికి అనుకూలమైన స్పందన లభించిందన్నారు. మిగతా కళాకారుల గురించి చర్చించి సిఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తొర్రూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు హాజరై తమ ఆటపాటలతో అందరినీ గద్దర్ పాటలతో మారుమ్రోగించారు.

# రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలి

**కాసాని వీరేష్ ముదిరాజ్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అఖిల భారత ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా అంబేద్కర్ భవన్ రాజీవ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ల సమావేశంలో పాల్గొన్న వీరేష్ ముదిరాజ్ బలహీన వర్గాలలో ముదిరాజులు ముందుండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. చట్ట సభల్లో సబ్బండ వర్గాల బలం పెరగాల్సిన అవసరం ఉన్నదని అందులో ముదిరాజ్‌ల ప్రాతినిద్యం జనాభా దామాషా ప్రకారం ఉండాలన్నారు. బీసీల్లో అత్యధిక శాతం జనాభా ఉన్న ముదిరాజ్‌లకు సరైన న్యాయం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారని ఆయన మండిపడ్డారు. ముదిరాజ్‌లను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే వాడుకుంటున్నారని ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ఈ పద్ధతి మారాలని అందుకు ముదిరాజులు ఏకతాటిపై నిలిచి రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని




ఆకాక్షించారు. ప్రతి గ్రామం నుండి 10మంది ముదిరాజ్ యువకులు నాతో పాటు ముందుకు వస్తే ముదిరాజ్ జాతిని మరింత బలోపేతం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఓటర్ ఐడి కార్డులో ప్రతి ఒక్క ముదిరాజ్ తమ తమ పేర్ల చివరన ముదిరాజ్ అని పెట్టుకోవాలని ఈ విధానం ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. ప్రతి ఇంటినుండి కనీసం ఒకరు ముందుకు వస్తె బీసీల రాజ్యాధికారం చేపట్టడం ఖాయం అని వీరేష్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. చట్ట సభల్లో బీసీలకు సముచిత స్థానం కోసం చేసే పోరాటంలో ముదిరాజ్ లు ముందు ఉండాలని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ముది రాజ్ మహాసభ రాష్ట్ర నాయకులతో పాటు నిజా మాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కరాటే రమేష్ ముదిరాజ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా.జగదీష్ ప్రసాద్, మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పుట్టి రాజు ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ నాయకులు డా వినోద్ , ఇతర ముదిరాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణకే తీజ్ సంబరాలు ఆదర్శం

**బడంగ్ పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్**

**మహేశ్వరం, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా తీజ్ సంబరాలు గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించాలని బడంగ్ పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి. రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులు సి. బాజీ సింగ్ నాయక్, జనరల్ సెక్రెటరీ రాందాస్ నాయక్, జైంట్ సెక్రెటరీ రాములు నాయక్ అన్నారు. ఆదివానం పాదే రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతి గాంచిన సేవాలాల్ మహారాజ్ మేరా మాయాడి అమ్మవారి ఆశీర్వాదంతో బంజారా పండుగ ఊరేగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా రాజేష్ నాయక్, చైన్ సెక్రెటరీ ఎస్ రాములు నాయక్, ట్రెజరర్ డి. నాగేశ్వరరావు నాయక్, శంకర్ నాయక్, డాక్టర్ ఎం. రాజేశ్వర్ నాయక్, లోకలాల్ నాయక్, డాక్టర్ హీరో సింగ్ నాయక్ ఎస్ బలరాం నాయక్, పాండు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవరణలో కనుల పండువగా తీజ్ వేడుకలు పెద్ద ఎత్తున 9 రోజులు సీత్ల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండుగ వేడుకలు సంబరాలకు రాజకీయ నాయకులు, మహిళలు, చిన్నలు, పెద్దలు తారతమ్యం లేకుండా పాల్గొన్నారు. తండా యువత, మహిళలు ఆకర్షణీయమైన దుస్తులు ధరించి తీజ్ పండుగ వేడుకలను చివరి రోజు ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు. బడంగ్ పేట్ వాతావరణం ఆటల పాటల, గిరిజన నృత్యాలు చూడటానికి తండోపకాలనీ కదిలి రోడ్డు నిండా మారుమ్రోగింది. పిల్లలు ఉయ్యాలలో ఆడుతూ ప్రత్యేక పాటలు పాడుతూ నృత్యం చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నేతలు





మాట్లాడుతూ... ప్రపంచ దేశానికి తీజ్ పండుగ గిరిజనులకు ఎంతో ఆనందకరమైన అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రపంచానికి చాటిన లంబాడి అనవాయితీగా వస్తున్నా మొలకల పండుగ తీజ్ ప్రపంచ దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గోధుమలు చిన్న చిన్న బుడ్డిలలో మట్టి ఎరువు వేసి ప్రత్యేక పాటలు పాడుతూ రోజు మూడు పూటలు నీళ్లు పోస్తూ మొలకెత్తు మొలకలను తీజ్ అన్నారు. పండుగ కేవలం పెళ్లి కాని ఆడపిల్లలు మాత్రమే ప్రత్యేక ఉపవాసాలు ఉండి జవారి రోటి బాజీ తింటూ ఉత్సాహాలతో ఎంతో ఆకట్టుకుంద న్నారు. పదికాలాలపాటు ఆయురారోగ్యాలతో వ్యవసాయం రంగంలో పాడి పంటలు అభివృద్ధి రావాలని ఆనాటి నుండి వస్తున్నా చరిత్రాత్మ కంగా లంబాడీ తీజ్ పండుగ ఎం తో పవిత్రమైన దన్నారు. ఆది వాసుల లంబాడి సంస్కృతి ప్రతి ఒక్కరూ విద్యావంతురాలు దేశపు రోగతి ప్రపంచ దేశాల్లో రైల్వే మార్గం ముందు గిరిజన నాయ కుల నడకతోనే మార్గం చరిత్ర సృష్టించారని కొని యాడారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో లక్ష్మణ్ నాయక్, జమ్లా నాయక్, కృష్ణ నాయక్, లక్ష్మణ్ నాయక్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ నాయక్, మురళి నాయక్, భాను నాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, రెడ్డి చందర్ నాయక్, రవి నాయక్ మనోహర్ నాయక్, సంతోష్ నాయక్, శ్రవణ్ నాయక్, శివాజీ నాయక్, స్వాతి బాయ్ జ్యోతిబాయ్ అభిమానులు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కూపంలో లింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి

**- వాహనదారులకు శాపంలా మారిన దుస్థితి**
**- వర్షం పడితే రాకపోకలు బంద్**



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) ప్రతినిధి**
శేరిలింగంపల్లిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిండుకుండను తలపిస్తోంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకి శేరిలింగంపల్లి తడిసి ముద్దయ్యింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కిందకు భారీగా వరద నీరు చేరింది. దీంతో లింగంపల్లి నుంచి గచ్చిబౌలికి వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బ్రిడ్జి కింద నుంచి వెళ్లే వాహనాలను అధికారులు దారి మళ్లించారు. బ్రిడ్జి కిందనుంచి ఎవరూ వెళ్లకుండా.. బారికేడ్లు ఏర్పాటు చేశారు. బ్రిడ్జి కింద ఉన్న డ్రైనేజీ పొంగిపొర్లుతుండటంతో ఇరువైపుల నుంచి ఎవరినీ రానివ్వకుండ అధికారులు ఇక చేసేదేమి లేక నల్లగండ్ల ఫ్లై ఓవర్ నుంచి వాహనాలను మళ్లిస్తున్నారు. డ్రైనీజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్లనే రైల్వే బ్రిడ్జి కిందలు వరద నీరు చేరిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి కనిపిస్తోందని చెబుతున్నారు. బ్రిడ్జి కిందకు వరద నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. సమస్య శాశ్వత పరిష్కార దిశగా ఆలోచించకపోవడం శోచనీయమని అక్కడి ప్రాంత ప్రజలు, వాహనదారులు వాపోయారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తం

**- చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) ప్రతినిధి**
చందానగర్ డివిజన్ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, జవహర్ నగర రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీటిని డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కాలనీలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జి.ఎచ్.ఎం.సి మాన్ సున్ సిబ్బందితో కలసి రెడ్డి కాలనీ, కైలాష్ నగర్ కల్వర్టు, ఫ్రెండ్స్ కాలనీ, దీప్తి శ్రీ నగర్ కాలనీలలో పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైన చోట రోడ్లపై నిలిచిన వరద నీటిని క్లియర్ చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసి వరద నీరు పోయే విందంగా చేయాలని సిబ్బందిని కోరారు. జి.ఎచ్.ఎం.సిలో ఉన్న అన్ని విభాగాల అధికారులతో సమన్వ యంతో డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని వారు అధికారులను కోరారు. అస్నా తుఫాన్ ప్రభావం మనకి కూడా ఎక్కువగా ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసరం అయితే తప్ప ఇంట్లోనుండి బయటకు రావొద్దని కోరారు. అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా పిల్లలు పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. డివిజన్ ప్రజలు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఏదైనా అత్యవసరం ఉంటే మా కార్యాలయం 9885356677 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంతోష్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

**పాలమాకుల కస్తూర్బా హాస్టల్‌లో సమస్యలు తెలుసుకున్న చిలకమర్రి నరసింహ**

**శంషాబాద్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి వెంటనే ప్రాతిపదికన నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు పాలమాకుల కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న 379 మంది బాలికల కనీస సదుపాయాలను విద్యార్థులతో నరసింహ అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు, తాగునీటి, బాత్రూంలు, చివరికి పురుగుల అన్నమే పెరుగన్నముగా పెడుతున్నారని ఆయన దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. హాస్టల్‌లోని విద్యార్థులు అడిగితే టీచర్లు మందలించి కులం పేరుతో దూషించడం ఖండించిన చిలకమర్రి నరసింహ ఈ విషయమై విద్యార్థినులతో మాట్లాడి తెలుసుకున్నాడు. విద్యార్థులందరూ మూకుమ్మడిగా మాకు ఈ హాస్టల్లో చదువుకోవడానికి కరెంటు సదుపాయం కిటికీలు సరిగ్గా లేవు స్లాబు నుండి నీరు కారుతోందని, ఆహారంలో పురుగులు వస్తున్నాయి గుడ్లు, పండ్లు, ఇవ్వడం లేదు, పైగా అడిగితే టీచర్లు కులం పేరుతో మందలిస్తున్నారని నరసింహకు కంప్లైంట్ చేయడంతో ఈ విషయం పట్ల రంగారెడ్డి జిల్లా డిఈఓతో చిలకమర్రి నరసింహ విద్యార్థుల ముందే ఫోన్లో మాట్లాడితే డిఇఓ నాలుగైదు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. విద్యార్థులు కలగజేసుకొని ఇప్పటికీ ఎన్నోసార్లు డిఇఓకి, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని చిలుక మర్రి నరసింహ ముందే డిఈఓకి ఎదురు తిరగడం జరిగింది. దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారుణంగా అధికారుల నిర్లక్ష్యం ఎలా ఉందో తెలుస్తోంది అని నరసింహ అన్నారు. కాబట్టే పాల్మాకుల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నేషనల్ హైవే బెంగళూరు జాతీయ రహదారి రోడ్డు వరకు 379 మంది విద్యార్థులు నడుచుకుంటూ వచ్చి రోడ్డును దిగ్బంధం చేసింద్రు అంటేనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత మొద్దు నిద్రలో ఉందని, విద్యార్థులకు హాస్టళ్లకు ఎలాంటి నిధులు కేటాయిస్తుంది అధికారులపై వాళ్ల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థమవుతోందన్నారు.



# జనజీవనం అతలాకుతలం



**కిన్నెరసాని ఉధృతికి నీట మునిగిన వంతెనలు**
**పలుచోట్ల తెగిపోయిన కల్వర్టులు**
**జిల్లా కేంద్రానికి నిలిచిపోయిన రాకపోకలు**
**రేగడి చెరువు వరద ప్రవాహంతో మర్కోడులో నీట మునిగిన ఇళ్లు**



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 1 నినాదం న్యూస్**
గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని కుండ పోత భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్న వాగులు, వంకలు, చెరువులు నిండు కుండను తలపిస్తున్నాయి. జల్లేరు, రాయపాడు కిన్నెరసాని, పుణ్యపువాగు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. వంతెనల పైనుండి సుమారు మూడు అడుగుల ఎత్తులో నీరు ప్రవహిస్తుండంతో రాకపోకలు పూర్తిగా సంభవిం చాయి. మర్కోడులోని రేగడిచెరువు పూర్తిగా నిండి వరద ప్రవాహం ఇళ్లల్లోకి చేరి చిన్నారులతో సహజీవనం కొనసాగిస్తున్న కుటుంబీకులు, వృద్ధులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. భారీ వరద ప్రవాహాలకు మండల కేంద్రం నుండి లక్షిపురం, పెద్ద వెంకటాపురం వెళ్లే మార్గమధ్యలో బ్రిడ్జి కుంగి రహదారి కోతకు గురైంది. ఉప్పొంగి ప్రవహిస్తున్న జల్లేరు వాగులకు చంద్రాపురం, కర్ణిగూడెం గ్రామస్తులు జలదిగ్బంధంలో చిక్కుకపోయారు. దాంతో లోతంటూ ప్రాంత ప్రజలు గృహాలకు పరిమితమయ్యారు. వరద ప్రవాహంతో పంట పొలాలు నీట మునిగి రైతులకు త్రీవనష్టాన్ని మిగిలిచ్చాయి.



## బైకిస్టును కాపాడిన పోలీసులు



**ఇల్లందు,సెప్టెంబర్1(నినాదం న్యూస్):**
ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యం లో ఆదివారం పట్టణంలోని సత్య నారాయణపురం గ్రామానికి చెందిన పాషా ఇంటికి వెళ్ళే క్రమంలో మార్గమధ్యంలో ఉన్న బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వరదలోనే దాటే ప్రయత్నం చేశాడు. దీంతో వరద ఉధృతికి బైకుతో సహా కొట్టుకుపోవడంతో వాగు ఒడ్డున చెట్టును పట్టుకొని ప్రాణాలను దక్కించుకున్నాడు. విషయం తెలుసుకున్న డిఎస్పి ఎన్ చంద్రభాను, సిఐ బత్తుల సత్యనారాయణలు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని స్థానిక ప్రజల సహకారంతో పాషాను సురక్షితంగా కాపాడారు. కాగా పాషా బైక్ వాగు లోనే కొట్టుకుపోయింది. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ..భారీగా కురు స్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులులో ఎట్టి పరిస్థితు ల్లోనూ దాటి తమ ప్రాణాలను కొల్పోవద్దనారు.

## బయటికి రావొద్దు.. అప్రమత్తంగా ఉండండి

**- ఆటో మైకు ద్వారా పోలీసుల సూచనలు**

**ఇల్లందు,సెప్టెంబర్1(నినాదం న్యూస్):**



రెండు రోజుల నుంచి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో నియోజకవర్గంలో వాగులు వంకలు ఉగ్రరూపం దాల్చాయి. కొన్ని ప్రాంతాల్లో పోటెత్తుతున్న వరదలతో.. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎలాంటి ప్రయాణాలైనా వాయిదా వేసుకోవాలని, కుండపోత వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలతో ఇల్లందు పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ ఎన్ చంద్రభాను ఆధ్వర్యంలో సీఐ బత్తుల సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఆటో మైకు ద్వారా పలు సూచనలు చేస్తున్నారు. నాలాలు, మ్యాన్ హెూల్స్ దగ్గర అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని, ట్రాన్స్‌ఫారం ఉన్న ప్రాంతాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంటు పోల్స్ దగ్గరకు వెళ్లొద్దని,నీటి కుంటలు, వాగులు, నదులు, చెరువుల దగ్గర సెల్ఫీలు,రీల్స్ చేయొద్దంటూ సూచిస్తున్నారు. అదేవిధంగా పాత బడ్డ ప్రహరి గోడలు నుండి దూరంగా ఉండాలన్నారు. పశువులను తమ ఇంటి వద్దే కట్టేసుకోవాలన్నారు. ఎస్సై సూర్యం,సిబ్బంది ఆటో మైక్ ద్వారా సూచనలను ప్రజలకు చేరవేస్తున్నారు.



## ఇల్లందు ఏరియాలో 127 శాతం బొగ్గు ఉత్పత్తి : జిఎం

**ఇల్లందు,సెప్టెంబర్1(నినాదం న్యూస్):**
ఆగస్టు నెలకు ఇల్లందు ఏరియాకు నిర్దేశించబడిన 2.59 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 3.29 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 127 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించారని జిఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఆదివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్పత్తి చేసిన 0.03 బొగ్గును బొగ్గు రైల్వే మార్గం,0.62 లక్షల టన్నులు రోడ్డు,ఆర్.సి.హెచ్.పి ద్వారా 2.18 లక్షల టన్నులు మొత్తం 2.83 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. ఆగష్టు నెలలో 1 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 14.39 లక్షల టన్నులకు గాను 16.76 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 116 శాతంతో నిలిచిందన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు,సూపర్వైజర్స్,యూనియన్ నాయకులకు,ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు,డిజియం (పర్సనల్)జివి మోహన్ రావు,సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్ పాల్గొన్నారు.

## ఓపిఎస్ కోసం ఆమరణ నిరాహార దీక్ష

**- జాకారం హెచ్ఎం షేక్ మహమ్మద్ పాషా**

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 1 నినాదం న్యూస్**



ఓపిఎస్ కోసం అవసరమైతే (ఓల్డ్ పెన్షన్ స్కీం) ఆమరణ నిరాహార దీక్ష కైనా తాను సిద్ధమని 108 రోజుల ఫలహార దీక్షాపరుడు జాకారం హెచ్ఎం షేక్ మహమూద్ పాషా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని పెన్షన్ స్కీములు తీసుకొచ్చిన, ఉద్యోగ, ఉపాధ్యాయులకు కావాల్సింది ఓన్లీ ఓపిఎస్ అని 108 రోజుల ఫలహార దీక్ష చేస్తున్న ఓపిఎస్ దీక్షాపరుడు జాకారం హెచ్ఎం షేక్ మహమూద్ పాష అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సెప్టెంబరు ఒకటి 2004వ తేదీన సిపిఎస్ పెన్షన్ స్కీం అమలు జరిగిందని అందుకే ఈరోజు పెన్షన్ విద్రోహ దినంగా జరుపుతారని ఎట్టి పరిస్థితుల్లో రాబోయే రోజుల్లో ఓల్డ్ పింఛన్ స్కీమ్ ని సాధించి తీరుతానని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కైనా పూనుకుంటానని, తాను చేస్తున్న 108 రోజుల ఫలహార దీక్ష నేటికి 63వ రోజుకు చేరుతుందని పాష తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం విషయంలో ఆడుతున్న దోబూచులాటలు ఇకనైనా కట్టిపెట్టి నిజాయితీగా, ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేసే ఓల్డ్ పెన్షన్ స్కీం వైపుగా అడుగులు వేయాలని పాష ఈ సందర్భంగా కోరారు.

## ఘనంగా కోలా రవీందర్ పుట్టినరోజు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**



కోలా రవీందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, ఆత్మీయులు, అభిమానులు పండ్లు కూరగాయలతో దండలు తయారుచేసి ఆయన మెడలో వేసి జన్మదిన వేడుకలు జరిపారు. సామాజిక సేవా కార్యకర్త ప్లాస్టిక్ రహిత సమాజం కోసం, విద్యార్థులకు ఇతను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని పాలకులను అధికారులను కోరుతూ వినతి పత్రాల అందిస్తూ నిత్య పోరాట యోధుడు కోలా రవీందర్ ముదిరాజ్ అని పలువురు కొనియాడారు. కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా నా మీద ఎంతో అభిమానంతో ప్లాస్టిక్ రహిత విప్లవానికి నాంది పలుకుతూ టపాకాయలు, కేకులు, శాలువలు లేకుండా కొందరు యువకులు నామీద అభిమానంతో పండ్లు, కూరగాయలతో నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సామాజిక సేవను గుర్తిస్తూ నా జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎవరికి ఎక్కడా జరగని విధంగా అతి సాధారణ రీతిలో కూరగాయలు పండ్లు వంటి వాటితో మాలలుగా తయారు చసి వాటిని నా మెడలో వేసి నేను చేస్తున్న సామాజిక దృక్పథాన్ని చాటి చెప్పే విధంగా జన్మదిన వేడుకలు జరిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానని వివరించారు.

## వరద ప్రాంతాల్లో పర్యటించిన డిప్యూటీ మేయర్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**



శనివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని వరద ప్రభావిత ప్రాంతాలలో ఆదివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను అన్ని శాఖల అధికారులు సమన్వయ పరుచుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అప్రమతంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్ సింగ్, ఇంజినర్ అరుణ్, సూపర్వైజర్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సేటు గారి అలుగు వరద ప్రవాహంతో**

## పాతూరు రహదారి ధ్వంసం

**- జలదిగ్బంధంలో చిక్కుకపోయిన మూడు గ్రామాలు**

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 1 నినాదం న్యూస్**
రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని పాతూరు సేటుగారి చెరువు అలుగు వర్రె వరద ప్రవాహంతో గతంలో పంచాయతీ నిధులతో తాత్కాలికంగా తూములు వేసి నిర్మించిన రహదారి వరద ప్రవాహానికి రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. కర్ణిగూడెం జల్లేరు వాగుకు హై లెవెల్ వంతెన పనులు అస్తవ్యస్తంగా ఆగిపోవడంతో చంద్రాపురం, కర్ణేగూడెం,పాతూరు గ్రామస్తులు వ్యవసాయ ఎరువులు, పనులు, నిత్యావసర సరుకుల నిమిత్తం పాతూరు రహదారి కాలిబాట వెంబడి మర్కోడు, మండల కేంద్రానికి వెళ్లాలంటే వారికి ఇదే రహదారి దిక్కు. కాని భారీ వర్షానికి రహదారి పూర్తిగా గండి పడి తెగిపోవడంతో ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకపోయి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు, పోలీస్ శాఖ వారైనా వెంటనే స్పందించి తాత్కాలికంగా రహదా రికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## గాజులరామారంలో కుటుంబం ఆత్మహత్య

**ఇద్దరు పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్న దంపతులు**
**ఆర్థిక ఇబ్బందులా? మరేదైనా కారణమా ...?**
**దర్యాప్తు చేస్తున్న జీడిమెట్ల పోలీసులు**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**
ఆర్థిక ఇబ్బందులతో తమ ఇద్దరు పిల్లలను చంపి భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పలువురు నీ కంటతడి పెట్టించిన హృదయ విదారకమైన ఈ సంఘటనపై జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జీవనోపాధి కోసం హైదరాబాద్ మహానగరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలాజీ లేఔట్‌లోని సహస్ర ఎన్క్లేవ్ అపార్ట్మెంట్ లో వెంకటేష్(40), వర్షిణి(33) దంపతులు వారి ఇద్దరి పిల్లలు రిషికాంత్(11), విహంత్ (3) తో కలిసి నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తన పిల్లలను చంపి తాము కూడా ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిచింది. విషయం నువ్వు మంచిర్యాలలో ఉన్న వెంకటేష్ తండ్రికి తాము ఆత్మహత్య



చేసుకుంటున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన మృతుడి తండ్రి వెంటనే 100 నెంబర్ కు సమాచారం అందించారు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇద్దరు పిల్లలు చంపి దంపతులు ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నదని సీఐ వివరించారు.

## ఇల్లందుపాడు చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

**- అలుగు ప్రాంతాన్ని పరిశీలించి ప్రత్యేక పూజలు**
**- లోతట్టు ప్రాంతాల పరిశీలిన**
**- అధికారులంతా అప్రమత్తంగా ఉండండి**



**ఇల్లందు,సెప్టెంబర్1(నినాదం న్యూస్):**
ఇల్లందు పాడు చెరువును ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు అలుగుపడడంతో ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. అవసరమైతే తప్పా ప్రజలు ఎవరు బయటకు రావద్దని,రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి విపత్తునైనా ఎదుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆస్తి నష్టంతో పాటు ప్రాణం నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లే రైతులు కూడా జాగ్రత్తగా ఉండాలని, మోటర్లు ఆన్ చేసేటప్పుడు తడిచేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,వైస్ చైర్మన్ జానీ పాషా,డిఎస్పి చంద్రభాను,సీఐ బత్తుల సత్యనారాయణ,కమిషనర్ యాదగిరి,స్థానిక వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, కౌన్సిలర్లు ఆజాం, నవీన్ కుమార్,కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,మున్సిపల్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన నేతలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కౌసల్య కాలనీ, దుండిగల్ మున్సిపాలిటీ కార్తికేయ నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అందుకు మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి అయితేనే తప్ప బయటకు రావద్దని సూచించారు. నాళాలు, డ్రైనేజీలు పొంగిపొర్లే అవకాశాలు ఉన్నాయని, విద్యుత్ స్తంభాలకు విద్యుత్ తీగలకు, పాడుబడ్డ భవనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్తు శాఖల అధికారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన వివరించారు.

## వైభవంగా ముత్యాలమ్మ బోనాలు



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 1 నినాదం న్యూస్**
మండల కేంద్రంలోని కొమ్ముగూడెం గ్రామస్తులు భారీ వర్షంలో సైతం ముత్యాలమ్మకు ఆదివారం నాడు బోనాలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం ఉదయం రజకులు ఇంటిముందు మామిడి, వేప తోరణాలు కట్టారు. మహిళలు ఒక్క పొద్దులతో బోనాలు, నైవేద్యం తయారుచేసిన డప్పు వాయిద్యాలు, శివశక్తుల పూనకాలతో ముత్యాలమ్మ గుడికి బోనా లు తీసుకెళ్లి సమర్పించారు. గ్రామాన్ని, పాడి పశు సంపద, పిల్లాపా పలను చల్లంగా చూడు అంటూ ముత్యాలమ్మ ను వేడుకు న్నారు. ఈ కార్యక్రమంలో వాసం శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం

**- ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టండి**
**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్)**
చేవెళ్ల నియోజకవర్గం వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నందున చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎవ్వరు దగ్గరకు వెళ్ళకూడదని తెలిపారు. అదే విధంగా చెరువులు పూర్తిగా నిండి అలుగులు పోస్తున్నందున ఎవ్వరు కూడా చెరువుల దగ్గరకు వెళ్ళకూడదు. కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు, దాటడానికి ప్రయత్నం చేయవద్దు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి. పాత ఇల్లలో నివసిస్తున్న వారు తక్షణమే ఇంటిని విడిచి సమీపంలోని ప్రభుత్వ భవనాలు, పాఠశాలలో ఆశ్రయం పొందాలి. పాత గోడల దగ్గరకు వెళ్ళవద్దు. కరంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దుని, ముఖ్యంగా చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దు. రైతులు తమ పంట పొలాలలో, చేలలో నిల్వ ఉన్న



వర్షపు నీటిని వెంటనే తొలగించుకోవాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అందుబాటులో సూచించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- తహసీల్దార్ విజయ్ కుమార్**

**కొడంగల్ సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**
రానున్న రెండు రోజులు భారీ ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కొడంగల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ బి.విజయ్ కుమార్ ఓప్రకటనలో తెలిపారు. పురాతనమైన ఇండ్లలో ఉన్నటువంటి వాళ్ళు , సురక్షితమైన ప్రదేశాల్లో ఉండడం శ్రేయస్కరమన్నారు. భారీ వర్షాలు వరదలు కారణంగా వాగులు పొంగిపొర్లే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాత విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు తాకరాదనీ, ఆయన తెలిపారు. వర్షాలు కురుస్తున్న సమయంలో చెట్లకిందకు, పాడుబడిన ఇండ్ల దగ్గరకు వెళ్ళరాదన్నారు.



**వాగు నీటి ప్రవాహం వద్ద పోలీసు భద్రత**

**మహేశ్వరం, సెప్టెంబర్ 1( నినాదం న్యూస్)**
గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అమనగల్లు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని మేడిగడ్డ తాండ. శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీల మధ్య ఉన్న కత్వా వాగు పొంగి ప్రవహిస్తున్న కత్వా వాగు ను ఎస్.ఐ వెంకటేష్ గిరిజన ప్రజలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు. గిరిజన ప్రజలు చేపల వేటకు వాగు వద్దకు వెళ్ళవద్దన్నారు. యువత రీల్స్ కోసం వాగు వద్దకు వెళ్ళొదన్నారు.వాగులు వంకలను ప్రజలు దాటే సాహసం చేయకుండా రైతులు ప్రజలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ.ఎస్.ఐ బాల్ రెడ్డి కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## ఆకేరు వాగులో సైంటిస్ట్ మృతదేహం లభ్యం

- వరద ప్రభావంలో కొట్టుకుపోయిన కారు
- తండ్రి మృతదేహం కోసం గాలింపు
- కుటుంబ సభ్యుల రోదన



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 01(నినాదం న్యూస్ ):** కారులో హైదరాబాద్ విమానాశ్రయానికి బయలుదేరిన ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గేట్ కారేపల్లి గంగారం తండాకు చెందిన తండ్రి కూతుర్లు నునవత్ మోతిలాల్ అశ్విని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెం ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అదుపుతప్పి నీటిలోకి పోయిన కారు బంధువులకు మోతిలాల్ అశ్విని తండ్రి కూతుర్లు ఫోన్ చేసి మా మెడవారికి నీరు వచ్చిందంటూ సమాచారం తెలియజేసిన అనంతరం ఫోన్లు స్విచ్ ఆఫ్ రావడం కారు కూడా కనిపించకపోవడం చకా చకాగా జరిగిపోయింది.వాట్సాప్ మెసేజ్ ల ద్వారా మరిపెడ పోలీసులకు సమాచారం తెలియగా సంఘటన జరిగిన స్థలానికి సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్సై,ఎమ్మార్వో పర్యవేక్షించి రెస్క్యూటీ సహాయంతో సైంటిస్ట్ అశ్విని మృతదేహం బాల్ని ధర్మారం కు చెందిన ఓ రైతు ఫామ్ ఆయిల్ తోటలో కొట్టికొచ్చినట్టు గుర్తించి మృతదేహాన్ని పోలీసు రిస్కు టీం సహాయంతో బయటికి తీసుకొచ్చారు. అనంతరం కార్ ఆచూకీ తెలుసుకొని తండ్రి మృతదేహం కోసం వెతుకుతున్నట్టు తెలిపారు.

## వరద పరిస్థితిని పరిశీలించిన ఎస్పీ

**-నడిగూడెం మండల కేంద్రంలో ద్విచక్ర వాహనంపై పరిశీలన**

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చూసిన**



**కోదాడ, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరద పోటెత్తింది.వరద తీవ్రతకు పట్టణం గ్రామీణ ప్రాంతాలు నీటిమయమ య్యాయి. ఈ క్రమంలోనే వరద పరిస్థితిని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ స్వయంగా నడిగూడెం మండల కేంద్రం లో ద్విచక్ర వాహనంపై పర్యటించారు. వరద తీవ్రతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని సాగర్ ఎడమ కాలువకు అనుకొని ఉన్న గ్రామాలతో పాటు , పాలేరు వాగు పరివాహక ప్రాంతాల ప్రజలు సైతం జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇబ్బందికర పరిస్థితిలో ఉంటే వెంటనే సంబంధిత స్థానిక అధికారులకు తెలియజేయాలని కోరారు. మండల అధికారులు సైతం ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

## కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :** భారీ వర్షాల నేపథ్యంలో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్న విధానాన్ని, సంబంధిత అధికారులకు వెంటదివెంట సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్న తీరును పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిని ఎవరికి తెలియజేశారు తదితర వివరాలను కంట్రోల్ రూమ్ లో ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ టైపిస్టు అహ్మద్ పాషాను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూమ్ కు సమాచారం అందిన వెంటనే సంబంధిత ప్రాంతాల అధికారులను అప్రమత్తం చేయాలని, నిరంతరం 24/7 గంటల పాటు కంట్రోల్ రూమ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసినందున పూర్తి జాగరూకతతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కాగా, వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు నెలకొంటే ప్రజలు ఏ సమయంలోనైనా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08462 - 220183 కు సమాచారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఏ.ఓ ప్రశాంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో సభ్యత్వ నమోదును పకడ్బందీగా నిర్వహించాలి

**-బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పల్నాటి కార్తీక్**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :** భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్నాటి కార్తీక్ కోరారు. సోమవారం నుంచి పార్టీ సభ్య నమోదు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అతిపెద్ద పార్టీగా, అత్యధిక సభ్యత్వం గల బీజేపీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సభ్యత్వ నమోదును పకడ్బందీగా నిర్వహించాలన్నారు. నెల రోజులపాటు కొనసాగనున్న సభ్యత్వ నమోదులో బూత్ స్థాయి కార్యకర్త నుంచి నాయకుల వరకు పాల్గొని విజయంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోనే జిల్లాను సభ్యత్వ నమోదులో ముందుంచాలని పిలుపునిచ్చారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికల సభ్యత్వాలు నమోదు

**కాటారం సెప్టెంబర్ 01 నినాదం న్యూస్ :** కాటారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు ఏర్పాటు చేసిన ప్యానెల్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించేందుకు మండలంలోని ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని నాయకులు కోరారు అలాగే మంథని నియోజకవర్గంలోనే కాటారం మండలం సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని తెలిపారుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కోదాడ కాకావికలం...

- పొంగిన వాగులు... ఇళ్లలోకి చేరిన నీరు
- వాగుల్లో కొట్టుకుపోయి ఇద్దరు వ్యక్తులు 2 గేదె లు మృతి
- ముంపు ప్రాంతాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్
- అనంతగిరి, ఖమ్మం రహదారులకు రాకపోకలు బంద్







**కోదాడ, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):** ప్రకృతి విలయ తాండవం చేసింది. కోదాడలో క్లౌడ్ బరస్ట్ అయిందా అనిపించేంత వర్షం. వాగులు వంకలు పొంగిపొర్లాయి. ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు ఆందోళనకు గురయ్యారు. రాత్రికి రాత్రే ఇండ్లలోకి నీరు చేరడంతో ఎటువైపు వెళ్లాలో తెలియక బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. పట్టణంలో శనివారం సాయంత్రం నుండి ప్రారంభమైన వర్షం ఆగకుండా భీభత్సంగా కురుస్తుండడంతో వాగులు పొంగి లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరాయి. పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీ ఆజాద్ నగర్ ఎమ్మెస్ కళాశాల వెనుక వీధి సాయిబాబా థియేటర్ వెనుక వైపు నయా నగర్ లో మదర్ తెరిసా స్కూల్ వీధి ఖమ్మం రోడ్డు లో షిరిడి సాయి నగర్ తో పాటు పాలు ప్రాంతాల్లో వరద నీరు భారీగా చేరింది జనం ఇండ్ల నుండి బయటికి రావటానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది నడుముల లోతు నీళ్లలో ప్రజలు రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ఇళ్లలోనేగడిపారు.

వరదల్లో నీళ్ళ లో చిక్కుకొని ఇద్దరు వ్యక్తులు మృతి...

కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో నీరు ఉధృతంగా రోడ్డుపై నుండి ప్రవహిస్తుండడంతో నీటి ఉధృతిని గమనించకుండా కారును నడుపుకుంటూ వచ్చిన కోదాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన రవి కుమార్ అనే వ్యక్తి కారుతో సహా వరదలు కొట్టుకొని పై మృతి చెందాడు కాగా ఇదే వార్డులో వరద నీళ్లలో మరో వ్యక్తి వెంకటేశ్వర్లు కొట్టుకుని వచ్చి మృతి చెందాడు. ఇదే ప్రాంతంలో బయట కట్టేసిన రెండు పాడి గేదలు వరద నీళ్లలో చిక్కుకొని మృతి చెందాయి. ఇళ్ళ ముందు పార్క్ చేసిన కారు ద్విచక్ర వాహనం నీళ్లలో కొట్టుకొని పోయాయి.

అనంతగిరి ఖమ్మం వైపు రాకపోకలు బంద్...

కోదాడ పట్టణం నుండి అనంతగిరి వైపుకు నయనగర్ లో రోడ్డు పైకి ఎర్రకుంట చెరువు వాగు ఉధృతంగా వస్తుండడంతో కోదాడ అనంతగిరి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి ఖమ్మం రోడ్డు లో తమర దాటిన తర్వాత వరద నీరు రోడ్డుపైకి రావడంతో ఖమ్మం వైపు వెళ్లే వాహనాలకు రాకపోకలు బంద్ అయ్యాయి.

సిబ్బందిని అప్రమత్తం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ...

వరద తాకిడి నుండి పట్టణ ప్రజలను కాపాడటానికి కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్లు సిబ్బందిని అధికారులను అప్రమత్తం చేశారు వార్డు వార్డుకు జెసిబిలను పంపించి వరదనీటికి అడ్డం గా ఉన్న డివైడర్లను కట్టలను కల్వర్టులను తొలగించి వరద నీళ్లు చేరకుండా రాత్రంతా తీవ్రంగా కృషి చేశారు 21 వ వార్డులో కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ తమ వార్డుకు తీవ్ర ఉధృతి ఉండడంతో రాత్రంతా సిబ్బందితో వార్డులో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు జెసిబి తో కొట్టుకుపోయిన వాహనాలను కాలువ నుండి బయటకు తీయించారు.

అంధకారంలో కోదాడ...

వర్ష బీభత్సవానికి కోదాడ లోని సబ్ స్టేషన్ నీటితో మునిగిపోయింది విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే ప్రయత్నాలు అధికారులు చేసినప్పటికీ పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో వెనుకకు తగ్గారు దీంతో రాత్రంతా కోదాడ అందకారంలో మునిగింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మంచినీళ్ల కోసం జనం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.

మున్సిపల్ కార్యాలయం లోకి వరద నీరు....

కోదాడ పట్టణ నడిబొడ్డున ఉన్న మున్సిపల్ కార్యాలయంలోకి వరద నీరు చేరింది పాత రికార్డుల గదిలో వరద నీరు చేయడంతో రికార్డులన్నీ నీళ్లలో మునిగిపోయాయి రహదారి కంటే ఆవరణ కంటే పాత భవనం కిందికి ఉండటం మూలంగా ఈ దుస్థితి ఏర్పడిందని అధికారులు వెల్లడించారు ముఖ్యమైన రికార్డులకు ఎటువంటి నష్టం జరగలేదని పాత రికార్డుల కాగితాలు మాత్రమే తడిచిపోయాయని వారు వెల్లడించారు.

ముంపు ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్..

కోదాడలో వర్ష బీభత్సానికి గురైన వార్డులను జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ ఆదివారం ఉదయం పరిశీలించారు వరదను అరికట్టడానికి చేపట్టవలసిన చర్యలను వరద బీభత్సవానికి ఇబ్బంది పడుతున్న ప్రజలకు చేపట్టాల్సిన పునరావాస చర్యలపై కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణకు తాసిల్దార్ సూరయ్యకు ఆదేశాలు జారీ చేశారు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ప్రాణహాని జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ కమిషనర్ రమాదేవి బిజెపి నాయకులు హనుమంతరావు పలువురు వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ..

కోదాడ నియోజకవర్గంలో వర్ష బీభత్సవం నుండి ప్రజలను కాపాడేందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి లు చరవాణిలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆర్డీవో మున్సిపల్ కమిషనర్లను అప్రమత్తం చేశారు సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు మున్సిపల్ పాలకవర్గం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్న ప్రజానీకానికి అండగా నిలవాలని కోరారు

రాత్రంతా పహారా కాల్చిన పోలీస్ యంత్రాంగం...

వర్షం కారణంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున నీరు వరదల ప్రవహిస్తుండడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది మంత్రి ఉత్తమ ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీధర్ రెడ్డి పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు పట్టణంలోని రంగా థియేటర్ వద్ద వరద బీభత్సంలో రోడ్డు దాటడానికి ఇబ్బంది పడుతున్న ప్రజలను వర్షంలో తడుస్తూ రోడ్డు దాటించారు ఇద్దరు ముగ్గురు వ్యక్తులు వరదలు కొట్టుకుపోతుండగా బయటికి తీసి కాపాడారు పొంగుతున్న వాగుల వద్ద గస్తీ నిర్వహించి రోడ్డును దాటకుండా చర్యలు చేపట్టారు వార్డులన్నీ కలియ తిరుగుతూ ఇబ్బందుల్లో ఉన్న ప్రజానీకానికి సహాయక చర్యలను అందించారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

కోదాడలోని వర్షం కారణంగా జలదిగ్బంధంలో చిక్కుకున్న ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ టిపిసిసి చీఫ్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు పరిశీలించారు. బాధితులతో మాట్లాడి సహాయక చర్యలు ముమ్మరం చేయించారు కోదాడ ఆర్డిఓ మున్సిపల్ కమిషనర్ కోదాడ పోలీస్ అధికారులతో మాట్లాడి సహాయక చర్యలు అందించారు వరద నీటికి తో ఉండడానికి ఇబ్బందిగా ఉన్న కుటుంబాలను కోదాడ బాలుర ఉన్నత పాఠశాల లేదా సి సి రెడ్డి పాఠశాలలో పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపట్టారు.

బాధితులను పరామర్శించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం...

వరద బీభత్సంతో పట్టణంలోని పలు వార్డుల్లో ఇబ్బందులు పడుతున్న ప్రజలను కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్ల యాదవ్ పరామర్శించారు వరద సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు డిమాండ్ చేశారు ఆయన వెంట కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ తదితరులు ఉన్నారు

# అష్టదిగ్బంధంలో అనంతగిరి...





- ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం
- ఇండ్లలోకి చేరిన వరద నీరు
- అనంతగిరి- కోదాడకు రాకపోకలు బంద్
- ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు వాగు
- పాలేరు వాగు పరివాహక ప్రాంతం గోండ్రియాల, చనుపల్లి, కొత్తగూడెం గ్రామాలకు పెనుముప్పు
- ప్రజలను అప్రమత్తం చేసిన పోలీస్ అధికారులు

**కోదాడ, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం అష్టదిగ్బంధమైంది. చుట్టూ వాగులు పొంగిపొర్లడంతో మండలానికి కోదాడ పట్టణానికి పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. అనంతగిరి నుండి కోదాడకు వెళ్లే రహదారి పూర్తిగా జలమయమైంది. శనివారం ఉదయం ఏడు గంటల వరకు 171.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మండల పరిధిలోని ఖానాపురం గ్రామ శివారులో గల ఐటిఐ కాలేజీ వద్ద నీరు రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇదే రహదారి గుండా గల పెట్రోల్ బంకు వద్ద సైతం రహదారిపైకి నీరు రావడంతో ప్రజలు రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. కోదాడ వెళ్లేందుకు ఎటు వెళ్లి లేకపోవడం వెంకట్రాపురం నుండి రామిరెడ్డి పాలెం మీదుగా వెళ్లడానికి కూడా వీలు లేకుండా వెంకట్రాపురం బంధం వద్ద నీరు ప్రవహిస్తుంది. అనంతగిరి నుండి శాంతినగర్ వయా కోదాడ వెళ్ళేందుకు కూడా వీలు లేదు. తమ్మర గ్రామం వద్ద కాల్వ పొంగి పొర్లడంతో రహదారిపైకి నిలు రావడంతో పూర్తిగా వాహనాలు ప్రజల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. దీంతో అనంతగిరి మండలం అష్టదిగ్బంధంగా మారింది. పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో చనుపల్లి, గొండ్రియాల, కొత్తగూడెం ,కృష్ణాపురం గ్రామాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వరద తీవ్రత పెరిగితే వెంటనే అప్రమత్తంగా ఉండాలని తమకు సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై, ఎమ్మార్వో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు వారికి చరవాణి ద్వారా తెలుపుతున్నారు. మండలంలోని వాయిల సింగారం చెరువు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో జిల్లా అధికారులు సైతం చెరువును పరిశీలించారు. చెరువు కట్టకు అనుకొని నీరు ప్రవహిస్తూ ఉన్న క్రమంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని ఖానాపురం గ్రామంలోని చాపల సైదులు ఇంటిలోకి వరద నీరు చేయడంతో వారు ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి. ఇదే గ్రామానికి చెందిన పేర బోయిన వీరయ్య పశువుల కోసం వేసిన కొట్టం పూర్తిగా కూలిపోయింది.అనంతగిరి మండలం వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాలో గుగులోతు గణేష్, గుగులోతు శివ ఇండ్లలోకి వరద నీరు చేరి సామాగ్రి మొత్తం కొట్టుకొని పోయాయి. ఇండల్లో వరద నీరు ఉండడంతో ఆ కుటుంబం ఇంటి బయట వర్షానికి తడవలసి వచ్చింది. పాలవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వరద నీరు ఇండ్లలోకి చేరింది.మాదాసు మలుసురు, వీరస్వామి, మాతంగి మాదాసు లక్ష్మి, మాదాస్ వెంకటేశ్వర్లు, ఇండ్లలో వరద నీరు చేరింది. దీంతో వారు ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి. అంతేకాకుండా ఎస్సీ కాలనీలో ఇంటి పై కప్పులు శిథిలావస్థకు చేరడంతో చాలా ఇంట్లో వర్షం దాటికి తడిసి ముద్దయ్యాయి. ఎప్పుడు కుడతాయో అని పైకప్పులు ఊడి పడేలా ఉండడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ రాత్రి కాలం వెళ్లదీశారు. కొత్త గోల్ తండా గ్రామంలో బోడ శ్రీను ఇంటిలోకి వరద నీరు చేరడంతో, వర్షపు నీటిని కుటుంబ సభ్యులు బయటకి వెల్లదీస్తే ప్రయత్నం చేస్తున్నారు. అనంతగిరి మండల కేంద్రంలో చెరువును తలపించేలా కొన్ని కాలనీలలో వర్షపు నీరు చేరడంతో మోకాళ్ళ లోతు నీటిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇలా ఆ గ్రామం ఈ గ్రామం అని కాదు ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి.

## డివిజన్లలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్



**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్ ):** నిన్న రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు 44 వ డివిజన్ శర్మ నగర్ లో కొన్ని గల్లులు జలమయంతో నిండిపోయాయి. స్థానిక కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ డివిజన్ ప్రజలు ఇక్కడ సిఆర్ఎస్ డ్రైనేజీ కూలి పోయి వర్షం వచ్చినపుడు రోడ్డు ల మీదికి ఇండ్ల లోకి వర్షం నీరు చేరుతుందని స్థానికులు తెలి పారు. ఇక్కడ ఇంతకుముందు స్మార్ట్ సిటీ ద్వారా శ్రీదేవి హాస్పిటల్ నుండి సాయి నగర్ రోడ్డు వరకు టెండరు ఐన ఆర్ సీసీ డ్రైనేజీ పనులు చేయలేదు అని కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. దానికి డిప్యూటీ మేయర్ ఈ సమస్యను వెంటనేస్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే పనులు జరిగే విధంగా కృషి చేస్తానని కార్పొరేటర్ కి అక్కడి ప్రజలకు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, కరీంనగర్ నగర ప్రజలందరూ ఈరోజు రేపు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపినందున అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప మిగతా సమయాల్లో ఇళ్లలో ఉండాలని తెలిపారు. ఈ వర్షాలకు నగరంలో లోతట్టు ప్రాంతాలకు నీళ్లు వచ్చిన, ఎక్కడైనా శిథిలా వ్యవస్థలో ఉన్న ఇల్లులు ఉంటే వెంటనే మా దృష్టికి గాని కార్పొరేటర్ దృష్టికి గాని నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి గానితీసుకు వస్తే వెంటనే సహాయాకా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది నగరపాలక సంస్థలో ఒక హెల్ప్ లైన్ డిస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. హెల్ప్ లైన్ నెంబర్. 9849906694, 0878-2237700, నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరు. భారీ వర్షాలు ఉన్నం దున నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది అందరూ అందుబాటు లో ఉండే విధంగా చూడాలని కమిషనర్ కి ఆదేశించారు.

## భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**జగిత్యాల, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అధికారులకు సూచించారు.వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు.ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు.విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## క్రైస్తవ ఉపాధ్యాయులకు సన్మానం



**జగిత్యాల, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని సిఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం నాడు టీచర్స్ సండే ను పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న క్రైస్తవ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫాస్ట్రేట్ చైర్మన్, వెస్లీ చర్చి ఆలయ గురువు జీవరత్నం మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులు మూల స్తంభాలని, దేశ నిర్మాతలు అని పేర్కొన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మహోన్నతమైనదని కొనియాడారు. ఆదర్శ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఏనలేనిదని తెలిపారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, ఆదర్శాలు సమాజానికి మార్గ నిర్దేశం చేస్తాయని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది
- రైతు రుణమాఫీ పై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- ప్రతిపక్షాల మాటలతో రైతులు ఆగం కావద్దు
- రైతులను మోసం చేసిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిది
- లిక్కర్ స్కాం లో జైలుకు వెళ్లిన కవితకు రాచ మర్యాద లా?
- మీడియా సమావేశంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :** రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతులను మోసం చేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది అని రైతు ను రుణ విముక్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కె దక్కుతుందని పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసింది శూన్యమని కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రైతులకు ప్రజలకు యువతకు మేలు చేస్తుందని నమ్మి రెండుసార్లు అధికారం కట్టబెడితే టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు ఆస్తులు కూడా పెట్టుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ రాష్ట్రంలో స్వచ్ఛమైన ప్రజా పాలన అందిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్ష నేతలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక రైతు రుణమాఫీ పై రైతులను గందరగోళానికి గురి చేస్తూ వారిని రెచ్చగొడుతున్నారని ఆయన మండిపడ్డారు. చిన్న చిన్న టెక్నికల్ సమస్యల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కానీ మాట వాస్తవమని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని ఇందులో ఎవరికి ఎలాంటి సందేహం అవసరం లేదని మీకు రుణమాఫీ కానట్లయితే స్థానిక వ్యవసాయ అధికారిని కానీ మండల అధికారిని కానీ కలిసి మీ సమస్యను వివరిస్తే పరిష్కారం లభిస్తుందని ప్రతిపక్ష నేతల మాటలు నమ్మి ఆందోళనలకు దిగితే నష్టపోయేది మీరే అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడ్డది ప్రజా ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కొరకే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెరువులను కబ్జాలు చేసి కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన నాయకుల భవనాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా కమిషన్ కూల్చి వేస్తుందని ఆయన తెలిపారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలిపారు. లిక్కర్ కుంభకోణంలో జైలుకు వెళ్లిన కల్వకుంట్ల కవిత ఏదో ఘనకార్యం చేసినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. సుమారు 160 రోజులు జైల్లో గడిపిన కవితకు రాచ మర్యాదలు చేయడం చూస్తే జాలి వేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి మాట్లాడుతూ, గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ కొత్తపల్లి ఏరియా తోపాటు పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికంగా నీరు ఇండ్ల లోకి చేరితే మాకు సమాచారం అందించాలని వారికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేశామని వారికి నివాసం తో పాటు భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తామని ఎవరు అధైర్య పడద్దని మీకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్ దిడ్డి రాము ఎలగందుల శ్రీహరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఇల్లంతకుంట మండలాధ్యక్షుడు ఇంగిలే రామారావు వీణవంక మండలాధ్యక్షుడు ఎండి సాహెబ్ హుస్సేన్ జిల్లా ఎస్టీ సెల్ నాయకులు మానుపాటి సూర్య నియోజకవర్గ యూత్ నాయకులు మహమ్మద్ సజ్జు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపిరెడ్డి వంగా రామకృష్ణ ముద్దమల్ల రవి ఎండి సలీం కమలాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రవీందర్ గౌడ్ పాతకాల అనిల్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి బోనాలపండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జక్కుల



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడి లో శ్రీశ్రీశ్రీపోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మ వారికి బోనం సమర్పించిన స్థానిక కార్పొరేటర్ జక్కుల దంపతులు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల పోచమ్మ తల్లి ని వేడుకుంటూ కాజీపేట పట్టణ ప్రజలు, 62వ డివిజన్ సోమిడి ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఎల్లవేళలా పోచమ్మ తల్లి దయ ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం పోచమ్మతల్లి బోనాల పండుగకు విచ్చేసిన భక్తులకు పోచమ్మ తల్లి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## షష్టి పూర్తి, పుట్టినరోజు వేడుకకు హాజరైన కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16 వ డివిజన్ పరిధిలోని కీర్తి నగర్ కాలనీ లోని జి బి సి ఫంక్షన్ హాల్ లో జరిగిన గుండ్లపల్లి జయలక్ష్మి, కనకరాజు షష్టి పూర్తి కార్యక్రమమునకు, వారి మనవరాలు శాన్వి ప్రియ పుట్టినరోజు వేడుకకు హాజరై పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కానుకను అందచేసిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్.ఈ కార్ర్యమంలో బి ఆర్ యస్ నాయకులు మెండు కమలాకర్, బైరి వెంకన్న, కొండ రాధ తదితరులు పాల్గొన్నారు.

## లో తట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కమిషనర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):** జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఆదివారం వరంగల్ నగరంలోని బి ఆర్ నగర్, బృందావన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్, పద్మా నగర్,సాయి గణేష్ కాలనీ,ఎస్ ఆర్ నగర్, తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో లో తట్టు ప్రాంతాలను పరిశీలించి అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతూ ఏలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ, వరంగల్ నగర ప్రజలందరికీ నా నమస్కారం



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):** గత మూడు రోజులుగా రాష్టం వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రజలను కోరారు. భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. అందువలన ప్రజలు, రైతులు అత్యవసరం అయితేనే ఇంటి నుండి బయటకు రావాలని,విద్యుత్ స్తంభాలు తాకరాదని, చెట్ల కింద, శిధిలా భవనాల కిందలో తట్టు ప్రాంతాలలో ఉండకూడదని, అత్యవసర సమయాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇస్తే అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపడతారని, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎదైనా ఇబ్బందులు ఉంటే నా డైలీ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి కాల్ చేస్తే నా వ్యక్తిగత సహాయక సిబ్బంది మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయక చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందజేత



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 ( నినాదం న్యూస్) :** చెస్ పోటీలలో యువత నైపుణ్యం సాధించాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 9, 11, 15 బాల బాలికలకు నిర్వహించిన చెస్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. చదరంగం విద్యార్థులలో మేధాశక్తిని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, శ్రీధర్, లింగారెడ్డి, మేడ సాయికుమార్, జానయ్య, బిక్షం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలతో చెరువులు,వాగులలో ప్రవాహం ఎక్కువగా వున్నందున ప్రజలు అప్రమత్తంగా వుండాలని అవసరం ఐతే తప్ప బయటకి రావద్దని, రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా వుండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్ అన్నారు . ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో చిట్యాల మండలం నైన్ పాక, భూపాలపల్లి మండలం మొర%శీ%చపల్లిలో భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, సిఐ మల్లేశ్ లతో కలిసి మొరంచ వాగు వరదను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తు%శీ%దున విద్యుత్తు స్తంభాలు, వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని అన్నారు. భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉందని, వాటి వద్దకి ఎవరు వెళ్లవద్దన్నారు. గోదావరి, మానేరు నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు ప్రజలు, మత్స్యకారులు, ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదన్నారు. వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు నది దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. విపత్కర పరిస్థితిలో ప్రజలకు సేవల%శీ%చడానికి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఎటువంటి సహాయం కావాలన్నా డయల్ 100కి లేదా స్థానిక పోలీస్ అధికారులకి ఫోన్ చేయాలని అదనపు ఎస్పీ సూచించారు.

### భారీ వర్షాల నేపథ్యంలో

## నేడు మండల పరిధిలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు

- తొర్రూరు తహసిల్దార్ బి.వినోద్‌కుమార్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):** తొర్రూరు మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అందరి శ్రేయస్సు దృష్ట్యా విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకూడదనే సదుద్దేశంతో నేడు (అనగా) సెప్టెంబర్ 2 సోమవారం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొర్రూరు మండలంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు తొర్రూరు తహసిల్దార్ బి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూరు మండల పరిధిలోని గ్రామాల అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటికే కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరికి ఏదైనా ఇబ్బందులు కలిగితే 7995074803 నెంబర్ను సంప్రదించవచ్చని తెలిపారు. తొర్రూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రైతుల పొలాల దగ్గరకు వెళ్లినప్పుడు వాగులు, వంకలు దాటకూడదని వరద ఉధృతంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామంలోని అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని తహసిల్దార్ ఆదేశించారు.

## వరద సహాయక చర్యలు ముమ్మరం చేశాం

- నేడు మంత్రి ఉత్తమ్ వరద ప్రాంతాల సందర్శనకు రాక
- కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల



**కోదాడ, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా ఏర్పడిన వరద బీభత్సాన్ని అడ్డుకునేందుకు అన్ని రకాలుగా సహాయక చర్యలను ముమ్మరం చేశామని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమాదేవితో కలిసి ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిన్న రాత్రి 7 గంటల నుండి పట్టణంలో పలు వార్డులతోపాటు ప్రధాన రహదారిపై వరదనీటి ఉధృతిని తగ్గించేందుకు మున్సిపల్ సిబ్బంది పోలీస్ యంత్రాంగం రాత్రి నిద్రాహారాలు మాని సహాయక చర్యలకు తీవ్రంగా కృషి చేశామన్నారు. వరద నీరు ఇళ్లలోకి రాకుండా జెసిబిలు అన్నింటిని సమకూర్చి డివైడర్లను వరద నీరు వెళ్లకుండా అడ్డుకునే కట్టలను తొలగించి నీరు సాఫీగా వెళ్లేందుకు కృషి చేశామన్నారు. వరద కారణంగా ఎంత చెప్తున్నా వినకుండా ఇద్దరు వ్యక్తులు నీటిలో పడి చనిపోవడం ఎంతో బాధాకరం అన్నారు. ప్రజలందరూ అత్యవసరమైతే తప్పఇంటి నుంచి బయటకు రావద్దు అన్నారు. వరద బాధితులకు పునరావాసం కోసం పట్టణంలో టిటిడి కళ్యాణమండపం, గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్, బాలుర ఉన్నత పాఠశాల సిసి రెడ్డి పాఠశాలలో పునరావాసం కేంద్రాలుగా సిద్ధం చేశామని ఆహారం అన్ని సౌకర్యాలు కల్పించామని ఎవరికి ఇబ్బంది ఉన్నా కేంద్రాలకు రావచ్చు అని పిలుపునిచ్చారు. అక్రమ కట్టడాల వల్లే వరద బీభత్సం జరిగిందని ప్రభుత్వ భూములను, వాగులను, వంకలను, చెరువులను కాపాడేందుకు కొడ్రా ను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రేపు సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదయం 8 గంటలకు కోదాడలో ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించేందుకు హాజరవుతున్నట్లు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకుప రిస్థితిని అదుపులోకి తెచ్చామని ప్రజలకు పూర్తిగా అండగా ఉంటామని ఆమె వెల్లడించారు. అత్యవసర సమయంలో తన నంబర్ గాని హెల్ప్ లైన్ నెంబర్ గాని సంప్రదించాలని కోరారు......

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైంది



**చౌటుప్పల్ సెప్టెంబర్ 1(నినాదం న్యూస్ ):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని త్రినిటీ విద్య సంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవమును ముందస్తుగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కుటుంబాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కానుగుల నరసింహ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మండల విద్య అధికారి నాగ వర్ధన్ రెడ్డి, త్రినిటీ విద్య సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,గాంధీ గ్లోబల్ ట్రస్ట్ యానల ప్రభాకర్ మున్సిపల్ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,సంయుక్తంగా నూట డెబ్బై యెనిమిది మంది త్రినిటీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి కానుగు నరసింహ మాట్లాడుతూ,జాతి నిర్మాణంలో మొట్టమొదటి ముఖ్య పాత్ర ఉపాధ్యాయులదే అని,ఈ ఉపాధ్యాయులను సన్మానించటమే నాకు గర్వ కారణమని,మనం సంస్కారవంతమైన, భావి భవిత పౌరులను నిర్మిస్తున్నామని అందుకు మనం అందరం గర్వించాలని కోరుతున్నానని అన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైంది. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఎనలేనిది. నవ సమాజ నిర్మాణానికి గురువులే వారధులు.. అలాంటి గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలన్నారు కార్యక్రమంలో డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, ఉపాధ్యాయుల విలువలను గుర్తు చేస్తూ ఉపాధ్యాయుడు అంటే విద్యార్థులను జ్ఞానసీలులు,ఉన్నత స్థాయి లో నిలుపు వారు ,రాముడిలా శౌర్యవంతులుగా తీర్చి దిద్దలని,ఆ దిశలో మనం అందరం పని చేద్దామని కోరుకున్నారు.

## నిలిచిన బస్సులు... ఇబ్బంది పడ్డ ప్రయాణికులు

-కోదాడ బస్టాండులో బస్సుల కోసం పడిగాపులు

-బస్సులు ఉండి వెళ్ళలేని పరిస్థితి

-రహదారుల వెంట వరద తీవ్రత కారణం



**కోదాడ, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):** బస్సులు ఉండి కూడా ప్రయాణాలు చేయలేని పరిస్థితి. వరద తీవ్రత పెరిగి రహదారుల పై నుండి ప్రవహిస్తూ ఉండడంతో బస్సులను ఎక్కడకక్కడ అధికారులు నిలిపివేశారు. కోదాడ బస్టాండ్లో సైతం నిలిపివేయడంతో శనివారం ప్రయాణికులు గంటలకు కొద్ది వేచి చూస్తున్నారు. కోదాడ తెలంగాణ సరిహద్దు నల్లబండగూడెం గ్రామ పరిధిలో ఉన్న చెరువుకు గండిపడడంతో జాతీయ రహదారిపై వరద నీరు విస్తృతంగా ప్రవహిస్తుంది దీంతో కోదాడ నుంచి విజయవాడ వెళ్లేందుకు రాకపోకలను నిలిపివేశారు. దీంతో అధికారులు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లేందుకు బస్సులను నిలిపివేశారు. పాలేరు వాగు ఉదృతంగా ప్రవహించి ఉండడంతో కోదాడ నుండి ఖమ్మం జిల్లాకు వెళ్లే బస్సులను సైతం అధికారులు నిలిపివేశారు. దీంతో విజయవాడ, ఖమ్మం వెళ్లే ప్రయాణికులు బస్సులు సిద్ధంగా లేకపోవడంతో గంటల కొద్దీ బస్టాండ్ ఆవరణలో పడిగాపులు కాస్తున్నారు. వరద తీవ్రత తగ్గితేనే బస్సులను రూట్లలో పంపించడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

## జల దిగ్బంధంలో కూచిపూడి



**కోదాడ, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):** కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామం శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి జలదిగ్బంధమైంది.అంతరగంగా వాగు పొంగి పోర్లడంతో రాక పోకలు నిలిచిపోవడమే కాక ఒక స్కూల్ బస్సు, రెండు లారీలు, డోజర్ వరద ఉదృతికి కొట్టుకుపోగా ఎలాంటి ప్రాణ నష్టం మాత్రం జరగలేదు. సుమారు రాత్రి 8 గంటల ప్రాంతంలో ఒకే సారి వరద ప్రవాహం పెరిగి పరిసర ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రాణ భయంతో బయటకు పరుగులు తీయగా గ్రామస్థుల సహకారంతో పంచాయతీ కార్యదర్శి బృందంతో వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చారు. వందల ఎకరాలు నీట మునిగి వందల మోటార్లు కొట్టుకుపోవడమే కాక ట్రాన్స్ఫార్మర్లు, విధ్యుత్ స్థంబాలు, గేదెలు, మేకలు,కోళ్లు దుకాణం సముదాయాలు, గడ్డి వాములు కొట్టుకుపోయి సుమారు 500క్వింటాల్ల బియ్యం, 1000 పై చిలుకు దాన్యం బస్తాలు నీట మునిగి కంటికి కనిపించని ఆర్థిక నష్టం జరిగింది. గ్రామంలోని చాలా ఇళ్ళు జల దిగ్బంధంలోనే ఉన్నాయి. ఈ సందర్భంగా గ్రామ పరిస్థితిని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ తన బృందంతో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి భాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి సత్వరమే ప్రజలకు న్యాయం చేయాలనీ, గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## హుజూర్ నగర్‌లో మంత్రి పర్యటన

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 01(నినాదం న్యూస్ ):** నేడు కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల్లో భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించనున్నారు. మొదట గా కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం మండలం లోని కాగిత రామచంద్రాపురం దగ్గర కాల్వకు గండి పడిన ప్రదేశం, కోదాడ పట్టణంలో దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటిస్తారు. చిలుకూరు మండలం, నారాయణపురం చెరువు గండిపడిన ప్రదేశం పరిశీలనచేస్తారు. ఆ తర్వాత హుజూర్ నగర్ పట్టణంలో దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలిస్తారు. మఠంపల్లి మండలం, చౌటపల్లి చెరువుకు గండిపడిన ప్రదేశం పరిశీలన చేస్తారు. మఠంపల్లి మండల కేంద్రంలో దెబ్బతిన్న ప్రాంతాల ను, చెన్నాయిపాలెం

## భారీ వర్షాలతో జమ్మికుంట వీణవంక మధ్య తెగిన రోడ్డు

### -కరీంనగర్ జమ్మికుంటకు రాకపోకలు బంద్



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వీణవంక మండలం నర్సింగాపూర్ జమ్మికుంట మధ్యలో రోడ్డు పై వరద నీరు ప్రవహిస్తూ రోడ్డు తెగిపోగా రాకపోకలు నిలిచిపోయాయి. కరీంనగర్ నుండి వయా వీణవంక ద్వారా జమ్మికుంటకు ప్రయాణం చేసే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా జమ్మికుంటకు చేరుకోవాలని అధికారులు సూచించారు. వీణవంక నర్సింగాపూర్ గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు వద్ద వరద ఉధృతికి రహదారి తెగి పోయిందని ఈ దారి గుండా ప్రస్తుతానికి రాకపోకలు బందు అయినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ ప్రయాణాలను కొనసాగించాలని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పింగిలి ప్రశాంత్ రెడ్డిని పరామర్శించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన పింగిలి జగన్మోహన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి. హైదరాబాద్ ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి, తండ్రి అయినా జగన్ మోహన్ రెడ్డి ఇటీవల మృతిచెందగా ఉదయ్ నందన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి హఠాత్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని నిండు నూరేళ్లు జీవించాల్సి న వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఆయన అన్నారు. భౌతికంగా మన మధ్య అతను లేకున్నప్పటికీ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్ల ఉదయ్ నందన్ రెడ్డి తెలిపారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి కుమారులైన ప్రశాంత్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రదీప్ రెడ్డి లను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### -కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల, సెప్టెంబర్ 01(నినాదం న్యూస్):** సెప్టెంబర్ రెండవ వ తేదీ (సోమవారం) కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లా లో భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగద్దనే ఉద్దేశంతో పాటు జిల్లా యంత్రాంగం అంతా సహాయక చర్యలలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని, వచ్చే సోమవారం ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు

## శివ కేశవ కళా బృందానికి ప్రశంసా పత్రాలు

### -ప్రతిభ కనబరిచిన కళాకారులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరీంనగర్లో నిర్వహించిన 37వ వార్షికోత్సవం సందర్భంగా తమ ప్రతిభను చాటిన ఆబాది జమ్మికుంటకు చెందిన కళాకారులను అభినందించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు. ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పదిహేను వందల మంది కళాకారులలో పాల్గొని కళా ప్రతిభని ప్రదర్శించిన స్థానిక కళాకారులకు ఆయన ప్రశంసా పత్రాలతో పాటు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు ఆబాది జమ్మికుంట అని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో మీరు ఈ రంగంలో మరింత ప్రతిభను చాటి గిన్నిస్ బుక్ రికార్డులను సైతం బద్దలు కొట్టాలని వారిని అభినందిస్తూ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దెయ్యాల శ్రీనివాస్ తో పాటు కళాకారులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు బంద్

- పాఠశాలలు తెరిస్తే కఠిన చర్యలు తప్పవు
- మండల విద్యాధికారి శ్రీనివాస్

**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు నేడు సెలవు ప్రకటించింది. భారీ వర్షాలతో రహదారులు తెగిపోవడం తో పాటు వాహన సౌకర్యం ఉండకపోవడం పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆలోచించి సెలవు ప్రకటించిందని మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన సెలవును ధిక్కరించి ఎవరైనా పాఠశాలలను నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని కొంతమంది ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కక్కుర్తి పడి విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.

# ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

- అధికారుల సూచనల మేరకు ప్రజలు సహకరించాలి
- రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు
- అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు బయటికి రాకపోవడం మంచిది
- ప్రభుత్వం అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష
- రిజర్వాయర్ల సామర్థ్యాన్ని బట్టి దిగువకు నీటిని విడుదల చేస్తాం
- పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి



**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్ ):**
జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నేడు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మున్సిపల్ కమిషనర్, ఇతర ఉన్నత అధికారులు, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు పలువురు ముఖ్య నేతలతో కలిసి లోయర్ మా డ్యాం రిజర్వాయర్ ను సందర్శించడం జరిగింది.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,రాష్ట్రంలో భారీ వర్షాలు కూరుస్తున్నాయి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి అధికారులు ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు.గత కొంత కాలంగా చెరువులు, కుంటలు నిండలేదని ఆందోళన పడుతున్న నేపథ్యంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు , చెరువులు, కుంటలు నిండుతున్నాయి మరో రెండు రోజులు పాటు వర్షాలు ఉన్నాయి జిల్లాలో పునరావాస కేంద్రాలకు తరలించెంత ఇళ్లలో నుండి ప్రజలను ఖాళీ చేసే పరిస్థితి ఎక్కడ లేదు ప్రాణ నష్టం ఎక్కడ లేదు కోహెడ్ ముల్కనూరు ఇళ్ళంతకుంట మండలంలో తదితర ప్రాంతాల్లో రోడ్ల మీద నుండి వరద పోవడం వల్ల రవాణా అగిపోయింది.ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో మొదలైంది.. ఎల్ఎండి లో 24 టీఎంసీ లకు ప్రస్తుతం 14 టిఎంసిల ఉన్నాయిమిడ్ మానేరు కు మోయ తుమ్మెద వాగు , మూల వాగు నుండి వరద వస్తుంది.ఎల్లంపల్లి నుండి రోజువారీగా ఇప్పటికే నీటి విడుదల జరుగుతుంది.మిడ్ మానేరు ,లోయర్ మానేరు , రంగ నాయక సాగర్ ,మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు ప్రాజెక్ట్ లో నింపుకునే విధంగా వర్షాలు పడ్డాయి..అటు కిందికి కోదాడ వరకు నీళ్ళు అందించవచ్చు కరీంనగర్ తో పాటు ఇతర మున్సిపాలిటీ లలో ఎక్కడ లోతట్టు ప్రాంతాల్లో నీళ్ళు ఇళ్లల్లోకి వచ్చిన పరిస్థితి ఎక్కడ లేదు..అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం.హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా అక్కడ అధికారులతో మాట్లాడను ఎక్కడ ఇబ్బంధి లేదు హిమాయత్ సాగర్,ఉస్మాన్ సాగర్ ప్రాజెక్టు లలో లెవెల్స్ నిండే పరిస్థితి ఉంది.కాళేశ్వరం లో టెక్నికల్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారమే నీటి నిల్వ కొనసాగుతుంది ఎల్లంపల్లి నుండి ప్రతి చుక్క ఉపయోగించుకునే విధంగా ప్రాజెక్ట్ లలో పంపిస్తాం.శ్రీరామ్ సాగర్ లో ప్రస్తుతం 64 టిఎంసి ల ఉన్నాయి..పూర్తి స్థాయి నిండగానే వరద కాలువ ద్వారా నీళ్ళు విడుదల జరుగుతుంది.ఎప్పటి కప్పుడు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు లో తమ్మడి హట్టి నుండి గుండెకాయ లాంటి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు నీళ్లు తీసుకొచ్చేది..ఆ నీరు మిడ్ మానేరు ,రంగ నాయక సాగర్,మల్లన్న సాగర్,కొండ పోచమ్మ సాగర్ లకు తీసుకుపోయేది..ఇప్పుడు నీరు కిందికి వృథాగా పోతున్నాయి రాబోయే కాలంలో వ్యవసాయం ఇబ్బందులు ఉండవు..ప్రతిపక్షాలు వ్యవసాయానికి ఇబ్బందులు ఉండదద్దని కోరుకోవాలి సిద్దిపేట హనుమకొండ దారిలో కూడా వరద పోతుంది.ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన ప్రజలు సహకరించాలన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో 16వ వార్డు

- మురికి కాలువలు లేక ఇండ్ల లోకి వరద నీరు
- ఆందోళనలో ఎస్టీ కాలనీ ప్రజలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 16 వ వార్డు ఎస్టి కాలనీలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఎస్టీ కాలనీలో మురికి కాలువలు లేక వరద నీరు మొత్తం ఇళ్లలోకి చేరుతుందని కాలనీవాసులు ఆదివారం ఆందోళన చెందారు. వర్షపు నీరు ఇండ్లలోకి చేరడంతో వారంతా రోడ్లపైకి వచ్చారు. ఓ వైపు మురికి నీరు మరో వైపు భారీ వర్షంతో కాలనీ ప్రజలు అవస్థలు పడ్డారు. జమ్మికుంట పట్టణ నడిబొడ్డున పాత మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఎస్టీ కాలనీ అభివృద్ధికి నోచుకోక పోవడం ఆశ్చర్యకరంగా ఉంది. గత పది సంవత్సరాలుగా జమ్మికుంటలో ఉన్న ఏ వార్డులో చూసిన గుంతల మయమైన రోడ్లు అసంపూర్తి కాలువలు దర్శనమిస్తాయి. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా జమ్మికుంట మున్సిపాలిటీ లోని అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఉంది. సమస్య వచ్చినప్పుడు స్పందిస్తారు తప్ప పర్మినెంట్ పరిష్కారం చూపించడంలో అధికారులు పాలకవర్గం విఫలమయ్యారు. ఇప్పుడు కురుస్తున్న వర్షాలు మరో రెండు రోజుల కురిస్తే ఈ కాలనీ వాసుల పరిస్థితి ఏమిటని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అభివృద్ధి పేరుతో లక్షల రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ అవి ఎక్కడ పోతున్నాయో అర్థం కాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లోతట్టు ప్రాంతాలను సందర్శించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని కాలనీవాసులు హెచ్చరించారు.

## ప్రభుత్వాలు మారిన తలరాత మారని హౌసింగ్ బోర్డు కాలనీ

- భయం గుప్పిట్లో కాలనీ ప్రజలు
- కాలనీని కంటికి రెప్పలా కాపాడుతున్న కౌన్సిలర్ నరేష్ గౌడ్
- భారీ వర్షాలతో ఇండ్ల లోకి నీరు
- హౌసింగ్ బోర్డ్ కాలనీని సందర్శించిన ఎమ్మార్వో రమేష్ బాబు



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతూ అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని లోతట్టు ప్రాంతాలు నీట మునగగా ఉదయం 3 గంటల నుండి ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ కాలనీ వాసులను అలర్ట్ చేస్తూ వారికి అండగా నిలబడ్డారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు పడితే హౌసింగ్ బోర్డ్ కాలనీ మునిగిపోవడం కాయం. గత ప్రభుత్వ హయాంలో రెండు సార్లు వరదల్లో హౌసింగ్ బోర్డ్ కాలనీ మునిగిపోయిన ఏ ఒక్కరోజు కూడా అప్పటి ప్రభుత్వం స్పందించి కాలనీని మునగకుండా కాపాడలేక పోయారు. వర్షాకాలం వచ్చిందంటే హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవించాల్సి వస్తుంది. ఎన్నిసార్లు అధికారుల చుట్టూ జరిగిన నాయకుల చుట్టూ తిరిగిన కాలనీ సమస్యలు పట్టించుకోని పరిష్కారం చూపలేదని కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ ఆవేదన చెందారు. వరద కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు విన్నవించి న ఎవరు స్పందించలేదని ఆయన ఎన్నిసార్లు విన్నవించి న ఎవరు స్పందించలేదని ఆయన ఆవేదన చెందారు. ఆదివారం హౌసింగ్ బోర్డు కాలనీ సందర్శించిన జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు కాలనీ వాసులకు ధైర్యం చెప్పారు. భారీ వర్షాలతో ఇండ్ల%ఎ%లోకి నీరు చేరితే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని లేనట్లయితే తన నెంబర్ కు ఫోన్ చేసిన తక్షణ సహాయం అందిస్తామని ఆయన ప్రజలకు సూచించారు. 24 గంటలు అధికారులు మీకు అందుబాటులో ఉంటారని ఏ సమస్య వచ్చిన ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని ప్రజలు అధైర్య పడకుండా ఉండాలని ఆయన తెలిపారు. ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీలైనంతవరకు ఇంటి నుండి బయటకు రాకుండా ఉండడం ఉత్తమం అని తెలిపారు. సహాయక చర్యలు అందించడానికి ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఎవరికి ఏ సమస్య వచ్చినా తమకు సమాచారం అందించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ తెలిపారు. ఆదివారం మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన హౌసింగ్ బోర్డ్ కాలనీని సందర్శించారు.

## పోచమ్మ దేవాలయంలో చైర్‌పర్సన్ పూజలు


**జగిత్యాల,సెప్టెంబర్1(నినాదం న్యూస్):**
జగిత్యాల పురాణిపేట శ్రీ లోకమాత గాజుల పోచమ్మ తల్లి దేవాలయ 62వ వార్షికోత్సవం లో భాగంగా ఆదివారం కుంకుమ అర్చన, అన్నదాన కార్యక్రమాని చైర్ పర్సన్ అడువాలా జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా లక్కీ డిప్ ద్వారా గెలిచిన భక్తులకు అమ్మవారీ శేష వస్త్రాలు, అంద చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు చైర్ పర్సన్ సన్మానించి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.చైర్ పర్సన్ మాట్లాడుతూ శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆశీస్సులతో జగిత్యాల పట్టణ ప్రజలు అందరు శుభిక్షముగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ములస్థం లలిత మునిందర్, ఆలయ కమిటి



అధ్యక్షులు గాజుల రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## భారీ వర్షంలోను కొనసాగుతున్న నిత్య అన్నదానం

- అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అమోఘం
- దాతల సహాయంతో నిరుపేదల కడుపు నింపడమే మా లక్ష్యం
- అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి) లో సుమారు 18 నెలలుగా నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఎంతో మంది పేద ప్రజల కడుపు నింపుతున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అమోఘం. సుమారు 18 నెలల క్రితం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మొదలుపెట్టిన నిత్య అన్నదానం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. దాతల సహకారంతో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ప్రతిరోజు ఉదయం 11 గంటలకు శివాలయంలో సుమారు వంద నుండి 150 మంది పేదలకు నిత్యాన్నదానం చేయడం జరుగుతుంది. వర్షాకాలంలోనూ అన్నదానం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 11 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యం కాకుండా అన్నదానం అది కూడా రుచికరమైన సన్నబియ్యంతో భోజనం అందించడం ఒక గొప్ప విషయం. దాతలు సహకరించిన సమయానికి అన్ని ఏర్పాట్లు చేసి ఏ కష్టం అనుకోకుండా సేవ చేయడం గొప్ప విషయమని స్థానికులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులను కొనియాడుతున్నారు. కేవలం సేవ చేయడమే లక్ష్యంగా అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వించదగ్గ విషయం. ప్రతిరోజు దాతల సహకారంతో నాణ్యమైన భోజనాన్ని నిరుపేదలకు అందిస్తూ ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.

## జలమయమైన పలు ప్రాంతాలను పరిశీలించిన సుడా చైర్మన్

### -అలకాపురిలోని పలు రహదారుల్లో మురికి కాలువలు లేక ఎక్కడికక్కడ నిలిచిన నీళ్లు

### -త్వరలో మురికి కాలువ నిర్మాణం చేపడుతాం : సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):**
వర్షాలకు నగరంలో నీళ్ళు నిలిచిపోయిన పలు ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు.అలకాపురి రోడ్డు నెంబర్ నాలుగు అయిదు ప్రాంతాలకు పై ప్రాంతం నుండి వర్షం నీళ్ళు రావడం వల్ల మురికి కాలువలు లేక ఎక్కడికక్కడ రహదారులపై నీళ్ళు నిలిచి పోతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. నలభై ఫిట్ల సిసి రోడ్డు వరకు మురికి కాలువలో కలిపే విధంగా సుడా నుండి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.లక్ష్మీనగర్ లోని ఆమీర్ నగర్ లో దెబ్బ తిన్న మురికి కాలువ వల్ల నీళ్ళు బయటకు వెళ్ళుట లేదని త్వరలో మురికి కాలువ నిర్మాణానికి అధికారులతో మాట్లాడి పూర్తి చేయిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా ఏఈ రమేష్,నాయకులు శ్రవణ్ నాయక్,అబ్దుల్ రెహమాన్,గడప అజయ్,గంగుల దిలీప్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెతుకు కాంతయ్య,ఆమెర్,లింగంపల్లి లక్ష్మణ్,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో గూడు చెదిరింది

### -కన్నీరు మున్నీరు అవుతున్న బాధితులు



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):**
వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా భారీ వర్షాలు కురవడంతో జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల శాంతినగర్ కాలనీలో నివాసముంటున్న మ్యాకమల్ల సాంబయ్య ఇల్లు నేలమట్టమయింది. రేక్కాడితేగాని డొక్కనిండని నిరుపేద కుటుంబానికి చెందిన మ్యాకమల్ల సాంబయ్య కూలి నాలి చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం నుండి ఎడతేరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. మడిపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎగిరి సదానందం సంఘటన స్థలానికి చేరుకొని కూలిపోయిన ఇంటిని పరిశీలించి బాధ్యతున్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వపరంగా సహాయం అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## పరిపాలన దక్షత కలిగిన విజినరి నాయకుడు చంద్రబాబు

### -టీడీపీ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్ ):**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ 1995 సంవత్సరం సెప్టెంబర్ 1వ తేదీన మొదటిసారిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటితో విజయవంతంగా 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ మాజీ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తదాంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమల్లోకి తెచ్చి తనదైన శైలిలో పరిపాలన దక్షతను చూపినాడు విజినరి నాయకుడు చంద్రబాబు అన్నారు తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ సాయికి చేర్చిన నాయకుడు అన్నారు. నేడు మన పిల్లలువిదేశాలలో ఉండి మంచి ఉద్యోగాలు చేస్తున్నారంటే దానికి కారణం నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అలుపెరుగని యోధుడు, ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను ఉన్న అంటూ, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలతో మామేకమై ఉండే మహా నాయకుడు అని అన్నారు.రాష్ట్రాలకు తెలుగుదేశం పార్టీ ఆవశ్యకత అవసరం ఉందని తెలియజేశారు.ఆయన నిండు నూరేళ్లు, ప్రజా సేవలో ఉండాలని కోరుకున్నారు.



# నిజాయితీ సంతతి.... పెరగాలి

- ప్రజా ఉద్యమాలు తగ్గిపోతున్నాయి
- కళ్లముందు జరుగుతున్న అవినీతిని ప్రశ్నించండి
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ నిజాయితీ అధికారుల సత్కారం
- మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ, ఆకునూరి మురళి, ఆర్పీ పట్నాయక్

హైదరాబాద్, (నినాదం న్యూస్):

*తెలుగు రాష్ట్రాలలో గత పద్నాలుగు సంవత్సరాలుగా సమాజంలో అవినీతి రహిత సమాజంగా పనిచేస్తున్న యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ప్రభుత్వ శాఖలలో పనిచేసిన, పనిచేస్తున్న నిజాయితీ అధికారుల ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అదివారం హైదరాబాద్ బేగంపేట హరితప్లాజాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అధ్యక్షత వహించగా సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, చంచల్ గూడ జైలు సూపరింటెంటెంట్ శివకుమార్, మాజీ ఎమ్మెల్యే బక్కిని నర్సింహులు హాజరయ్యారు.*

**మాజీ సిబిఐ జెడీ లక్ష్మీనారాయణ ప్రసంగం...**



వాళ్ల అమ్మనాన్నలు, గురువుల సత్కారం. రాజకీయాలు బాగుపడితే సమాజం బాగుపడుతోంది. ఎన్నికల సంస్కరణ, రాజకీయ సంస్కరణలు తీసుకురావాలి. అప్పుడే అవినీతి నిర్మూలించ వచ్చు. రాజకీయ ప్రక్షాళన కావాలి, ప్రజల ఆలోచన విధానం మార్చాలి. అధికారి ప్రవర్తన ఏలా ఉందో ప్రజలు చెప్పాలి. టెక్నాలజీని ఉపయోగించి బయటికి రావాలి. ప్రజా ఉద్యమాలను తీసుకొచ్చే వ్యక్తులు తగ్గిపోతున్నారు. ఉద్యోగుల ఎంపికలో రాజకీయ పైరవీలకు తావివ్వకుండా పారదర్శకంగా జరగాలి. నిజాయితీ అధికారులు మీ మీ పరిధిలో గొప్ప ప్రయత్నం చేశారు. నిజాయితీ అధికారుల సంతతి పెరగాలి. నిజాయితీ అనేది స్కూల్, ఇల్లు, దేవాలయంలో పెరగాలి.

**ఆకునూరి మురళి ప్రసంగం...**



సమాజంలో అవినీతి జరుగుతుందని ప్రతి ఒక్కరి అంటుంటారు. కాని కళ్లముందు జరుగుతున్న అవినీతిని ప్రశ్నించడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. ముందుగా కనబడిన అవినీతిని ప్రశ్నించండి. మంచిగా పనిచేస్తే రివార్డు ఇవ్వండి, తప్పు చేస్తే శిక్షించండి.

ప్రభుత్వాలు ప్రతి సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండాలి. మనకు తెలిసిన సమాచారం చెప్పడానికి వెనకడుగు వేద్దాం. మనకెందుకులే అనుకుంటారు. ఆ ఆలోచన మానుకొండి. ఇప్పుడు దేశాన్ని మార్చడానికి 60సంవత్సరాలు యువకులు ముందుకు రావాలన్నారు. సమాజంలో మార్పు వచ్చే ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు కూడా చేయాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

**ఆర్పీ పట్నాయక్. సంగీత దర్శకుడు...**



గతంలో ఒకసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహించారు. మళ్లీ ఇప్పుడు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో ఎక్కడ నిజాయితీ పరులు ఉన్నారో వెతకడం కూడా చాలా కష్టమైన పని, ఎందుకంటే చాలా మంది తప్పులు చేస్తూనే, నిజాయితీగా ఉన్నట్టు నటిస్తారు. ప్రభుత్వాలు ఇచ్చే అవార్డులలో చాలా మంది అవార్డు తీసుకుంటారు, కొన్ని రోజులకే లంచం తీసుకుంటే పట్టుబడిన సంధర్భాలు ఉన్నాయి.. మీ అందరిని వెతకడం కోసం మా సంస్థ పెద్ద ప్రయోగమే చేసినట్లు తెలుస్తోంది.. ఇప్పటి సమాజంలో నిజాయితీగా గుర్తింపు తగ్గిపోతుంది. ఆ గుర్తింపు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఇవ్వడం చాలా గర్వకారణం.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం సాగుతూ ఉండాలి..

**శివకుమార్. చంచల్‌గూడ జైలు సూపరింటెంటెంట్...** నిజాయితీ పరులు ఆత్మీయ సత్కారం మంచి కార్యక్రమం. మంచి సమాజం ఏర్పడాలంటే మంచి వ్యక్తులు కావాలి.. మంచి వ్యక్తులకు గుర్తింపు ఉండాలి.. ఆ గుర్తింపు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఇస్తోంది. సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఆలోచించే విధంగా, వినూత్నంగా ఉన్నాయి.. సత్కారం పొందిన అధికారులందరిని నా ధన్యవాదాలు..



**రాజేంద్ర పల్నాటి. ఫౌండర్. యూత్ ఫర్ యాంటీ కరప్షన్..**

సమాజంలో ఒక మంచి మార్పు కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఎప్పుడు ముందే ఉంటుంది. గతంలో నిజాయితీగా పనిచేసిన రాజకీయనాయకులను, నిజాయితీగా గ్రామ అభివృద్ధికి కోసం పనిచేసిన సర్పంచులను సత్కరించాం. నిజాయితీకి గుర్తింపు ఇచ్చినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ఆలోచనతో సంస్థ ముందుకు నడుస్తోంది.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత మూడు, నాలుగు నెలల నుంచి నీతిగా, నిజాయితీగా పనిచేసిన అధికారుల వివరాలను సేకరించాం వారిని ఆత్మీయ సత్కారం పేరుతో సన్మానించాం. అధికారులుగా పనిచేసిన వారు, ఇప్పటికి పనిచేస్తున్నవారిని మొత్తం 16మందిని ఎంపిక చేశామన్నారు. నిజాయితీ అధికారులు, నాయకులు, సర్పంచుల కార్యక్రమం ప్రతి సంవత్సరం కొనసాగుతోంది..



**16మంది నిజాయితీ అధికారులకు సత్కారం..**

తెలంగాణ అగ్రికల్చర్ మాజీ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రవీణ్ రావు, జస్వంత్ కుమార్ అర్ అండ్ బి చీఫ్, ఎ. నాగేంద్ర రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, డా. రామకిషన్ సూపరిండెంట్ జనరల్ ఆసుపత్రి మహబూబ్ నగర్, బుట్ల కరుణ అగ్రికల్చర్ ఏఓ, అమ్రేష్ కుమార్ రిటైర్ట్ ఏడీఏ, వై. శ్రీనివాస్ రావు, రిటైర్డ్ అసిస్టెంట్ సర్జన్ వెటర్నరీ డిపార్ట్ మెంట్, అశోక్ ఎడీఈ ఎలక్ట్రిసిటీ, జివిఎస్ ప్రసాద్ సెక్షన్ ఆఫీసర్ వినియోగదారుల పోరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. స్రవంతి, డా. స్నిగ్ధ, లక్ష్మీకళ, మీడియా కార్యదర్శి జయరాం, కొమటి రమేష్ బాబు, కొన్నె దేవేందర్, జి. హరిప్రకాశ్, వరికుప్పల గంగాధర్, బత్తిని రాజేశ్, చింతల రమేశ్, ఎం. విక్రమ్, సిహెచ్ ప్రేమ్, కొక్కుల ప్రశాంత్, సూర రాజేందర్, నాగేంద్ర, నియామత్ బాషా, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యానికి దివ్యౌషధం కరివేపాకు

అవని



సాధారణంగా కూరల్లో సువాసన కోసం కరివేపాకును వేస్తారు. కానీ ఈ కరివేపాకును తినేవాళ్లు చాలా తక్కువగా ఉంటారు. చాలామంది కూరలో కరివేపాకు కనిపించగానే తినకుండా పక్కకు పెడుతారు. ఎక్కువ మంది ఇలా కరివేపాకును తీసిపారేస్తారు కాబట్టే.. ఎవరినైనా లెక్కచేయకపోతే 'నన్ను కూరలో కరివేపాకులా తీసిపారేస్తున్నారు' అంటూ వాపోతారు. కానీ కరివేపాకును పారవేయద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే దానిలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. పలు సమస్యలకు అది దివ్యౌషధంగా పనిచేస్తుంది. మరి కరివేపాకుతో కలిగే ఆ ఆరోగ్య ప్రయోజనాలేమిటో ఒకసారి పరిశీలిద్దాం..

**ప్రయోజనాలు..** కరివేపాకుకు జీర్ణశక్తిని పెంచే లక్షణం ఉన్నది. అందుకే ఆహారంలో తరచూ కరివేపాకు వాడటంవల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకు శరీరానికి అవసరమైన విటమిన్ ఎ, సి లను సరఫరా చేస్తుంది. రక్తంలో కొలెస్టరాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల కరివేపాకును తరచూ తీసుకుకోవడం ద్వారా బరువు పెరిగే ప్రమాదం నుంచి కూడా బయటపడవచ్చు. కరివేపాకులో ఉన్న ఔషధ గుణాలు రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంతో కూడా తోడ్పడుతాయి. కరివేపాకుల్లో ఉండే ఫైబర్ ఇన్సులిన్‌ను ప్రభావితం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. అంతేకాదు కరివేపాకు మలబద్ధకం సమస్యను కూడా తొలగిస్తుంది. కరివేపాకులో మెదడుతోపాటు నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తోడ్పడే పదార్థాలు చాలా ఉంటాయి. కరివేపాకుతోపాటు దాని నూనె కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ బయాటిక్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది అనేక ఇన్ఫెక్షన్లను నివారించడంలో తోడ్పడుతుంది. కరివేపాకు చర్మానికి కూడా మేలు చేస్తుంది. కరివేపాకులను నీటిలో ఉడకబెట్టి ఆ నీటితో స్నానం చేస్తే ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుంచి పరిష్కారం లభిస్తుంది.

## షుగర్ పేషెంట్‌లు కార్న్‌ఫ్లేక్స్ తినొద్దా..



ఈ మధ్యకాలంలో షుగర్, బీపీ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారినపడే వారి సంఖ్య విపరీతంగా పెరుగుతున్నది. ఒకసారి మధుమేహం వస్తే ఇక దాని నుంచి పూర్తిగా బయటపడటం అసాధ్యం. కానీ కొన్ని ప్రత్యేకమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం ద్వారా వ్యాధిని అదుపులో పెట్టుకోవచ్చు. డయాబెటిస్ బారినపడిన చాలామంది రకరకాల ఆహారపు అలవాట్లతో షుగర్ స్థాయిలను అదుపులో పెట్టుకునే ప్రయత్నం చేస్తుంటారు. ముఖ్యంగా మిల్లెట్స్ షుగర్ నియంత్రణకు బాగా పనిచేస్తాయి. మధుమేహులు తియ్యని ఆహార పదార్థాల జోలికి అస్సలు వెళ్లరు. అదేవిధంగా రైస్‌ను కూడా ఒక్కపూటకే పరిమితం చేస్తారు. మిల్లెట్స్ డయాబెటిస్ నియంత్రణలో కీలకం కాబట్టి ఎక్కువగా చిరుధాన్యాలతో చేసిన వంటకాలు, రొట్టెలనే తింటుంటారు. జొన్న, సజ్జ, మక్కజొన్న, రాగులు, ఊదలు, కొర్రలు, అవిసెలు, అరికలు వంటి ధాన్యాలతో తయారు చేసిన వంటకాలనే ఎక్కువగా తీసుకుంటారు. అయితే మక్కజొన్న సంబంధిత ఉత్పత్తే అయినా కార్న్ ఫ్లేక్స్ జోలికి వెళ్లరు. ఎందుకంటే అవి షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరమట. అందుకే మధుమేహులు తినకూడని ఆహారపదార్థాల్లో కార్న్ ఫ్లేక్స్ కూడా ఒకటిగా మారిపోయింది. కార్న్‌ఫ్లేక్స్ చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వాటిని చూడగానే ఎవరికైనా వెంటనే తినాలనే కోరిక కలుగుతుంది. కానీ డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఏ మాత్రం పనికిరావు. వాటిలో గ్లైసిమిక్ ఇండెక్స్ (జీఐ) ఎక్కువగా ఉంటుంది. గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను తిన్న వెంటనే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు బాగా పెరుగుతాయి. తరచూ గ్లూకోజ్ స్థాయిలు పెరిగితే ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి మధుమేహులు కార్న్ ఫ్లేక్స్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిది.





NINADAM MARKET

## ఆగస్టులో జీఎస్టీ వసూళ్లు 1.75 లక్షల కోట్లు




దిల్లీ: దేశంలో గత నెలకు సంబంధించిన వస్తు, సేవల పన్ను వసూళ్ల వివరాలను కేంద్రం వెల్లడించింది. ఆగస్టు మాసానికి రూ.1.75 లక్షల కోట్లు వసూళ్లు జరిగినట్లు పేర్కొంది. గతేడాది ఇదే నెలలో రూ.1.59 లక్షల కోట్ల వసూళ్లు నమోదవ్వగా.. అప్పటితో పోలిస్తే ఈసారి 10 శాతం మేర పెరగడం గమనార్హం. జులై మాసంలో రూ.1.82లక్షల కోట్ల మేర జీఎస్టీ వసూళ్లు వచ్చాయని తెలిపింది. గూగుల్, యాపిల్‌కు షాకిచ్చిన జియో.. క్లౌడ్ స్టోరేజీ ధరలు తగ్గేనా? ఆగస్టులో దేశీయ వ్యాపార కార్యకలాపాల ద్వారా స్థూల జీఎస్‌టీ వసూళ్లు 9.2శాతం పెరిగి రూ.1.25 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతుల ద్వారా జీఎస్‌టీ ఆదాయం 12.1శాతం మేర పెరగడంతో రూ.49,976 కోట్లకు చేరింది. ఆగస్టులో రూ.24,460 కోట్ల విలువైన రీఫండ్‌లు జారీ అయ్యాయనీ.. గతేడాదితో పోలిస్తే ఇది 38 శాతం పెరుగుదల నమోదైనట్లు పేర్కొంది.

## పని వేళల్లో కాఫీ కోసం బయటకు వెళ్లొద్దు..



గంటల కొద్దీ ఆఫీసులో విరామం లేకుండా పనిచేస్తుంటారు ఉద్యోగులు.. మధ్యలో రిలాక్స్ కోసం కాఫీ తాగాలనిపిస్తుంది. ఆఫీసులో సదుపాయం ఉంటే సరే.. లేకపోతే దగ్గర్లో ఏదైనా షాపు ఉంటే వెళ్లి కాఫీ తాగొస్తాం. దీంతో సమయం వృథా అవుతుంటుంది. ఈ విషయాన్ని గమనించిన ఓ కంపెనీ బాస్.. వర్కింగ్ సమయంలో బయటకు వెళు న్న ఉద్యోగులను ఆఫీసుకే పరిమితం చేయాలని భావించారు. దాని కోసం కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. ఆస్ట్రేలియాకు చెందిన మినరల్ రిసోర్సర్ కంపెనీ ఎండీ క్రిస్ ఎలిసన్.. సంస్థలోని ఉద్యోగులుకు కొత్త రూల్స్ సూచించారు. ఇకపై ఉద్యోగులు పని సమయంలో కాఫీ కోసం బయటకు వెళ్లవద్దని అందులో పేర్కొన్నారు. ఉద్యోగులు కాఫీ కోసం బయటకు వెళ్లడం లేదా ఇంటి నుంచే పని చేయడం వల్ల కంపెనీ ఉత్పాదకత దెబ్బతింటోందని ఎలిసన్ భావించారు. తమ సంస్థలో ఉద్యోగులకు మెరుగైన సదుపాయాలు అందించాలని నిర్ణయించారు. కంపెనీల్లో సైకాలజిస్టులు, రెస్టరంట్, జిమ్.. ఇలా అనేక సౌకర్యాలు కల్పించారు. దీంతో ఉద్యోగులు ఆఫీసు విడిచి బయటకు వెళ్లకుండా ఉంటారని ఆయన నమ్మకం. కొవిడ్ సమయంలో వచ్చిన రిమోట్ వర్క్ సంస్కృతికి గతేడాదిలోనే ఎలిసన్ స్వస్తి పిలికారు. ఇప్పటికీ వర్క్ ఫ్రమ్ హొమ్ అమలు చేస్తున్న కొన్ని సంస్థలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆ సంస్కృతిని వీడాలని కోరారు. కొన్ని కంపెనీలు పని గంటలు తగ్గించడాన్ని కూడా విమర్శించారు. వారానికి మూడు రోజులు పనిచేసి.. ఐదు రోజుల జీతం తీసుకుంటున్న వాళ్లు పరిశ్రమలకు భారంగా మారుతున్నారన్నారు.

## రూ.10,000 కోట్ల రుణాల విక్రయంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్!

HDFC BANK

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.10,000 కోట్ల(1.2 బి. డాలర్లు) విలువైన రుణాలను విక్రయించే ప్రణాళికలో ఉంది. ఇందు కోసం అరుదుగా ఉపయోగించే పాస్-త్రూ సర్టిఫికెట్ల జారీ మార్గాన్ని ఎంచుకోనుందని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల వార్తా పత్రిక ఒకటి తన కథనంలో పేర్కొంది. పాస్-త్రూ సర్టిఫికెట్ల జారీ నిమిత్తం ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎమ్‌సీ, నిప్పన్ లైఫ్ ఇండియా అసెట్ మేనేజ్‌మెంట్, ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ వంటి స్థానిక అసెట్ మేనేజర్లతో బ్యాంక్ చర్చల్లో ఉన్నట్లు తెలుస్తోంది. గత పదేళ్ల కాలంలో బ్యాంక్ ఈ మార్గాన్ని(పాస్ త్రూ) అనుసరించకపోవడం గమనార్హమని ఆ వర్గాలు పేర్కొన్నాయి. బ్యాంకు ఇచ్చిన కార్ల రుణాల ఆధారంగా జారీ అయ్యే ఈ సర్టిఫికెట్లను వచ్చే కొద్ది వారాల్లో దశలవారీగా జారీ చేయొచ్చని.. ఇన్వెస్టర్లకు 8.3-8.5 శాతం వడ్డీ రేటును ఆఫర్ చేసే అవకాశం ఉందని తెలిపింది. రుణ-డిపాజిట్ల నిష్పత్తిని మెరుగుపరచుకోవాలన్న ఆర్‌బీఐ ఒత్తిడి నేపథ్యంలో బ్యాంక్ తన రిటైల్ రుణ పోర్ట్‌ఫోలియోను తగ్గించుకునే పనిలో ఉంది. మార్చి చివరకు బ్యాంకు రుణ, డిపాజిట్ల నిష్పత్తి 104 శాతంగా ఉండగా.. ఇది అంతక్రితం మూడు ఆర్థిక సంవత్సరాల్లోని 85-88 శాతంతో పోలిస్తే అధికమని ఇక్రా తన నివేదికలో పేర్కొంది.

### ఈపీఎఫ్ఓకు కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి

ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్) అంటే ఉద్యోగులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈపీఎఫ్ఓ మన జీతంలోని కొంత సొమ్ముతో పాటు యజమాని నుంచి సమాన వాటాను తీసుకుని పొదుపు చేస్తుంది. ముఖ్యంగా ఉద్యోగులకు రిటైర్‌మెంట్ సమయంలో ఆర్థిక భద్రతను కల్పించడంలో ఈపీఎఫ్ఓ చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా ఈపీఎఫ్ఓ చెల్లింపులు నెలవారీగా ఉంటాయి. అయితే ఈ చెల్లింపుల విషయాలు ఉద్యోగులకు పెద్దగా తెలియదు. ఏదైనా అవసరం వచ్చి చూసుకున్న సమయంలో చెల్లింపులు నెలవారీ జరగలేదని ఈపీఎఫ్ఓ సబ్‌స్క్రైబర్లు షాక్‌కు గురవుతూ ఉంటారు. అయితే చెల్లింపుల విషయాన్ని కచ్చితంగా సభ్యులకు ఈపీఎఫ్ఓ తెలియజేయాల్సిందేనని సంబంధిత మంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈపీఎఫ్ఓకు వచ్చిన ఆదేశాల గురించి వివరాలను తెలుసుకుందాం. ఈపీఎఫ్ఓ సభ్యులకు తమ మినహాయింపుల గురించి ఎప్పటికప్పుడు తెలియజేయడానికి ఒక యంత్రాంగాన్ని అభివృద్ధి చేసి అమలు చేయాలని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవియా ఇటీవ ఈపీఎఫ్ఓను ఆదేశించారు . ఈ చర్య యజమానులతో పాటు ఉద్యోగుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంతో పాటు ఈపీఎఫ్ తగ్గింపుల్లో పారదర్శకతను తీసుకువస్తుందని పేర్కొన్నారు. ఈపీఎఫ్ఓ ??అధికారులతో ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు సూచనలు చేశారు. మంత్రి సూచనలను పాటించాలని ఈపీఎఫ్ఓను ఆదేశించినట్లు ఆ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఉద్యోగులకు వారి జీతాల నుంచి చేసే పీఎఫ్ తగ్గింపుల గురించి ఎప్పటికప్పుడు తెలియజేయడానికి సమర్థవంతమైన, సమయానుకూల డిజిటల్ యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని ఈపీఎఫ్ఓ ??అధికారులను ఆయన ఆదేశించారు. యజమానులు, ఉద్యోగుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంతో పాటు పారదర్శకతను పెంచాలని సూచించారు. భారతదేశంలో ప్రావిడెంట్ ఫండ్ వ్యవస్థకు సంబంధించిన మొత్తం సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఈ చర్యలు కీలకమని పేర్కొన్నారు.

### బ్యాంకింగ్ మోసాలకు చెక్..

ఇటీవల కాలంలో పెరిగిన టెక్నాలజీ బ్యాంకింగ్ రంగంలో కీలక మార్పులను తీసుకొచ్చింది. ముఖ్యంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో నగదు డిపాజిట్, విత్ డ్రాతో పాటు నగదు బదిలీ సేవలు కూడా చాలా సౌకర్యంగా మారాయి. అయితే మంచి ఉన్న చోటే చెడు ఉంటుందన్న చందాన ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగించి చేసే మోసాల సంఖ్య కూడా పెరిగిపోయింది. ముఖ్యంగా ఫేక్ కాల్స్ ద్వారా కేటుగాళ్లు బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును మాయం చేస్తున్నారు. కాల్ చేసే నంబర్లు కూడా బ్యాంకుల అధికారిక నెంబర్లు అనేలా భ్రమ పెడుతూ మోసగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేలా భారత ప్రభుత్వం కీలక చర్యలను తీసుకుంటుంది. త్వరలో బ్యాంకులకు 160తో ప్రారంభమయ్యే కొత్త 10 అంకెల ఫోన్ నంబర్ సిరీస్‌ను అందించనుంది. 160 సిరీస్ నెంబర్‌తో ఫోన్స్ వస్తే అవి కచ్చితంగా బ్యాంకుల నుంచి అధికారికంగా వచ్చే ఫోన్స్ కింద భావించవచ్చు. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరాలను తెలుసుకుందాం. డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ అధికారిక సంస్థల నుంచి కాల్స్‌ను సులభంగా గుర్తించవచ్చు. ఈ ప్రకటన మేలోనే వెలువడినా తాజాగా ఈ నెంబర్ కోసం ప్రభుత్వం చర్యలను తీసుకుంటుంది. ప్రభుత్వం, రెగ్యులేటర్లు అయాచిత కాల్స్‌కు అధిక జరిమానాలు విధించే అవకాశం ఉంది. భవిష్యత్తులో, ఈ నంబరింగ్ వ్యవస్థలో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు, వివిధ టెలికాం ప్రొవైడర్లు రానున్నారు. అదనంగా స్పామ్ కాల్లను తగ్గించడానికి ప్రభుత్వం ఇతర చర్యలు తీసుకుంటోంది.

## భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర



చమురు మార్కెటింగ్ కంపెనీలు 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను పెంచుతున్నట్లు ప్రకటించాయి. సవరించిన ధరల ప్రకారం నేటి నుంచి రూ.39 పెరిగింది.

పెంపుతో ఇప్పుడు ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ రూ.1691.50కి అందుబాటులోకి రానుంది. అయితే 14 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో చమురు కంపెనీలు ఎలాంటి మార్పు చేయకపోవడం కొంత ఊరటనిచ్చే అంశం. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల పెంపు తర్వాత కొత్త రేట్లు కూడా వెలువడ్డాయి. ఢిల్లీలో ధర రూ.39 పెరిగింది,.. కొత్త రేట్ల ప్రకారం నేటి నుంచి కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.39 పెరిగింది. ఆ తర్వాత ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1691.50కి చేరింది.

ముంబై-కోల్‌కతాలో ధర ఎంత?...ఇండియన్ ఆయిల్ కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం.. వాణిజ్య సిలిండర్ల ధరల పెరుగుదల సెప్టెంబర్ 1వ తేదీ నుండి అమలులోకి వచ్చింది. ఆ తర్వాత ముంబైలో 19 కిలోల సిలిండర్ ధర రూ.1644కి చేరింది. గతంలో ముంబైలో వాణిజ్య సిలిండర్ ధర 1605 రూపాయలు. కోల్‌కతాలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1764.50 నుంచి రూ.1802.50కి పెరిగింది. చెన్నైలో ఈ సిలిండర్ ఇప్పుడు రూ. 1855కి అందుబాటులో ఉంటుంది. ఇంతకుముందు దీని ధర రూ.1817. హైదరాబాద్ మహానగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 1935 రూపాయలుగా నమోదు అయింది.

ఆగస్టులో కూడా పెరుగుదల... అంతకుముందు ఆగస్టులో కూడా ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచారు. ఆ సమయంలో 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ. 8.50 పెరిగింది. ఆ తర్వాత ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1652.50కి పెరిగింది. జూలైలో తగ్గిన ధరలు... అయితే, రెండు నెలల క్రితం జూలై 1వ తేదీన చమురు కంపెనీలు ఎల్‌పిజి ధరలను తగ్గించాయి. దీంతో ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.30 తగ్గింది. ఆ సమయంలో ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర 1646 రూపాయలుగా ఉంది. కోల్‌కతాలో రూ.1756, చెన్నైలో రూ.1809.50, ముంబైలో రూ.1598గా మారింది.

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పు లేదు

కొన్ని నెలలుగా ఆయిల్ కంపెనీలు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయడం లేదు. ప్రస్తుతం ఢిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803గా ఉంది. అయితే ఉజ్వల లబ్ధిదారులకు మాత్రం రూ.603కే ఇది లభిస్తుంది. ముంబయిలో ఈ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.802.50బీ చెన్నైలో రూ.818.50బీ హైదరాబాద్?లో రూ.855బీ విశాఖపట్నంలో రూ.812గా ధర ఉంది.

## అంధకారం... రాత్రి వేళ ఆ దారిలో భయం

- బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ దారిలో నెలకొన్న సమస్య విద్యుత్ దీపాలను కమ్మేసిన కోనోకార్పస్ చెట్లు
- అటువైపే మందుబాబుల అడ్డా



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 01 (నినాదం) న్యూస్:**
పెద్దపల్లి బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వెళ్లాలంటే ప్రయాణికులు భయపడుమన్నారు. ఈ దారిలోడివైడర్ల మధ్యలో నాటిన మొక్కలు వృక్షాలుగా పెరిగాయి.ఎలక్ట్రికల్ పోల్స్ కంటే ఎత్తుగా పెరిగి విద్యుత్ దీపాల వెలుతురును కమ్మేయడంతో స్టేషన్ రోడ్ చీకటిగా మారింది.రాత్రి 10:30 గంటల తర్వాత ప్రభుత్వ ఐటిఐ ప్రహరీ గోడపై మందు బాబులు దర్జాగా కూర్చొని గంజాయి,మద్యం మత్తులో ఉంటున్నారని సమాచారం. పట్టణంలోని బస్టాండ్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇళ్లలో రాత్రి వేళల్లో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి .ఇతర రాష్ట్రాల నుండి గుర్తుతెలియని దొంగలు రైల్లో ప్రయాణిస్తూ ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్నారు. సీసీ కెమెరాల కంటపడకుండా చీకటి ప్రదేశమైన బస్టాండ్ నుండి తిరిగి రైలు ద్వారా వెళ్లే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు 15 మంది మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా మారిన వాటిపై మున్సిపల్ అధికారుల దృష్టి సాధించడంలేదు. డివైడర్ల మధ్యలో పూల మొక్కల స్థానంలో ప్రజల ప్రాణాలకు హాని కలిగించే కోనోకార్పస్ చెట్లను పెంచడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం




**మంథని సెప్టెంబర్ 1( నినాదం న్యూస్):**
మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో వాసవి క్లబ్, వనితా వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కే సీ గుప్తా జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు దొంతుల రామలింగేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వనితా వాసవి క్లబ్ అధ్యక్షులు ఇల్లందుల మౌనిక, లయన్స్ క్లబ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అక్రమ నిర్మాణాలు తొలగింపు



**మంథని సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):**
మంథని పట్టణం లో రోడ్డు ప్రక్కన ఉన్న అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. ఆదివారం ఉదయం మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని బస్టాండ్ ఏరియా నుండి శ్రీపాద చౌరస్తా వరకు రోడ్డు ప్రక్కన స్థలాన్ని ఆక్రమించి ఉన్న ఫ్లెక్సీలు, నేమ్స్ బోర్డ్, హోటల్, ఫ్రూట్ షాప్ ల ముందు నిర్మించిన పందిళ్లను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ మాట్లాడుతూ రోడ్డు ప్రక్కన ఇష్ట రాజ్యంగా పందిళ్ళు కట్టడాలు చేయడం తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తొలగించినట్టు చెప్పారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ముత్తారం ఎస్సై గోపతి నరేష్.**



**మంథని సెప్టెంబర్ 1( నినాదం న్యూస్):**
భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 48 గంటల్లో పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందని ముత్తారం ఎస్సై గోపతి నరేష్ అన్నారు. మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల మాత్రమే బయటకు రావాలన్నారు. మరో 48 గంటల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున శిథిలావస్థలో ఉన్న ఇండ్లును గుర్తించి ఇంట్లో వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే డయల్ 100 కాల్ చేయవలెనని ప్రజలకు తెలియజేశారు. కానిస్టేబుల్ అశోక్, హోంగార్డు గోపాల్, ఓడేడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో మృతి

**మంథని సెప్టెంబర్ 1( నినాదం న్యూస్):**



ముత్తారం మండల కేంద్రానికి చెందిన మామిడి శ్రీలత (40) అనే మహిళ డెంగ్యూ తో జ్వరం తో శనివారం రాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ప్రకారం... గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధ పడుతున్న శ్రీలత ఇటీవల గోదావరిఖనిలో వైద్యం చేయించుకుంది. జ్వరం అదే స్థాయిలో ఉండగా, కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి చూపించుకుంది. అయి నా కూడా జ్వరం అలాగే ఉండటంతో శుక్రవారం హన్మకొండలోని ఓ ప్రైవేట్లో చేర్పించారు. చికిత్స పొందుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయ్యిందని, ఇన్ఫెక్షన్ తీవ్రము కావడంతో శనివారం రాత్రి 11గంటల సమయం లో పరిస్థితి విషమించి మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. మృతురాలికి ఒక కొడుకు, కూతుర ఉన్నారు.

# పోటెత్తిన వరద... భయాందోళనలో నడిగూడెం ప్రజలు

- నాగార్జున సాగర్ కాలువకు గండి
- పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న అధికారులు
- ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచన



**కోదాడ, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):**
నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ 133 కిలో మీటర్ కాగిత రామచంద్రాపురం, 135 కిలో మీటర్ నాయకన్ గూడెం వద్ద రెండు చోట్ల ఆదివారం మధ్యాహ్నం గండి ఏర్పడింది. సాగర్ కాలువ 50 ఏళ్ల చరిత్ర లో తొలిసారి ఈ ప్రాంతంలో గండి పడటంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తొలుత మండలంలోని చాకిరాల ప్రాంతంలో గండి పడతదని అంచనా వేసిన అధికారులు ఆ ప్రదేశానికి ఎవరు వెళ్లకుండా పోలీస్ పహారా ను ఏర్పాటు చేశారు. ప్రమాదం సంభవిస్తదని భావించిన ప్రదేశానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ద్విచక్ర వాహనంపై వెళ్లి సందర్శించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ప్రమాదం పట్ల పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు. ఉదయం నుంచి క్రమంగా కాలువలో నీటి ప్రవాహం పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కేఆర్సీ పురం 133 కిలో మీటర్ రాయి ఈటి బ్రిడ్జ్ (చిలకల వంతెన) ప్రాంతంలో కట్ట కోతకు గురవడంతో ఒక్క సారి గా నీరు పంటపొలాల్లోకి చేరింది. మట్టి కోతకు గురై గండి క్రమంగా పెరుగుతుండటంతో నీటి ప్రవాహం వందల ఎకరాల పంట పొలాలను ముంచుతూ గ్రామంలో ని కాకి చెరువు కట్ట వరకు చేరటం, మరో పక్క ఎస్సీ కాలనీకి తాకింది. స్థానిక తహసీల్దార్ వసిమళ్ల సరిత, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్ లు ముందస్తు చర్యల్లో భాగంగా వరద ప్రభావ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలను స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాలోకి తరలించేందుకు చర్యలు చేపట్టారు. కాగా నీటి ప్రవాహం దిగువన గల చిలకల వంతెన కింది నుంచి పాలేరు వాగు వైపుకు ప్రవాహం మళ్లింది. దీంతో వరద ప్రభావ ప్రాంత ప్రజలు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ క్రమంలోనే కూసుమంచి మండలం నాయకన్ గూడెం సమీపంలో గల రంగుల వంతెన 135 కిలో మీటర్ వద్ద మరో గండి పడటంతో కాలువ లోని నీటి ప్రవాహం ఒక్కసారిగా సుమారు 20 అడుగుల కిందికి చేరుకుంది. ప్రాంతం నుండి నీరు రంగుల వంతెన కింది నుంచి పొలాలను ముంచుకుంటూ పాలేరు వాగులోకి ప్రవహించింది. దీంతో కేఆర్సీ పురం గ్రామ శివారు ఖమ్మం జిల్లా సరిహద్దు అయినా నేల బ్రిడ్జ్ వద్ద నీరు సుమారు 20 మీటర్ల ముందుకు రావడంతో రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాలువలో నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతుండటంతో అటువైపుగా ప్రజలు ఎవరూ వెళ్లకుండా వుండేలా అధికారులు స్పెషల్ బ్రాంచ్ పోలీసులను రప్పించి బందోబస్తు నిర్వహించారు. గండి ప్రాంతాలను జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఎన్నెస్పీ ఎస్ ఈ రమేష్ గౌడ్, డివిజన్ -3 డీఈలు రామకృష్ణ, రఘు, మునగాల సర్కిల్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ వసిమళ్ల సరిత, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్, ఎంపీఓ లు విజయకుమారి, ఇరిగేషన్ ఏఈలు, పంచాయతీ రాజ్ సిబ్బంది పరిస్థితి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**తప్పిన పెను ప్రమాదం..**
గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సాగర్ కాలువలోని నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడం మూలంగా గ్రామ శివారు, ప్రధాన వంతెనకు సమీపంలో నీరు కట్టపై నుంచి ప్రవహించింది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. మొదట ప్రవహించిన ప్రాంతంలో గండిపడి వంటే గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ పూర్తిగా నీట మునిగిపోయేవి. కానీ గండి ఈటి బ్రిడ్జ సమీపంలో గండి పడంటం పక్కనే వరద వెళ్లేందుకు బ్రిడ్జ వుండటంతో నీటి ప్రవాహం గ్రామ వైపు రాలేదు. ప్రవాహం కొనసాగుతుండటంతో శివారు ఇళ్ల వరకు నీరు వచ్చి చేరింది. నీటి ప్రవాహం పాలేరు ఏటి వైపునకు మళ్లడంతో ఏటి పరివాహక ప్రాంతాలైన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని సీత్లతండా, మండడి నర్సయ్య గూడెం, మద్ది వారి గూడెం, మంగళితండా, ఈశ్వర మాదారం, రాజుపేట గ్రామాలకు నీరు చేరింది. రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం ఉదయం నాగార్జున సాగర్ ఎడమ కాలువ గండి పడ్డ ప్రదేశాన్ని సందర్శించనున్నారు.

## మున్సిపల్ భూములలో ఆగని అక్రమ కట్టడాలు

**మంథని సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలోని మున్సిపల్ భూములలో అక్రమ కట్టడాలు కడుతున్నారని మున్సిపల్ అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కట్టడాలపై పలువురు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని ఫిర్యాదు లను ' మామలుగా' తీసుకుంటున్నారని దీని వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే హైదరాబాద్ తరహాలో మంథని పట్టణంలో సైతం అక్రమ కట్టడాలను కూల్చివేయాలని పలువురు ఫిర్యాదు లు చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం ఫిర్యాదు తీసుకోని కేవలం హెచ్చరికలు , సూచనలు చేస్తూ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే కానీ వారిపై చర్యలు తీసుకోవడం లేదు. ఇటీవల మంథని పట్టణానికి చెందిన పుల్లె అనిల్ మంథని మున్సిపల్ భూములలో అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేశారు. అక్రమ కట్టడాలను వెంటనే ఆపాలని కోరారు.ఇలాంటి కట్టడాలను మంథని పట్టణంలో చాలా జరుగుతున్నాయని సంబంధిత అధికారులు కఠిన చర్యలు



తీసుకోవాలని కోరినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విదంగా పట్టణం లో కొంతమంది అధికారులతో పాటు పలువురి అండ దండలతో నాళాలను సైతం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు.

## బెల్లంపల్లిలో టిడిపి శ్రేణుల సంబరాలు

**బెల్లంపల్లి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):**
ఏపి ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం 29సంవత్సరాలు గడిచినందుకు బెల్లంపల్లి టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు బెల్లంపల్లి నియోజకవర్గ కార్మిక కర్షకులు,అసంఘటిత కార్మికులు,విద్యార్థులు,మేధావులు రాజకీయ నాయకులు టిఎన్టియుసి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తు పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అందరు మిఠాయిలు పంచిపెట్టారు.సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్ మాట్లాడుతు చంద్రబాబు నాయుడు అపర చాణిక్యుడని,భవిష్యత్తు రూపకర్త,భావితరాలకు బంగారు బాటలు వేయగల ఏకైక నాయకుడని అన్నారు.అభివృద్ధిని ఆకాంక్షించే ఆస్వాదించే రోల్ మోడల్ అని ప్రపంచ నాయకులలో ఒక్కడిగా నిలిచిన మహామేధావి ఆయన అని అన్నారు.ఈ



కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ,బి మల్లయ్య,సిహెచ్ రమేష్,ఎండి హసన్,అల్వాల కుమార్,కాసర్ల వెంకటేష్,మేకల నర్సింగ్,పి యాదగిరి,ఆర్ గంగాధర్ గౌడ్,డి రాములు,బి సత్యనారాయణ,ఎ సరోజ,బి అరుణ,ఎండి యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులలో గెస్ట్ లెక్చరర్లుగా పని చేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆదివారం తెలిపారు.కళాశాలలో ఇంగ్లీష్ 1,కామర్స్ టాక్సేషన్ 1,బాటని 1,జువాలజీ 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పిజి లో 55శాతం మార్కులతో పాటు పి హెచ్ డి అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.పి



హెచ్ డి లేనిపక్షంలో నెట్ అర్హత కలిగిన వారికి అవకాశం ఉంటుందని తెలిపారు.నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు.డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.విద్యార్థులకు ఆంగ్లమాధ్యంలో బోధించవలసి ఉంటుందని,ఈనెల 4 వరకు దరఖాస్తులు,6న డెమో,ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు.అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

## ప్రజలు అత్యవసరమైనప్పుడే బయటకు వెళ్లాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):**
గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైనప్పుడే బయటకు రావాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు.అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా భారీ వర్షాలు నేపథ్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.మరో 2రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని తెలిపారు.గ్రామాలలో పాతఇండ్లు,గుడిసెలు,శిథిలావస్థలో ఉండే నివాసలలో



ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాంటి వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని,వాగుల వంకలు పొంగే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పోలీసులు,రెవెన్యూ,ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్ళినప్పుడు విష సర్పాలుతో జాగ్రత్త వుండాలని,కాలనీలలో కరెంటు స్తంభాలను తాకవద్దు అని తెలిపారు.

## 317జీఓ బాధితులను ఆదుకోండి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్) :**
317జీఓ బాధితులను ఆదుకొని తమకు సహాయం చేయాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను బాధిత ఉద్యోగులు ఆదివారం ఆయనను హైదరాబాద్ లో కలిసి వినతి పత్రాలు అందజేశారు.ఆయనను తన చాంబర్లో కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి కి చెందిన పలువురు 317జీఓ బాధిత ఉద్యోగులు మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 317 జీఓ బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.గడిచిన ఎనిమిది నెలల కాలం నుండి తమకు న్యాయం జరుగుతుందని ఎంతో ఎదురు చూస్తున్నట్లు వారు పేర్కొన్నారు.తమ ఉద్యోగం ఒకచోట అయితే కుటుంబం మరోచోట ఉండడంతో తాము నరకయాతన అనుభవిస్తున్నామని సంబంధిత అధికారులకు నాయకులకు,పాలకులకు వినతి పత్రాలు అందజేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ ఉన్నత అధికారులు,నాయకులు చుట్టు తిరుగుతున్నా తమ సమస్య తీరడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో సంవత్సరాలుగా తాను ఎదుర్కొంటున్న ఈ సమస్యను ఎమ్మెల్సి,ప్రొఫెసర్ కోదండరాం మాత్రమే పరిష్కరించగలరని తాము ఆయనను కలిసి తమ ఆవేదనను వెలిబుచ్చినట్లు వారి పేర్కొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 317జీఓ



బాధితులకు న్యాయం జరిగే విధంగా తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపినట్లు వారు తెలిపారు.ఆయన సానుకూలంగా స్పందించడంతో పిల్లాపాపలతో,తల్లిదండ్రులతో ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తు కుటుంబాలకు దూరంగా,భారంగా జీవిస్తున్న తమ కలలు ఫలిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కలెక్టరేట్ కంట్రోల్ రూం ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 01( నినాదం న్యూస్) :**



భారీ వర్షాల నేపథ్యంలో పెద్దపల్లి కలెక్టరేట్లో 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో ఎక్కడ సమస్యలు తలెత్తినా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 599 5459 కు ఫోన్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

## సుగ్లాంపల్లిలో అధికం.. ముత్తారంలో వర్షం స్వల్పం

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 01 ( నినాదం):**
పెద్దపల్లి జిల్లాలో శనివారం రాత్రి నుంచి వర్షం కొనసాగుతోంది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. లో లెవెల్ కల్వర్టుల వరద ప్రవాహంతో జిల్లాలో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉండడంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు.ఇదిలా ఉంటే ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లిలో 101.3 మిల్లీమీటర్ల అత్యధికంగా, ముత్తారం మండల కేంద్రంలో స్వల్పంగా 7.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఎలిగేడులో 88.5 మిల్లీమీటర్లు, శ్రీరాంపూర్ లో 82.5 మిల్లీమీటర్లు, రంగంపల్లి లో 71.5 మిల్లీమీటర్లు, జూలపల్లిలో 63 మిల్లీమీటర్లు, సుల్తానాబాద్ మండలం కనుకులలో 59.8 మిల్లీమీటర్లు, భోజన్నపేట ( పెద్దపల్లి) లో 55.3 మిల్లీమీటర్లు, ఓదెలలో 51.8 మిల్లీమీటర్లు, ధర్మారంలో 51.3 మిల్లీమీటర్లు, అంతర్గాం మండలం ఆకెనపల్లిలో 48 మిల్లీమీటర్లు, కమాన్ పూర్ లో 46.3 మిల్లీమీటర్లు, మంథనిలో 37 మల్లీ మీటర్లు, రామగిరి మండలం కల్వచెర్లలో 30.8 మిల్లీమీటర్లు, రామగుండంలో 29.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

**-మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):**




రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నియోజకవర్గ ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి అయితే తప్ప బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని మాజి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉంటు,వరద సహాయక చర్యల్లో పాల్గొని వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేయడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జనహిత అన్నపూర్ణ అన్నదానం



**బెల్లంపల్లి సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):**
కీర్తిశేషులు జక్కుల రాజేశం గౌడ్ 4వ వర్ధంతి సందర్భంగా జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 276వ సారి బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు అన్ని దానాల్లోకి అన్నదానం ఎంతో గొప్పదని,ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని అన్నారు.దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 2021 ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13న ప్రారంబించామని,దాతల సహకారంతో ప్రతి బుధవారం కూడా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు180మందికి అన్నదానం చేశారు.జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు దాతలు ముందుకు రావాలని,అదేవిధంగా సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనహిత సభ్యులు జక్కుల శ్రీనివాస్ గౌడ్,సేవా సమితి సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్,కార్యవర్గ సభ్యులు పన్నాల సదానందం,బియ్యాల గణేష్,నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో జలప్రళయం

- పినపాక నియోజకవర్గంలో కుండపోత వర్షాలు
- జల దిగ్బంధంలో పలు కాలనీలు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- రంగంలోకి దిగిన ఎస్పీ కలెక్టర్



**పినపాక సెప్టెంబర్1(నినాదం న్యూస్):**అది అర్ధరాత్రి సమయం ప్రజలంతా నిద్రలోకి జారుకున్నారు ఏం జరిగిందో తెలియదు గానీ కళ్ళు తెరిచి చూసేసరికల్లా జల ప్రళయం సృష్టించింది. ప్రకృతి కళ్ళు తెరిచింది కుండ పోతుగా వర్షం కురిసింది., కళ్ళు తెరిచి చూసేసరికల్లా మణుగూరు పట్టణం మొత్తం జల దిగ్బంధంలో మునిగిపోయింది. శనివారం అర్ధరాత్రి కురిసిన కుండ పోత వర్షాలకు మణుగూరు పట్టణం వాసులు చిగురుటాకు లాగా వణికిపోయారు. ఏం జరిగిందో తెలుసుకునే సరికల్లా పలు కాలనీలన్నీ జలదిరిగ్బంధంలో మునిగిపోయాయి అనేక కాలనీలు వరద నీటిలో తేలాడుతున్నాయి. ప్రాణ భయంతో ఎక్కడ వస్తువులు అక్కడే వదిలేసి పిల్ల జల్లలతో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లే క్రమంలో నానా ఇబ్బందులు పడ్డారు. ఇళ్లల్లో ఉన్న విలువైన వస్తువులు వరద నీటిలో మునిగిపోయాయి ప్రజలు లబోదిబో అని మొత్తుకుంటున్నారు. సుందరయ్య నగర్ కాలనీలో సుమారు 5 అడుగుల నీరు వచ్చి చేరడంతో ఓ వికలాంగుడు నీటిలో ప్రయాణించలేక అర్ధరాత్రి ఆర్తనాదాలు చేసిన పట్టించుకోకపోవడంతో కోళ్ల రాము అనే వికలాంగుడు మృతి చెందాడు. మణుగూరు కి పై భాగంలో ఉన్న కట్టుబాగు రేగులుగండి వాగు లు పొంగిపొర్లి చెరువులకు గండ్లు పడటంతో ఆ నీరంతా సింగరేణిని కాలరీస్‌ని అనుసంధానం చేస్తూ పట్టణపై ప్రాంతం నుంచి దిగువ ప్రాంతానికి భారీ ఎత్తులో వరద రావడంతో ఈ ప్రళయం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. పరిస్థితిని అర్ధరాత్రి తెలుసుకున్న కలెక్టర్ జితేష్ కుమార్ ఎస్పీ లోహిత్ రాజు హుటా హుటీనా అర్ధరాత్రి మణుగూరు చేరుకుని అన్ని ప్రభుత్వ రంగ శాఖలను అలర్ట్ చేసి సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముంపు గురైన సుందరయ్య నగరు గాంధీ నగరు కాళీమాత ఏరియా చాపల మార్కెట్ శివలింగాపురం తదితర ఏరియా ప్రాంతాల్లో వరద నీరు వచ్చి చేరడంతో. జిల్లా కలెక్టర్ ఎస్పీ స్వయంగా వరదనీటిలో నడుస్తూ బాధితుల కష్టాలను అడిగి తెలుసుకుని యుద్ధం ప్రాతిపదికపై ప్రభుత్వ అధికారులతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మణుగూరు పట్టణానికి 1974 నుంచి సింగరేణి కాలరీస్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు కనీ విని ఎరుగని నీరు పట్టణంలోకి వచ్చి చేరడంతో ప్రధాన రహదారులపై నాలుగు అడుగుల లోతు నీరు ప్రవహిస్తుంది. దీంతో ప్రధాన రహదారిపై ఉన్న పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్టాండ్లు మునిగిపోయాయి. జల ప్రళయం తో ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులు సింగరేణి కాలరీస్ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు ఈరోజు సెలవులు ప్రకటించేశారు. వరద నీరు ఇళ్లల్లోకి రావడంతో పిల్ల జల్లులతో సురక్షిత ప్రాంతాలకు వెళ్లిన ప్రజలు చిగురుడాగులాగా వణికిపో తున్నారు. వరద బాధితుల కోసం జిల్లా కలెక్టర్ స్థానిక తా ని ల్దా ర్ రా ఘ ం వ రె డ్డి ఆదేశాలతో ఉచిత భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసి బాధితులకు అందిస్తున్నారు, మరో పక్కనుంచి కోడిపుంజులు వాగు పొంగి పొల్లడంతో మణుగూరు కోర్టు ప్రాంగణంలో ఆరడుగుల నీరు నిలిచిపోవడంతో ఈరోజు కోర్టు కార్యక్రమాలు నిలిపివేశారు. చెంతనే ఉన్న సాయిబాబా టెంపుల్ సాయి నగర్ ప్రాంతంలోకి కోడిపుంజులు వాగు పొంగిపొర్లు సాయి నగర్ ప్రాంతం వాసులు ఇల్లు వరకు వాగు గరి ఒడ్డు కొట్టుకొని పోయింది. దీంతో సాయి నగర్ వాసులు ఏ టైంలో ఇల్లులు కూలిపోతాయని భయంతో చిగురుటాకు లాగా వణికిపో తున్నారు. వాగు వరదలు ప్రమాద అంచుల్లో సాయి నగర్ వాసులు బెంబేలెత్తిపోతున్నారు గంట గంటకు వరద ఉధృతి పెరగడంతో ప్రజలంతా అర్ధరాత్రి నుంచి వాగు చుట్టు కాపు లాగా ఉన్నారు. దీంతో మణుగూరు భద్రా చలం మణుగూరు కొత్త గూడెం రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. వాతావరణ కేంద్రం ఆదేశాల ప్రకారం మరో 24 గంటల వరకు భారీ వర్షాలు ఉన్నాయని హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజల్ని రక్షించేందుకు అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సుందరయ్య నగర్ చాపల మార్కెట్ తదితర ప్రాంతాల్లో ఐదు అడుగుల నీరు వచ్చి చేరడంతో చిన్నచిన్న బోట్లు ద్వారా ప్రజల్ని పిల్లల్ని మహిళల్ని సురక్షితంగా పునరా వస్ కేంద్రాలకు తరలిస్తున్నారు. బాగా పినపాక కరక గూడెం మండలాల్లో వాగులు వంకలు పొంగి పొర్లి ప్రధాన రహదారులపై ప్రవహించడంతో రాకపోకలకు తీవ్రత అంతరాయం కలిగింది కరకగూడెం పినపాక మండలాలను అనుసంధానం చేసే రాళ్లవాగు బ్రిడ్జి కొట్టుకొని పోవడంతో బ్రిడ్జి దగ్గర తీవ్ర గండి ఏర్పడింది. దీంతో రహదారి లేక ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మణుగూరు సింగరేణి కాలరీస్‌లో ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీగా వర్షం నీరు వచ్చి చేరడంతో రోజుకు 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. చెంతనే ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ కు వరదలు మూలంగా లారీల ద్వారా సరఫరా చేసే బొగ్గు నిలిచిపోవడంతో గత ఐదు రోజులు తర్వాత భద్రాద్రి పవర్ ప్లాంట్ కి తీవ్ర విఘాత కలిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పినపాక నియోజకవర్గం లో వరద బీభత్సానికి కలిగిన నష్టాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసి వరదలకు కొట్టుకుని పోయిన ఇండ్ల వాళ్లకి కొత్త ఇల్లు కట్టించి ఇవ్వాలని సర్వస్వం కోల్పోయిన వాళ్లకి ఆర్థిక సాయం అందించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

### మానకొండూర్ ఏమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):** రెండు రోజులుగా కురిస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా వరద ఉధృతి పై అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లాలోని ప్రాజెక్టుల వరుద ఉధృతిని మంత్రి పొన్నం ప్రభాకర్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ తో కలిసి సందర్శించారు.ఆదివారం రోజున ఉదయం లోయర్ మానేరు డ్యాం చొప్పదండి నియోజకవర్గం లోని నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాన్ని సందర్శించి అధికారుల అప్రమత్తంగా ఉండాలని వరద ఉధృతి పెరుగితే ప్రజలను పునర్వాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. మానకొండూరు నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఆర్డీవోలు,ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే సమాచారం అందించాలని వరద ప్రవహిస్తున్న రోడ్డు మార్గాలు వాగుల వైపు ప్రజలకు వెళ్లకుండా వారిని అప్రమత్తం చేయాలని సూచించారు రేణికుంట బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తూన్న మోయ తుమ్మెద వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. గుండ్లపల్లి - గన్నేరువరం రోడ్డుపై ప్రవహిస్తున్న గుండ్లపల్లి చెరువు మత్తడిని సందర్శించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో రెడ్డి కాలనీలో ఇండ్లలోకి వచ్చిన నీటిని పరిశీలించి వెంటనే వరద నీరు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలి అధికారులను అదేశించారు.రేపు ఇంకా భారీ వర్షాలు ఉన్నందున చెరువులు వాగులు, రిజర్వాయర్లో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అటువైపు వెళ్ళవద్దని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఇల్లంతకుంట మండలంలో పలు గ్రామాల్లో ఇండ్లలోకి నీరు రావడం పలు చోట్ల లో లెవల్ బ్రిడ్జి తెగిపోవడం రోడ్లు కొట్టుకోపోవడంతో ప్రజలు బయటకి వెల్లవద్దని అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

# ప్రజా రక్షణ చర్యలపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):** ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో ప్రజా రక్షణ చర్యలపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డి.జి.పి.డా. జితేందర్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పి.లతో వరద ప్రభావిత పరిస్థితులు, కొనసాగుతున్న ప్రజా రక్షణ చర్యలు, అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేంత వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుంటే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపిస్తామని, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు వచ్చే వరకు వేచి చూడకుండా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సేవలను వినియోగిస్తూ ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ బలగాలు అందుబాటులో ఉన్నాయని, చెరువులు, కుంటలు, వాగులు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలని తెలిపారు. ప్రస్తుత సమయంలో ఎవరు సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని, వర్ష ప్రభావిత జిల్లాలలో పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలని, లో-లెవల్ వంతెనలు, కాజ్ వే లపై నుండి నీరు ప్రవహిస్తున్న మార్గాల నుండి వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాల నుండి దారి మళ్లించాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు తెగిపోకుండా ముందస్తు అప్రమత్తతో కూడిన చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, త్రాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ వరద పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని, లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేకంగా భద్రతా చర్యలు చేపట్టాలని, వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పని చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ విస్తృత ప్రచారం చేపట్టడం జరిగిందని, జిల్లాలో ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ, పోలీసు అధికారుల సమన్వయంతో జిల్లాలోని వాగులు, కల్వర్టులు, నదుల వద్దకు ఎవరు వెళ్లకుండా నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వారి పరిధిలోని గ్రామాలలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అధికారుల సమన్వయంతో ప్రజా రక్షణ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# 2 లక్షల 50 వేల ఎల్‌ఓసి అందజేత



**జగిత్యాల, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):** జగిత్యాల రూరల్ మండలం హైదర్పల్లి గ్రామా నికి చెందిన దారుకోట మల్ల మ్మ మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ గంగాధర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసిని వారి కుటుంబ సభ్యులకు హైదరాబాదులో అందజేశారు. వెంటనే స్పందించి చికిత్సకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు, ముఖ్యమంత్రి కి ధారుకోట మల్లమ్మ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నినాదం సినిమా

# మీకేమైనా డౌటా?



అందం కేరాఫ్ మాళవిక.. మీకేమైనా డౌటా? అందంతో కవ్వించడం.. యవ్వనంతో మైమరిపింపజేయడం..గ్లామరస్ యాక్ట్ తో టీజ్ చేయడం.. ఇవన్నీ టాప్ మోడల్ కం నటి మాళవిక ప్రత్యేకతలు. ఇటీవల ఇన్ స్టా వేదికగా ఈ బ్యూటీ షేర్ చేస్తున్న వరుస ఫోటోషూట్లు దీనిని ధృవీకరిస్తున్నాయి. అంతేకాదు.. కెరీర్ పరంగాను మాళవిక ఇప్పుడు స్పీడ్ మీద ఉంది. ఇటీవలే చియాన్ విక్రమ్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ తంగళన్‌లో నటించింది. ఈ సినిమా తమిళం, తెలుగులో పెద్ద విజయం సాధించింది. ఇంతలోనే ఇప్పుడు ప్రభాస్ సరసన రాజా సాబ్ చిత్రీకరణను ముగించేస్తోంది. ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదలవు తుందని సమాచారం. హిందీ చిత్రం యుధ్రాలోను మాళవిక కథానాయిక. ఈ వారం విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ ఇప్పటికే అంతర్జాలంలోకి వైరల్‌గా దూసుకెళ్లింది. ఈ ట్రైలర్‌లో మాళవిక వేడెక్కించే గ్లామరస్ అవతార్‌లో కనిపించడమే గాక రొమాన్స్ లోను అదరగొట్టింది. యువహీరో సిద్ధాంత్ చతుర్వేదితో లిప్ లాక్ సన్నివేశాలలో మాళవిక నటించింది. త్వరలోనే ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుండగా అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఇదే సమయంలో మాళవిక కొత్త ఫోటోలు ఇంటర్నెట్ లో ప్రత్యక్షమవుతున్నాయి. వీటిలో మాళవిక హాట్ లుక్స్ నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతంXలో మాళవిక మోహనన్ అనే హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్‌లో ఉంది. మాళవిక వైట్ హాఫ్ షోల్డర్ డ్రెస్‌లో ఎంతో అందంగా కనిపించిన ఫోటోషూట్ ఇప్పుడు వైరల్‌గా మారు తోంది. మాళవిక గుబులు రేపే అందానికి ఫిదా అయిపోయానని ఒక అభిమాని దీనికి వ్యాఖ్యానించగా, అందం కేరాఫ్ మాళవిక.. డౌట్ లేదు అంటూ మరొక అభిమాని ఫిదా అయిపోయాడు. అల్ట్రా స్టైలిష్ మాళవిక అంటూ ఒక అభిమాని తన చెవి లోలాకుల ప్రత్యేకతను కూడా పొగిడేశాడు.

## రెడ్ కలర్ డ్రెస్సులో...

# హీటెక్కించిన దక్ష



టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా పరిచయం అయిన కొంతమంది కథానాయకిలు అందం, అభినయం ఉన్న కూడా అదృష్టం కలిసి రాకపోవడంతో ఆశించిన స్థాయిలో గుర్తింపు పొందలేకపోయారు. సక్సెస్ ఉన్నా లేకున్నా కొందరు అడపా దడపా సినిమాలు చేస్తూ వస్తూ ఉంటారు. ఇక భారీ హిట్స్ లేకున్నా కూడా అందంతో ఇట్టే ఆకట్టుకునే బ్యూటీలలో దక్ష నగార్కర్ ఒకరు. చూడగానే ఆకట్టుకునే అందంతో పాటు మంచి హైట్ ఉండే దక్ష నగార్కర్ మోడలింగ్ లో కెరియర్ స్టార్ట్ చేసింది. 2015లో తేజ దర్శకత్వంలో వచ్చిన హొరాహొరీ మూవీలో దక్ష హీరోయిన్‌గా అవకాశం అందుకుంది. ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. తరువాత 2018లో హుషారు మూవీలో నటించింది. ఈ సినిమాతో మంచి గుర్తింపు అందుకుంది. తరువాత ప్రశాంత్ వర్మ జాంబీరెడ్డిలో ఇంటరెస్టింగ్ రోల్ లో దక్ష కనిపించింది. నాగార్జున బంగార్రాజు మూవీలో క్యామియో రోల్ లో కనిపించింది. రావణాసుర చిత్రంలో ఓ కీలక పాత్రలో దక్ష నటించింది. చివరిగా ఈ ఏడాది రిలీజ్ అయిన లవ్ మీ చిత్రంలో క్యామియో అపీరియన్స్ ఇచ్చింది. ఆమె హీరోయిన్ గా చేసింది అంటే కేవలం రెండు సినిమాలలోనే. తరువాత పెద్దగా ఇంపాక్ట్ చేసే క్యారెక్టర్ లలో నటించలేదు. అయితే అందం, గ్లామర్ షో పరంగా దక్ష నగార్కర్ ముందు వరుసలోనే ఉంటుంది. ఇన్ స్టాగ్రామ్ లో ఈ బ్యూటీ యాక్టివ్ గా తన రెగ్యులర్ అప్డేట్స్ పంచుకుంటుంది. గ్లామర్ ఫోటోషూట్ లని కూడా షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా రెడ్ కలర్ అవుట్ ఫిట్ లో అదిరిపోయే అందంతో ఉన్న ఫోటోలని దక్ష నగార్కర్ ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్‌తో దక్ష చాలా అద్భుతంగా కనిపిస్తోంది.

# దేవర థర్డ్ సింగిల్‌పై రవి చందర్ క్రేజీ అప్డేట్



తెలుగు సినీ లవర్స్ ఎంతో ఎక్సైటింగ్‌గా ఎదురు చూస్తున్నా మూవీ దేవర. ఆర్ఆర్ఆర్ మూవీతో తన వరల్డ్ వైడ్ తన సత్తా చాటుకున్న ఎన్టీఆర్ చాలా లాంగ్ గ్యాప్ తర్వాత ఈ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రం భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 27 వ తారీఖున ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. దేవర మూవీ లో జూనియర్ ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ వస్తోంది. ఇప్పటివరకు మూవీ నుంచి రెండు పాటలు విడుదలైన విషయం అందరికీ తెలిసిందే. ఇక ఈ చిత్రం నుంచి త్వరలో థర్డ్ సింగిల్ విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. దేవర చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్న రవి చందర్ తాజాగా థర్డ్ సింగిల్‌కి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను అందించాడు. ఇప్పటికే మూవీ నుంచి విడుదలైన ఫియర్, చుట్టమల్లె పాటలు యూట్యూబ్లో ప్రేక్షకులను చుట్టేస్తున్నాయి. అయితే ఈ రెండు పాటలను మించి ఎన్టీఆర్, జాన్వి మధ్య మంచి రొమాన్స్ తో దావుడి అనే పాటతో ప్రేక్షకుల ముందుకు త్వరలో రాబోతున్నారు. ఇక ఈ మూవీ గురించి తన అఫీషియల్ ట్విట్టర్ అకౌంట్ లో పేర్కొన్న రవి చందర్..'దేవర చిత్రం నుంచి దావుడి అనే థర్డ్ సింగిల్ త్వరలోనే విడుదల కాబోతోంది. ఇక ఈ పాటలో తారక్ అన్న తన స్టెప్పులతో ఇరగదీసాడు.. జాన్వి కపూర్ మెస్మరైజింగ్ పర్ఫామెన్స్ అస్సలు మిస్ కాలేరు. ఈ మూవీ తో కొరటాల శివ సార్ కచ్చితంగా ఓ భారీ హిట్ కొట్టేస్తారు' అని పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ పోస్ట్ వైరల్ కావడంతో రాబోయే థర్డ్ సింగిల్ కోసం తారక్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. జనతా గ్యారేజ్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల కాంబోలో వస్తున్న మూవీ కావడంతో దేవరపై అంచనాలు మొదటి నుంచి భారీగా ఉన్నాయి. ఇప్పటికే చుట్టమలే పాటతో జాన్వి, ఎన్టీఆర్ జోడి సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారింది.

# భయపడేది లేదు.. వెనక్కి తగ్గేది లేదు.. : జయసూర్య వ్యాఖ్యలకు నటి సోనియా మల్హార్ కౌంటర్

జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రకంపనలు సృష్టిస్తున్నది. కమిటీ నివేదిక నేపథ్యంలో పలువురు నటీమణులు ఇండస్ట్రీలో 'మీటూ'పై సంచనల ఆరోపణలు చేశారు. నటుడు జయసూర్య తనను లైంగిక వేధించారని సోనియా మల్హార్ ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసులు జయసూర్యపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ వ్యవహారంపై జయసూర్య స్పందిస్తూ మల్హార్ తనపై చేసిన ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదన్నారు. తనపై తప్పుడు కేసు పెట్టిందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో తాను న్యాయంగా పోరాడుతానన్నారు. నటుడు చేసిన వ్యాఖ్యలకు మల్హార్ కౌంటర్ ఇస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఎదురైన, ఎదుర్కొన వేధింపులనే బయటపెట్టానని చెప్పింది. బెదిరింపులకు తాను భయపడబోనని.. వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. తాను చేసిన ప్రతి ఆరోపణలోనూ నిజం ఉందన్నారు. తాను జీవితంలో తొలిసారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం తొలిసారని చెప్పారు. జస్టిస్ హేమ కమిటీ నివేదిక వచ్చాకనే ఓ మీడియాతో మాట్లాడుతూ వేధింపులను బయటపెట్టానని నటి తెలిపారు. ఆ సమయంలోను తాను జయసూర్య పేరును మాత్రం వెల్లడించలేదని.. ఆ తర్వాత విమర్శలు రావడంతో తన గౌరవాన్ని కాపాడుకునేందుకు జయసూర్య పేరు చెప్పానని.. తనతో వ్యవహరించిన తీరును వివరించానని చెప్పుకొచ్చింది. ఇదిలా ఉండగా.. మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో 17 మంది నటులపై కేసు నమోదైంది. ఈ మేరకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నది. లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. నటి మినూ మునీర్ సైతం నటులు ముకేశ్, జయసూర్య, మణియన్ పిల్లరాజు, ఇడవేలు బాబు వేధింపులకు పాల్పడ్డట్లు ఆరోపించింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741